ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 144 పేజీలు: 10+2 వెల: 8.00

హిందుజా కుటుంబ సభ్యులు నలుగురికి జైలు శిక్ష
సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు
5లో

కలెక్టర్లకు షాక్
## భారీగా ఐఎఎస్‌ల బదలీలు

### పలువురు ప్రస్తుత కలెక్టర్లు జిఎడికి రిపోర్టు
### గుంటూరు జిల్లాకు నాగలక్ష్మి, అల్లూరి జిల్లాకు దినేష్ నాయక్ నియామకం

**విజయవాడ.జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఏస్ అధికారులు బదిలీ అయ్యారు.వారి బదిలీకి సంబంధించిన ఉత్తర్వులను శనివారం పొద్దుపోయిన తరువాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. గుంటూరుజిల్లా కలెక్టరుగా ఎస్.నాగలక్ష్మిని నియమించారు.ప్రస్తుత కలెక్టరు వేణుగోపాల్ రెడ్డిని జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు.విశాఖ జిల్లా కలెక్టర్‌గా ఉన్న మల్లి ఖార్జునను జీఏడీకి రిపోర్టు చేయమన్నారు. కలెక్టరుగా అక్కడి జెసీ అదరపు బాధ్యతలను ఇచ్చారు, ఏలూరే జిల్లా కలెక్టర్‌గా ఉన్న వెట్రిసెల్విని నియమించారు.అల్లూరి జిల్లా కలెక్టరుగా ఎం.విజయసునీతను బదిలి చేసారు.అక్కడ దినేష్ కుమార్‌ను కలెక్టరుగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగా పి.ప్రశాంతి, విజయనగరం జిల్లా కలెక్టరుగా బిఆర్ అంబేద్కర్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగా >>2


స్పీకర్ స్థానంలో కూర్చున్న అనంతరం సభకు నమస్కరిస్తున్న అయ్యన్న పాత్రుడు

# స్పీకర్ అయ్యన్న


### శాసనసభాపతిగా ఏకగ్రీవ ఎన్నిక
### టిడిపి ఆవిర్భావంనుంచి ఎమ్మెల్యేగా ఉన్న అయ్యన్న
### ఏడుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపిగా అనుభవం
### ఐదు ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు
### అయ్యన్న ఎన్నికను ప్రకటించిన ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభాపతిగా సీనియర్ ఎంఎల్‌ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం శాసనసభా సమావేశాల రెండవ రోజున ప్రొటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సభలో ఎంఎల్‌ఏల ప్రమాణం పూర్తి కాగానే ఈ విషయం వెల్లడించారు.నూతన స్పీకరు అయ్యన్న పాత్రుడు తెలుగుదేశం పార్టీ పుట్టిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు.అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల్లో ఆయన సీనియర్ ఎంఎల్‌ఏగా ఆయన ఉన్నారు.టీడీపీని ఎన్టీఆర్ పెట్టిన కొత్తలో 1983 నుంచి నర్శీపట్టణం నుంచి ఎంఎల్‌ఏగా గెలుపొందారు.ఇప్పటి వరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక పర్యాయం అనకాపల్లి నుంచి ఎంపీగా గెలుపొందారు. పలు శాఖలకు గతంలో మంత్రిగాచేసారు. ఉమ్మడి ఏపీలోను, తెలంగాణా లేని ఇప్పటికి ఏపీలోను కలిపి ఆయన ఐదు ప్రభుత్వాల్లో విద్య,క్రీడలు,రహదారులు-భవనాలు, అటవీ, పంచా >>2

అది కౌరవ సభ..
## ఇది గౌరవ సభ

### ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగంపట్ల గౌరవంగల నేత అయ్యన్న పాత్రుడు
### సభలో నాకు కన్నీరు తెప్పించిన జగన్‌కు దేవుడే స్క్రిప్ట్ రాశాడు: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు భావోద్వేగం

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసన సభా సంప్రదాయాలను వికృత పోకడలతో గత ప్రభుత్వం దెబ్బతీసిందని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.అప్పటి సభలో సమస్యలపై మాట్లాడటానికి.ప్రశ్నించడానికి ప్రతిపక్ష సభ్యులకు మైక్ ఇవ్వలేదన్నారు. దూషణలు, బూతులు, వెకిలిచేష్టలతో సభ విలువలను దిగజార్చారన్నారు. ప్రభుత్వ విధానాల విఫలతపై మాట్లాడాలనుకుంటే దాడికి పాల్పడేవారన్నారు.అత్యంత నీచమైన మాటలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేసారన్నారు.పవన్ కల్యాణ్‌ను సభ గేటు దాటనివ్వమన్నారు. >>2


శనివారం అసెంబ్లీలో స్పీకర్‌కు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు



పరీక్షల్లో సంస్కరణలకు
## కేంద్రం కమిటీ
### ఇస్రో మాజీ చీఫ్ రాధాకృష్ణన్ నాయకత్వం

**న్యూఢిల్లీ, జూన్ 22:** నీట్ యుజి, యుజిసి నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ >>2

## అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవి
2లో

# చట్టసభల్లో కొట్లాటలెందుకు?
### సభా గౌరవాన్ని కాపాడుదాం..
### భాష మనసులను కలపడానికే.. విడగొట్టడానికి కాదు: డి.సిఎం పవన్


పవన్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న దృశ్యం

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభలు కొట్లాటలకు, దాడులకు నిలయాలుగా ఉంటే ప్రజాస్వామ్య చులకనవుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి(డి.సీఎం) పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు.చట్టసభల్లో ఉపయోగించే భాష అనుచితంగా ఉండకూడన్నారు.మన భాషా ప్రయోక్తంగా దేశంలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఏపీ అన్నారు.దీని వెనుక ఎన్నో త్యాగాలున్నాయన్నారు. మహా ద్రష్ట అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలందరికి ప్రత్యేకంగా రాష్ట్రం కోసం 58 రోజుల వరకు పచ్చిమంచినీరు ముట్టకుండా ప్రాణ త్యాగం చేసారన్నారు.ఆ మహనీయుని త్యాగంతో ఏర్పడిన రాష్ట్రంలో చట్టసభల విలువలు పెంచుకోవాలన్నారు.
గతసభలో ఎన్ని అనుచిత మాటలు, చేష్టలు విన్నామో ఉహించుకుంటేనే ఇబ్బందిగా ఉందన్నారు. ఏపీ16వ శాసనసభ స్పీకరుగా నర్శీపట్టణం ఎంఎల్‌ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఎన్నికయ్యారు.ఆయనకు అభినందనలు తెలుపుతూ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు చాలా సీనియర్ నేతన్నారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన నేత సభాపతి స్థానంలో కూర్చోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అయ్యన్న పాత్రుడి మాటా స్పీడు అన్నారు.చలోక్తులువ విసురుతూనే అయ్యన్న ఇకపై హుందాగా ఉంటారంటూ అభినందించారు. ఇకపైఅయ్యన్న సభలో స్పీడుగా >>7

## అసెంబ్లీకి రాని జగన్, వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ స్పీకరుగా చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయన శనివారం అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజున బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో సహా 11 మంది వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలు హాజరు కాలేదు. సభా సంప్రదాయాలను అనుసరించి స్పీకరుగా ఎన్నికైన వారిని సభలోని అన్ని రాజకీపక్షాల సభ్యులు పోడియంపై ఉన్న ఆయన సీటు వద్దకు తీసుకుని వెళ్లడం ఆనవాయితీ. వైకాంగ్రెస్ పార్టీకి శాసనసభలో లేకున్నా కూటమికి ప్రత్యర్ధిగా ఆ పార్టీనే ఉంది,రాజకీయాలకు అతీతంగా స్పీకరును పోడియం వద్దకు తీసుకుని వెళ్లడం మ్యాండెట్ కానున్న సంప్రదాయంగా మారింది. వివాదాలకతీతంగా రాజకీయ పక్షాలు ఈ ఆనవాయితీని పాటిస్తున్నాయి.అయితే స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడితో సభ వెలుపల వైకాంగ్రెస్ నేతలకు పలు వివాదాలున్నాయి.
మాజీ సీఎం జగన్ తన పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో అయ్యన్న పాత్రుడి గురించి ప్రస్తావిస్తూ తనను ఉద్దేశపూర్వకంగా చచ్చేదాకా కొట్టండి అన్న వ్యక్తి స్పీకరుగా ఇచ్చారని ఆరోపించారు. నిన్ననే వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు సభకు హాజరుకావనే విషయాన్ని మీడియాతో ప్రస్తావించారు.ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మాజీ సీఎం జగన్ కడపకు బయలు దేరి వెళ్లారు.ఆయన మూడు రోజుల పాటు అక్కడే ఉంటారు.


శనివారం రాత్రి సమావేశంలో సిఎం చంద్రబాబును సత్కరించిన పార్టీ ఎంపీలు

## టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా కృష్ణదేవరాయలు
### విభజన హామీల అమలుకు ఎంపీలు కృషి చేయాలి

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పార్లమెంట్ సభ్యులందరూ పనిచేయాలని, స్ఫూర్తిదాయకంగా నిలవాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు సూచించారు.. రాష్ట్ర ప్రయోజనాలే ఎంపీలప్రథమ కర్తవ్యం కావాలని దిశా నిర్దేశంచేశారు. శనివారంరాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతనపార్లమెంటరీ పార్టీభేటీ అయ్యింది. >>7

## పాలక్యాన్‌లపై 12% జిఎస్టీ
### రైల్వే ప్లాట్‌ఫామ్ టెక్కెట్లపై జీఎస్టీ మినహాయింపు
### రాష్ట్రాలు కలిసివస్తే జీఎస్టీ పరిధిలోకి పెట్రోలు, డిజిల్
### బయటి హాస్టల్స్ వసతి చెల్లింపులకు రూ. 20 వేల వరకూ నోట్యాక్స్

**న్యూఢిల్లీ, జూన్ 22:** కేంద్ర బడ్జెట్‌రూపకల్పనకు అభిప్రాయాల సేకరణతోపాటు 53వ జీఎస్టీ సమావేశం కూడా నిర్వహించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సమావేశం తర్వాత కీలక నిర్ణయాలనుప్రకటించారు. 53వ జీఎస్టీ మండలి సమావేశంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ఉక్కు, ఇనుము, అల్యూమినియమ్ మిల్క్ క్యాన్‌లపై 12శాతం ఒకే జీఎస్టీ శ్లాబ్‌ను అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎక్కడ వినియోగించినా కూడా 12శాతం పన్నుశ్లాబ్‌మాత్రమే అమలవుతుందని అలాగే కార్టన్ బాక్సులపైనా 12శాతం పన్నువసూలుచేయాలనినిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కొత్త నిర్ణయం వల్ల హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లోని యాపిల్ రైతులకు మేలు జరుగుతుందని జీఎస్టీ మండలి అభిప్రాయపడింది. అదేవిధంగా ఇకపై పెట్రోలు డీజిల్‌ను కూడా జీఎస్టీపరిధిలోనికి తీసుకురావాలని యోచిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. మాజీఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హయాంలోనే నిర్ణయం జరిగినా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేదని, ముందు రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో వస్తే కేంద్రం జీఎస్టీపరిధిలోకి పెట్రోడీజిల్‌ను తెస్తుందని అన్నారు. అలాగే ఫైర్‌వాటర్ స్ప్రింక్లర్లు, అన్ని రకాల తుంపర్ల పరికరాలపైనా 12శాతం జీఎస్టీని అమలు చేయాలనిడ నిర్ణయించారు. ఇక ఇండియన్‌రైల్వేల్లోని ప్లాట్‌ఫామ్ టికెట్లపై జీఎస్టీనిమినహాయించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. బోగస్ ఇన్వాయిస్ దాఖలును కట్టడిచేసేందుకు దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ ధృవీకరణను అమలులోకి తీసుకురావాలనినిర్ణయించారు. ఆధార్ సాయంతో బయోమెట్రిక్ ధృవీకరణ అమలుకు తెస్తామని తెలిపారు. బోగస్ ఇన్‌పుట్‌ట్యాక్స్ క్లెయిమ్‌లు, బోగస్ ఇన్వాయిస్‌లను నివారించవచ్చని తెలిపారు. అలాగే చిన్నమొత్తం పన్ను చెల్లింపుదారులకు గడువు తేదీని జూన్30వరకూ పొడిగించారు. జీఎస్టీఆర్4 దాఖలుకు 2024-25 ఆర్థిసంవత్సరం నుంచి ఈ పొడిగింపు అమలుకు వస్తుందన్నారు. పన్ను డిమాండ్ నోటీసులపై పెనాల్టీలు, వడ్డీలను కూడా రద్దు చేయాలని జీఎస్టీ మండలి సిఫారసు చేసింది. అలాగే విద్యాసంస్థలకు బయటఉన్న హాస్టల్ వసతి చెల్లింపులపై జీఎస్టీ పరిమితిని సేవా రుసుంల పరిమితి నెలసరి 20వేలవరకూ పెంచింది. అదే విధంగా లిటిగేషన్‌ను తగ్గించేందుకు వ్యవస్థలకు మరింత పరిమితులు పెంచింది. జీఎస్టీ అప్పిలేట్ ట్యాక్స్ అథారిటీలకు 20 లక్షలవరకూ పెంచింది. హైకోర్టుల్లో కోటిరూపాయలు, సుప్రీంలో దాఖలు చేసే కేసులు రెండుకోట్లకుపైబడి ఉండాలని నిర్ణయించింది. అప్పీళ్ల దాఖలుకు ముందుగా చెల్లించే ధరవాత్తునుకూడాతగ్గించింది. సిజిఎస్టీకి 25 కోట్లు, ఎస్జీఎస్టీకి 25కోట్లుగా ఉన్న ధరావతు మొత్తం సిజిఎస్టీ,ఎస్జీఎస్టీలకు20కోట్లుగా నిర్ణయించింది.

## గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా హరిజవహర్‌లాల్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా హరిజవహర్‌లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కార్మిక, కర్మాగారాలు, బాయిలర్ల శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఆయన్ని ప్రభుత్వం రెండు రోజుల కిందట బదిలీ చేసి తాజాగా పోస్టింగ్ ఇచ్చింది. 2012 బ్యాచ్‌కు చెందిన ఆయన సంయుక్త కలెక్టర్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండ, విభజన తర్వాత ప్రకాశం జిల్లాల్లో పనిచేశారు. వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్, విజయనగరం జిల్లా కలెక్టర్, ఆర్‌అండ్ఆర్ కమిషనర్, సీసీఎల్‌ఏ సంయుక్త >>7

# పరిశ్రమల కాలుష్యం ఎంతెంత?
### కృష్ణా, గోదావరి జలాల కలుషితాన్ని సమీక్షిస్తాం: డి.సిఎం పవన్

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక డ్రైవ్ చేయాలని, అందులో భాగంగా పొల్యూషన్ ఆడిట్ కచ్చితంగా చేపట్టాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. ఏయే పరిశ్రమల నుంచి ఎంత కాలుష్యం విడుదలఅవుతోంద సమగ్ర నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.
వరుసగా సమీక్షలు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్న పవన్‌కళ్యాణ్ శాఖాపరమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు. శనివారం సాయంత్రం డిప్యూటీ సిఎం తన నివాసంలో అటవీ శాఖాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో పొల్యూషన్ ఆడిట్ విధానంపై చర్చించారు. ప్రతి జిల్లాలోని కాలుష్యం లెక్కలు తీయాలని, జల,వాయు కాలుష్యాల వివరాలు అందించాలని ఆదేశించారు. పరిశ్రమల వారీగా కాలుష్యం వివరాలు అందించి కాలుష్యనియంత్రణకు అనుసరించాల్సిన విధానాలు తెలపాలన్నారు. కృష్ణా, గోదావరి తీరాల్లో కాలుష్యం, కాగితపు పరిశ్రమల నుంచి వస్తున్న జల కాలుష్యంపైగా చర్చించారు. ఈ రెండు జీవనదులు శుద్ధీకరణపైనా దృష్టిపెట్టాలని, ఈ అంశంపై కూలకషంగా సమీక్షించాలని డిప్యూటీ సిఎం అధికారులు ఆదేశించారు.

**నేపాల్ దేశంలో 172 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం:** ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టటానికి టాస్క్‌ఫోర్స్ నుబలోపేతం చేస్తామని తెలిపారు. ఇక్కడి నుంచి స్మగ్లర్లు తరలించిన ఎర్రచందనం నేపాల్ దేశంలోని భద్రతా సిబ్బందికి పట్టుబడిందని, ఆ ఎర్ర చందనం పరిమాణం, 172 మెట్రిక్ టన్నులు అని అధికారులు వివరించారు. అక్కడ ఉన్న మన ఎర్ర చందనాన్ని ఇక్కడికి తీసుకొచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని, దేశంలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎర్ర చందనం పట్టుబడి ఉందో కూడా తెలియజేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు.




శనివారం వైఎస్సార్సీ భవనాల కూల్చివేత దృశ్యం

వైఎస్సార్సీ కార్యాలయ
## భవనం కూల్చివేత
### అనుమతిలేకుండా నిర్మిస్తున్నారని అధికారుల ఆరోపణ

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లి మండలం సీతానగరంలో వైకాంగ్రెస్‌పార్టీ కార్యాలయం కోసం నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేసారు.ఇవి అక్రమంగా నీటి పారుదల శాఖ కార్యాలయానికి చెందిన స్థలంలో వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైకాంగ్రెస్ కార్యాలయం కోసం >>2

23-6pg2exHMNWJQE.qxd:23-6pg2exHMNWJQE.qxd 01/01/01 7:49 AM Page 1





స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడితో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ తదితరులు

# స్పీకర్ అయ్యన్న

>> యితీరాజ్ శాఖల మంత్రిగా పనిచేసారు. స్పీకరు పదవికి నిన్న నామినేషన్లు స్వీకరించగా ఆయన తరపున కూటమి నేతలు నామినేషన్ పత్రాలను శాసనసభలో కార్యదర్శికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ పాల్గొన్నారు. స్పీకరు పదవికి అయ్యన్న ఒక్కరే నామినేషన్ వేసినందున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సభాపతిగా బాధ్య తలను స్వీకరించడానికి ముందు అయ్యన్న పాత్రుడు స్పీకరు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకరుగా బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కొన్ని మీడియాలకు సభలో ప్రవేశం లేకుండా అమలు చేసిన నిబంధనలను స్పీకరు కొట్టి వేసారు. చానళ్ళు, ప్రెస్‌పై ఆంక్షలు ఉండవని శాసనసభ్యుడు దూళిపాళ్ళనరేంద్ర ఇచ్చిన లేఖకు బదులిస్తూ స్పీకరు తెలిపారు. స్పీకరుగా బాధ్యతలను స్వీకరించే సందర్భంలో ఆయనను ప్రోటెం స్పీకరు బుచ్చయ్య చౌదరి, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్య కుమార్‌లు ఆనందంతో ఆలింగన చేసుకున్నారు.

స్పీకరుగా బాధ్యతలు స్వీకరించిన అయ్యన్న పాత్రుడు పార్లమెంటరీ సంప్రదాయాలు తెలిసిన వ్యక్తి అని అంటూ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఉన్నత విలువలు కలిగి చట్టసభ అంటే గౌరవం కలిగే రీతిలో సభను నిర్వహించాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కోరారు. ఆయన నిబద్ధత అందరికి ఆదర్శం కావాలన్నారు. మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు. అనిత వంగలపూడి. సత్యకుమార్ యాదవ్ తదితరులు అయ్యన్నను అభినందిస్తూ మాట్లాడారు.

## భవనం కూల్చివేత

>> గత ప్రభుత్వహయాంలో అనుమతినిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ కార్యాలయ నిర్మాణంపై సిఆర్‌డిఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు ఈ కట్టడాలను కూల్చివేసారు. ఇరిగేషన్ భూమి ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా వైకాంగ్రెస్ పార్టీ నిర్మాణాలు చేపట్టిందని ఎంటీఎంసీ అధికారులు ఆరోపించారు. ఆ మేరకు నోటీసులు ఇచ్చి తాడేపల్లిలోని 202/ఏ1 సర్వే నెంబరులోని 2 ఎకరాల్లో భవనాలు కట్టి, మిగిలిన 15 ఎకరాలు మరో విధంగా వినియోగించుకోవాలనే దిశలో ఆలోచన జరిగిందనే ఆరోపణలున్నాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన పోతిన శ్రీనివాసరావు చేసి ఫిర్యాదు మేరకు స్పందించిన ఇరిగేషన్ శాఖ, సిఆర్‌డిఏ, ఎంటిఎంఆ రెవెన్యూశాఖలు వైకాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇచ్చాయి. సిఆర్‌డిఏ ఈ ఆక్రమణలపై నాలుగు రోజుల కితం మళ్లీ వైకాంగ్రెస్ పార్టీ నోటీసులు ఇచ్చాయి. దాంతో ఆ పార్టీ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. నిబంధనలను అనుసరించి వ్యవహరించాలని సీఆర్డీఏను కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున అనుమతి లేని కట్టడాలను కూల్చివేసింది.

# ఇది గౌరవ సభ

>> నన్ను సభలో తీవ్ర అవమానానికి గురిచేసారన్నారు. శాసనసభకు బాధ్యతతో కూడిన, ప్రజాస్వామం పట్ల సీనియర్ శాసనసభ్యుడు, బలహీన వర్గాలకు చెందిన అయ్యన్నపాత్రుడు స్పీకరు కావడం అభినందనీయమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నేడు ప్రజలు తమకు ఘనవిజయం అందించడంతో పాటు పెద్ద బాధ్యత అప్పగించారన్నారు. ప్రత్యర్థి పార్టీలను చెందిన ఎంఎల్ఎలను ఎగతాళిచేసి మాట్లాడారన్నారు. శనివారం శాసనసభ రెండవ రోజు సమావేశంలో స్పీకరు అయ్యన్న పాత్రుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ మాట్లాడిన సీఎం చంద్రబాబు గత సభలో అంశాలను ప్రస్తావిస్తూ 9సార్లు శాసనసభ్యునిగా గెలిచాను. నాకొచ్చినన్ని అవకాశాలు తెలుగురాష్ట్రాల్లో ఎవ్వరికి దక్కలేదన్నారు. 15ఏళ్ల ప్రతిపక్షనేతగా పనిచేసారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసానన్నారు. తిరుపతిలో నాపై బాంబుదాడి జరిగింది. ఆ రోజు కూడా నా కంట్లో నీరు రాలేదన్నారు. కానీ గత సభలో నన్ను అత్యంత నీచంగా అవమానించారు. రాజకీయాలతో సంబంధంలేని నా సతీమణిపై నీచంగా మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టారు, రాష్ట్రంలో గౌరవంగా బతికే ప్రతి ఆడబిడ్డపై సోషల్ మీడియాలో నీచంగా పోస్టు పెట్టారు. ఎంతో మంది ఆడబిడ్డలు కన్నీరు పెట్టుకున్నారు. గత సభలో తనను కురు సభ కన్నా హీనమైన రీతిలో అవమానపరిచారు. ఇక సభలోకి రానని బయటకు వచ్చేసారు. మళ్లీ గౌరవ సభలోకి వస్తానన్నాను. ప్రజల ముందు తన బాధ, గోడు చెప్పుకునే సందర్భంలో ఉద్వేగానికి గురైన కన్నీరు పెట్టుకున్నాను. ప్రజలు నా ఆవేదనను తమదిగా స్వీకరించారు. దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించారన్నారు. ప్రజలు ఇచ్చింది అధికారం కాదు బాధ్యత అన్నారు. అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్నపాత్రుడు ఒకరన్నారు. ఆయన ఎంపికకు సభలో అందరి ఆమోదం లభించడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయస్సులో అయ్యన్న రాజకీయాల్లో వచ్చారన్నారు. 7 సార్లు ఎంఎల్ఏగా, ఒక సారి ఎంపీగా ఎన్నికయ్యారన్నారు. మంత్రిగా సేవలు అందించారన్నారు. నీతి నిజాయితీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేసారు. గత అయిదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేసారన్నారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలన్నారు. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుంది. ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బతీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు. ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవ సభకు పంపారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలన్నారు. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి. తెలుగుగడ్డ రుణం తీర్చుకోవాలన్నదే తన కోరిక అన్నారు. ఆ నాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేసారు. నేడు కూటమికి 164 సీట్లు వచ్చాయి. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్, పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనివ్వమన్నారు 21 సీట్లుకు పోటీ చేసి 21 సీట్లు సాధించారు. పవన్ ఎక్కడ తగ్గాలో, ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి అన్నారు. జగన్ వైకాంగ్రెస్ వైనాట్ 175 అని చెప్పి 11 సీట్లు తెచ్చుకున్న పరిస్థితిని చూసామన్నారు. ఆ రోజు జగన్ ,. ఆయన అనుచరగణం నాకంట కన్నీరు తెప్పించారు. ఆడబిడ్డలను ఊసురుపెట్టారు, దేవుడే వారి స్క్రిప్ట్ రాసారు. నా జీవితంలో ఎప్పుడు చూడని సభ 15వ శాసనసభ అన్నారు. 15వ శాసనసభ కౌరవసభగా మనం భావించాలి, అత్యున్నత గౌరవ ప్రదమైన సభగా 16వ సభను తీర్చిదిద్దాలన్నారు. ప్రజాజీవితాన్ని మార్చే శక్తి ప్రభుత్వ విధానాలకు ఉంటాయన్నారు. ఆ విధానాలకు రూపకల్పన చేసేది మన చట్టసభలే అన్నారు. భారత దేశంలో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలను చేపట్టారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలను ఆదర్శంగా తీసుకుని ఏపీలో అనేక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు. హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందంటే తాము తీసుకున్న నిర్ణయాలు కారణమన్నారు. వికసిత్ ఆంధ్రా మన లక్ష్యం అన్నారు. మనం రాజధానిని కట్టుకోవాలి, పోలవరం నిర్మించుకోవాలన్నారు. 16సభలను గమనిస్తే టంగుటూరి ప్రకాశంపంతులు, మోటూరి హనుమంతరావు, ఎంజీ రంగా, అయ్యదేవర కాళేశ్వరరావు, కాకాని వెంకటరత్నం, పుచ్చలపల్లి సుందరయ్య, నందమూరి తారక రామారావులు మనకు ఆదర్శం కావాలన్నారు. ఎన్టీఆర్ యుగపురుషుడన్నారు. ఆయన చరిత్రగతిని మార్చారన్నారు. ఏపి ప్రపంచంలో నెంబరు 1గా ఉండాలి. పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అడుగులు పడాలన్నారు. ఆ తరహా చర్చలు శాసనసభలో జరగాలన్నారు. సభను సమర్థవంతంగా నడిపే శక్తి దేవుడి అయ్యన్నకు ఇవ్వాలన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యాన్ని దేవుడి ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేశ్, అయ్యన్నపాత్రుడు, అనిత వంగలపూడి తదితరులు ప్రసంగించారు. ఈ సభకు 11మంది వైఎస్సార్సీ ఎంఎల్ఏలు ఎవ్వరు హాజరు కాలేదు.



శనివారం అసెంబ్లీలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

# కేంద్రం కమిటీ

>> యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బిజెరావు, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ కె.రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటి ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైస్వాల్ సభ్యులుగా ఉన్నారు. ప్రవేశపరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో పురోగతి, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. ఇటీవల నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవడం తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. బాధ్యులకు 5 నుంచి 10 యేళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించే వీలుంది.

# బదలీలు

>> సి.నాగరాణి, చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా సుమిత్‌కుమార్, కాకినాడ జిల్లా కలెక్టర్‌గా సగలి షణ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా జి.సృజన, ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా రంజిత్ భాషా, బాపట్ల కలెక్టరుగా జిల్లా జేసికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరిలో కొందరిని ఎన్నికల విధుల్లో ఇతర ప్రాంతాల్లో ఇతర జిల్లాలకు పంపి తిరిగి వెనక్కు తీసుకుని వస్తున్నారు. పలువురిని వివిధ అభియోగాలతో బదిలీ చేసారు. ముగ్గురు కలెక్టర్లును జీఏడి బదిలీ చేసారు.

## హరిజవహర్‌లాల్

>> కార్యదర్శిగా, దేవాదాయ శాఖ కమిషనర్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా ఉన్న అనిల్‌కుమార్ సింఘాల్ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

# రేపు కేబినెట్ భేటీ

**విజయవాడ, జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రిమండలి సమావేశం ఈ నెల 24న జరుగుతుంది. ఆరోజు ఉదయం 10గం.లకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులోని మంత్రి మండలి సమావేశ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలియజేశారు. రాష్ట్ర మంత్రి మండలి సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ వెంటనే సమర్పించాలని అన్ని శాఖల కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 99175
3rd Prize Rs.3500/-
00459 04628 06555 23219 45158
58469 66406 66903 69962 84032
4th Prize Rs.200/-
2989 3139 5661 5886 6603 6803 7505
8236 8456 9387
5th Prize Rs.100/-
0309 0419 4495 5058 6259 6852 7201
8380 9061 9969
6th Prize Rs.50/-
0107 0955 2434 3665 4939 6848 8893
0111 1097 2516 3686 5090 7313 8912
0138 1110 2545 3712 5421 7772 9112
0228 1323 2892 3912 5553 7988 9124
0240 1397 2905 3914 5650 8005 9174
0466 1478 3206 4179 5789 8089 9329
0534 1632 3233 4261 5805 8231 9396
0560 1685 3261 4453 6171 8272 9431
0609 1865 3329 4465 6321 8291 9552
0648 1948 3354 4688 6448 8303 9607
0656 2014 3396 4695 6550 8310
0710 2073 3407 4736 6620 8520
0817 2251 3549 4817 6748 8651
0892 2350 3589 4884 6787 8660
0899 2415 3605 4892 6807 8797

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 485640
2nd Prize Rs.7000/- 32547
3rd Prize Rs.3500/-
13592 16659 21182 21446 21618
23341 32977 42596 59896 83933
4th Prize Rs.200/-
0120 1594 3075 4722 4917 5314 5607
5968 7618 9987
5th Prize Rs.100/-
1477 3128 4222 4759 4928 6095 7605
8441 9220 9819
6th Prize Rs.50/-
0026 1486 2791 4877 6249 7747 8818
0069 1784 2792 4958 6261 7814 8990
0198 1804 2856 5065 6352 7821 9067
0241 1944 2922 5100 6731 7944 9351
0473 1959 3236 5292 6784 8003 9465
0541 2124 3330 5308 6892 8038 9548
0661 2200 3608 5386 7084 8052 9609
0672 2282 3772 5586 7187 8109 9951
0704 2412 3858 5624 7248 8128 9990
0749 2530 4394 5878 7344 8234 9996
0931 2536 4438 6038 7359 8320
0944 2541 4534 6040 7365 8578
1191 2663 4585 6173 7430 8593
1255 2680 4673 6231 7494 8720
1474 2759 4772 6234 7495 8737

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 982221
2nd Prize Rs.7000/- 63593
3rd Prize Rs.3500/-
12135 24693 27740 31207 31760
45109 45290 72209 72514 74359
4th Prize Rs.200/-
2000 2104 3601 3690 4503 5902 6829
6973 6986 9168
5th Prize Rs.100/-
0546 1396 1450 3835 4225 4864 5370
5947 8535 9378
6th Prize Rs.50/-
0024 1401 3179 4490 6422 7299 9258
0039 1486 3207 4651 6457 7359 9259
0180 1509 3293 4764 6489 7413 9291
0207 1519 3531 5016 6494 7489 9315
0238 1574 3729 5122 6560 7499 9357
0553 1664 3885 5322 6562 7550 9383
0738 1853 3941 5381 6684 7636 9519
0757 1877 3971 5418 6753 8084 9680
0867 1882 4042 5435 6771 8423 9778
1146 2036 4133 5583 6784 8431 9831
1206 2160 4227 5613 6806 8439
1211 2532 4278 6050 6899 8870
1281 2806 4334 6074 6963 8958
1381 2820 4350 6168 7085 8981
1398 2850 4400 6212 7161 9137

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 651447
2nd Prize Rs.7000/- 24724
3rd Prize Rs.3500/-
01440 03795 16111 32802 34104
46446 49583 58582 77198 90132
4th Prize Rs.200/-
0343 0839 2170 5792 5854 6304 8069
8291 8899 8911
5th Prize Rs.100/-
0465 1021 1683 2310 3638 4159 5644
6341 7291 9846
6th Prize Rs.50/-
0088 1621 2457 4131 5886 7477 9304
0091 1649 2490 4196 5947 7511 9376
0096 1867 2614 4208 6130 7582 9392
0100 1884 2759 4235 6168 7769 9412
0218 1893 2845 4251 6327 7978 9508
0240 2049 3079 4282 6373 8014 9594
0299 2069 3140 4438 6413 8046 9758
0754 2083 3147 4565 6525 8257 9818
0884 2101 3329 4774 6752 8686 9855
0949 2117 3515 4892 6782 8761 9920
1011 2178 3765 4897 6944 8817
1196 2183 3769 5031 6996 8955
1529 2190 3814 5780 7156 9087
1565 2196 4018 5812 7281 9185
1569 2347 4095 5860 7392 9204

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 343738
2nd Prize Rs.7000/- 01204
3rd Prize Rs.3500/-
12379 17416 23899 24860 26317
51540 69795 76500 77287 92756
4th Prize Rs.200/-
1359 1919 4159 5416 6492 7744 8021
8512 8629 9325
5th Prize Rs.100/-
0611 1390 2669 3280 3303 3915 5076
5652 6273 7281
6th Prize Rs.50/-
0030 1209 3574 4959 6580 7759 9395
0186 1297 3603 5241 6657 7879 9398
0218 1304 3688 5433 6723 8019 9516
0318 1578 3696 5552 6861 8055 9554
0326 1682 3817 5557 6982 8431 9635
0413 1751 3846 5633 6997 8655 9703
0479 1779 3869 5769 7117 8761 9730
0527 2065 3890 5822 7192 8885 9808
0556 2613 4350 5920 7209 8957 9949
0688 2940 4364 5937 7243 8972 9977
0726 2947 4667 6011 7306 9140
0772 3096 4813 6085 7358 9182
0805 3246 4819 6286 7459 9225
0977 3292 4840 6307 7711 9346
1047 3478 4884 6416 7748 9360

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 831826
2nd Prize Rs.7000/- 58359
3rd Prize Rs.3500/-
11510 13342 24153 29137 36017
56870 59954 60685 74573 84481
4th Prize Rs.200/-
0447 0468 1709 1958 3123 4117 5721
6887 7587 7780
5th Prize Rs.100/-
0018 0488 3052 3190 3663 4721 4820
4822 8032 9798
6th Prize Rs.50/-
0228 2264 4430 5650 7126 8425 9536
0397 2395 4483 5655 7267 8429 9551
0567 2571 4581 5828 7269 8445 9574
0632 2700 4609 5902 7339 8503 9648
0761 3083 4643 6011 7486 8531 9651
1029 3171 4843 6052 7503 8582 9793
1053 3188 4846 6094 7682 8688 9838
1090 3285 5014 6111 7849 8696 9890
1142 3539 5329 6365 7877 8700 9905
1188 3680 5388 6474 8117 8735 9916
1263 3724 5390 6499 8139 8818
1284 3864 5431 6614 8224 8975
1294 3950 5451 6839 8320 8996
1437 4217 5618 6970 8349 9126
1520 4275 5620 7075 8419 9214

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 173342
2nd Prize Rs.7000/- 98061
3rd Prize Rs.3500/-
04557 08243 42032 44041 44614
55999 70942 85313 87511 89980
4th Prize Rs.200/-
1908 3200 5198 5208 5428 6552 6851
7347 8009 8381
5th Prize Rs.100/-
1166 1194 1299 2284 2693 5316 7129
7244 7572 7848
6th Prize Rs.50/-
0028 1550 2940 4211 5308 7209 8445
0041 1594 3116 4373 5435 7263 8817
0058 1796 3209 4374 5440 7346 8837
0260 1866 3331 4496 5568 7360 8894
0457 1918 3339 4521 5804 7513 9012
0494 2113 3459 4605 6219 7517 9035
0589 2426 3573 4668 6261 7540 9231
0606 2490 3633 4775 6359 7799 9237
0619 2514 3645 4911 6361 7810 9361
0801 2516 3670 4965 6608 7843 9524
0834 2586 3694 5003 6626 7885
0932 2786 3749 5065 6628 7900
1160 2790 3790 5161 6701 7934
1342 2813 3897 5229 7011 8145
1414 2824 4171 5271 7115 8371

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 218500
2nd Prize Rs.7000/- 34812
3rd Prize Rs.3500/-
00718 30102 37291 38176 45384
46944 51475 69027 73163 76068
4th Prize Rs.200/-
0892 2634 3604 3864 4326 4934 5627
7111 7758 9774
5th Prize Rs.100/-
0088 1378 1633 2527 2535 2552 4315
5552 8896 9718
6th Prize Rs.50/-
0008 1292 2783 5551 6679 7820 9202
0176 1297 3026 5658 6811 8066 9217
0601 1319 3494 5659 6838 8188 9257
0662 1555 4212 5683 6840 8227 9301
0785 1655 4225 5749 6925 8266 9371
0794 1734 4582 5797 6937 8362 9591
0852 1860 4745 5806 7030 8398 9652
0878 1889 4765 5823 7097 8462 9687
0913 2001 4780 5919 7335 8540 9801
0947 2174 5056 5937 7420 8865 9899
0981 2219 5079 6051 7422 8948
1010 2263 5087 6139 7520 9050
1108 2305 5118 6455 7540 9069
1117 2592 5128 6596 7564 9074
1126 2647 5350 6666 7713 9190

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 149430
2nd Prize Rs.7000/- 84930
3rd Prize Rs.3500/-
10977 36330 46285 55388 69576
78013 86797 87871 94311 96711
4th Prize Rs.200/-
0170 1252 5165 5863 6441 7310 7808
8705 9108 9119
5th Prize Rs.100/-
0240 1999 2755 2933 3852 6093 6569
7874 9770 9774
6th Prize Rs.50/-
0102 2065 3199 4464 5687 7031 8224
0231 2068 3458 4480 5758 7266 8269
0298 2251 3501 4594 5799 7432 8589
0348 2271 3545 4759 5818 7461 8678
0391 2339 3573 4776 5881 7476 8767
0417 2365 3665 4808 5894 7479 9165
0534 2393 3692 4845 5954 7504 9357
0627 2565 3777 4893 6014 7525 9811
1023 2606 3815 4953 6015 7904 9885
1143 2643 4065 5082 6236 7973 9949
1162 2730 4102 5227 6306 8000
1283 2760 4212 5263 6371 8100
1543 2791 4310 5331 6422 8116
1872 2801 4325 5538 6722 8161
1911 3150 4428 5658 6870 8169

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 837183
2nd Prize Rs.7000/- 52741
3rd Prize Rs.3500/-
27630 53904 64437 65336 71995
72376 86360 89735 92869 99678
4th Prize Rs.200/-
1062 1275 3235 3848 4445 6032 6508
8950 9586 9673
5th Prize Rs.100/-
0130 1021 1913 2734 2890 3601 5425
6187 6561 8375
6th Prize Rs.50/-
0023 1630 3970 5938 6790 8053 8939
0100 1669 3997 5955 6819 8088 9011
0200 1925 4210 6013 6946 8243 9033
0219 2047 4406 6076 7056 8488 9177
0325 2311 4480 6143 7184 8515 9220
0327 2614 4545 6263 7361 8549 9230
0672 2624 4746 6332 7384 8581 9355
0709 2667 4832 6356 7542 8630 9580
0813 2811 5029 6358 7557 8680 9818
1009 2930 5128 6512 7562 8727 9894
1015 2943 5233 6524 7667 8764
1227 3032 5350 6565 7755 8774
1445 3310 5572 6598 7840 8800
1481 3391 5720 6628 7860 8864
1535 3565 5910 6682 8000 8865

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 454409
2nd Prize Rs.7000/- 65525
3rd Prize Rs.3500/-
19246 19975 21729 32957 43735
54136 54803 76341 87530 98410
4th Prize Rs.200/-
1431 1628 1757 4150 5247 7211 7356
8097 8875 9929
5th Prize Rs.100/-
0080 1668 1808 1976 2860 3788 4833
5592 6749 7240
6th Prize Rs.50/-
0015 1588 3305 5481 6622 8488 9516
0151 1661 3323 5550 6765 8552 9585
0311 1798 3430 5572 7242 8639 9608
0321 1890 3454 5698 7260 8781 9652
0348 1940 3590 5738 7432 8814 9675
0448 2370 3749 5840 7441 9085 9760
0508 2808 3891 5853 7578 9097 9822
0575 2839 4133 5916 7772 9137 9824
0689 2912 4289 5917 7776 9162 9896
0832 2940 4354 6188 7876 9168 9942
0981 3112 4493 6221 8176 9251
1065 3133 4516 6432 8180 9310
1083 3149 4559 6509 8187 9391
1088 3184 5103 6610 8223 9393
1261 3300 5393 6613 8246 9495

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 742806
2nd Prize Rs.7000/- 97743
3rd Prize Rs.3500/-
18105 18927 29718 31249 31905
42457 53561 64576 75236 86734
4th Prize Rs.200/-
0436 1158 1481 1980 2363 5155 5428
7382 7420 7601
5th Prize Rs.100/-
0037 0102 0368 1534 2563 6276 8544
9277 9477 9852
6th Prize Rs.50/-
0121 2458 4359 5470 6937 8076 9206
0165 2561 4416 5744 7094 8197 9383
0206 2664 4434 5772 7128 8448 9389
0305 2768 4489 6179 7191 8453 9597
0342 2922 4600 6263 7406 8467 9667
0709 2993 4659 6295 7410 8640 9846
0781 3100 4746 6318 7460 8645 9874
0797 3106 4844 6380 7485 8674 9932
1122 3385 4892 6425 7509 8685 9961
1383 3447 4949 6494 7521 8713 9972
1771 3675 4961 6567 7524 8718
2026 3918 5134 6573 7537 8800
2095 4031 5401 6705 7582 8929
2286 4225 5434 6722 7708 9050
2437 4240 5468 6880 7910 9106



అమరావతికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టు రూ.లక్ష విరాళంగా చెక్కులను సిఎం చంద్రబాబుకు అందజేసిన వైష్ణవి, కుటుంబ సభ్యులు

# అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవి

### రాజధాని నిర్మాణానికి రూ.25లక్షలు, పోలవరం కోసం రూ.లక్ష విరాళం

### పొలం అమ్మి విరాళం ఇచ్చిన వైష్ణవి స్ఫూర్తికి సిఎం చంద్రబాబు అభినందన

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించింది. ఏలూరు జిల్లా ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో ఆయన్ని కలిసి ఈమేరకు విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ.లక్ష చొప్పున విరాళం ఇస్తూ సిఎం చంద్రబాబుకు చెక్కులు అందజేశారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ.లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్టు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికిన తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్టు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వటం గొప్ప విషయం అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి. తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వటం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటియువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.

ఎటువంటి లాభాపేక్షలేకుండా, ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిన వైష్ణవిని సిఎం శాలువాతో సత్కరించారు. స్ఫూర్తిదాయకంగా నిలిచిన వైష్ణవిని సిఎం అమరావతికి బ్రాండ్‌అంబాసిడర్‌గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజీలో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈసందర్భంగా వైష్ణవితోపాటు ఆమె తండ్రి అంబుల మనోజ్‌ను సిఎం చంద్రబాబు అభినందించారు.

### ఎపిఎస్‌బిసిఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి

# నివాసంలో సిఐడి సోదాలు

**విజయవాడ, జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కీలక పాత్రధారిగా అభియోగాలు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌బిసిఎల్) మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవ రెడ్డి పై సీఐడీ ఉచ్చు బిగిస్తోంది. గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని ఆయన విల్లాలో సీఐడీ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైన వెంటనే వాసుదేవరెడ్డి తన విల్లాకు తాళాలు వేసేసి హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆ తాళాలు పగుల గొట్టి సోదాలు నిర్వహించేందుకు న్యాయస్థానం నుంచి సీఐడీ అధికరులు అనుమతి పొందారు. ఆ తర్వాత వేరే తాళాలు దొరకడంతో విల్లా తలుపులు తెరచి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ నానక్‌రాంగూడలో వాసుదేవరెడ్డి నివసించే విల్లాలోనూ ఇప్పటికే సీఐడీ బృందాలు తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి చోరీ చేశారన్న ఫిర్యాదుపై ఆధారాల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర అభియోగాలతో ఈ నెల 6న కేసు నమోదైంది. అందులో భాగంగా ఈ సోదాలు జరుగుతున్నాయి. వాసుదేరెడ్డి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏపీఎస్‌బీసీఎల్ ఎండీతో పాటు..డిస్టిలరీ, బ్రూవరీస్ విభాగం కమిషనర్‌గా కూడా కొనసాగారు. వైకాపా అధికారం చేపట్టినవెంటనేఇతరులయాజ మాన్యంలో ఉన్న డిస్టిలరీలను అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలకు వాసుదేవరెడ్డి కీలకంగా వ్యవహరించారన్న ఫిర్యాదులున్నాయి. ఆయాడిస్టిలరీల్లో తమ బ్రాండ్లు తయారీకి అనుమతులివ్వడంతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడ్డారన్న విమర్శలున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-06-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.26,
పూర్వాషాఢ సా.5.03,
వర్జ్యం రా.12.40-2.11,
దు.సా.5.03-5.56,
శుభసమయం : ఉ.11.30-12.00,
సా.6.50-7.20
రాహుకాలం : సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** కొత్త వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. నూతన వస్తుకొనుగోలు

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-6Pg3exHMNWJQE.qxd:23-6Pg3exHMNWJQE.qxd 01/01/01 7:00 AM Page 1



# పోరాటమే అయ్యన్న ప్రస్థానం

- ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి
- 25వ యేట అసెంబ్లీలో అడుగు
- పిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు
- విలువలు కలిగిన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్
- 40యేళ్ల నుంచి ఒకే పార్టీ.. ఒకే నియోజకవర్గం
- ఎమ్మెల్యే, ఎంపి, మంత్రిగా ఏపి రాజకీయాల్లో అయ్యన్న తనదైన ముద్ర
- నేడు స్పీకర్‌గా మరో రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం



**సచివాలయం,జూన్ 22,ప్రభాతవార్త :** చింతకాయల అయ్యన్న పాత్రుడు...రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు.66ఏళ్ళ వయస్సులోనూ టిడిపి ఫైర్ బ్రాండ్‌గా తనకంటూ ఓ ఇమేజ్ సృష్టించుకున్నారు. కష్టమొచ్చిన ప్రతిసారీ నేనున్నాంటూ పార్టీకి అండగా ఉంటూ కరడుగట్టిన పసుపు యోధుడిగా పేరుగాంచారు.ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్నపాత్రులు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సీనియర్ నాయకుల్లో ఒకరిగా చలామణి అవుతున్నారు.40ఏళ్ళకు పైబడి రాజకీయాల్లో కొనసాగుతున్న అయ్యన్న పాత్రుడు అవినీతి మచ్చ ఎరుగని నేతగా గుర్తింపుపొందారు. యువకునిగా రాజకీయ పోరాటం ప్రారంభించిన అయ్యన్న ఆరవై ఏళ్ళు నిండినా అదే స్ఫూర్తి సాగిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపిగా, మంత్రిగా ప్రజాసేవలో తలమునకలైన అయ్యన్న పాత్రుడు నేడుఏపి అసెంబ్లీ సీ ్పకర్‌గా మరో ఉన్నతస్థానంలో ఆశీనులు కానున్నారు.

**- చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా..**

యువత రాజకీయాల్లోకి 1983లో ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఆ పిలుపుతో చింతకాయల అయ్యన్న పాత్రుడు రాజకీయ రంగ ప్రవేశం చేశారు.నర్సీపట్నం నుంచి తెలుగుదేశం తరపున బరిలోనిలిచి విజయం సాధించారు.25ఏళ్ళ వయసు ్లలో అసెంబ్లీలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీలో అడుగుపెట్టిన అతిపిన్న వయస్కునిగా గుర్తింపు పొందారు.ఆనాటి నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజకీయ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతూ వస్తుంది.ఆ తర్వాత 1985, 1994, 1999, 2004, 2009, 2014, 2024ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1996లో అనకాపల్లి ఎంపిగా గెలిపించారు.

**పిన్న వయస్సులో మంత్రిగా..**

ఎమ్మెల్యేగానే కాకుండా పిన్న వయస్సులో మంత్రిగా నియిమితులై అయ్యన్నపాత్రుడు చరిత్ర సృష్టించారు.1985లో రెండో పర్యాయం ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయ్యన్న మంత్రిగా నియమితులయ్యారు.రోడ్డు,భవనాల శాఖమంత్రిగా చిన్న వయస్సులో భాధ్యతలు చేపట్ని ఆయ్యన్న పాలనలో తనదైన ముద్రవేసి, ఎన్టీఆర్‌కు అభిమాన పాత్రుడయ్యారు.1994లో ఏర్పాటైన ఎనీ ్టఆర్ ప్రభుత్వం మరోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కెబినెట్‌లో పనిచేసే అరుదైన అవకాశం లభించిన వారిలో అయ్యన్న ఒకరు.1985,1994ఎన్టీఆర్ ప్రభుత్వంలో అయ్యాన్న పాత్రుడు మంత్రి బాధ్యతలు నిర్వహించారు.ఈ రెండు పర్యాయాలు ఆయన రోడ్డు,భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.1995,1999,2014లో ఏర్పాటైన చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో అయ్యన్న పాత్రుడు కీలకశాఖలు నిర్వహించారు.రోడ్లు భవనాల శాఖ,అటవీ శాఖ,పంచాయతీ రాజ్ శాఖమంత్రిగా చంద్రబాబు ప్రభుత ్వంలో ఆయ్యన్న బాధ్యతలు నిర్వర్తించారు.

**ఒకే నియోజకవర్గం.. ఒకే పార్టీ**

విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న వారిలో అయ్యన్న పాత్రుడు ముందుంటారు. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న 40ఏళ్ళకు పైబడి తన భుజంపైన ఉన్న పసుపు కండువాను,భూజానికెత్తిని జెండాను తొలగించలేదు.కన్నతల్లి లాంటి టిడిపి వీడిపోలేదు,టిడిపి కరడుగట్టిన కార్యకర్తగా అయ్యన్న పార్టీ అభ్యున్నతిలో కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు.పార్టీలాగే ఒకేనియోజకవర్గాన్ని నమ్ముకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. మొదటి సారిగా 1983ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి టిడిపి తరపున బరిలో నిలిచారు.ఆనాటి నుంచి నేటి వరకు అదే నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతూ వచ్చారు.ముఖ్యంగా 2004ఎన్నికల్లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హవాను తట్టుకొని నర్సీపట్నం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి అయ్యన్న శహభాష్ అనిపించుకున్నారు. 1983లోరాజకీయల్లోకి వచ్చిన నాటి నుంచి అయ్యన్న సొంత నియోజకవర్గం నరీ ్సపట్నం నుంచే ఎన్నికల్లో పోటీచేస్తూ వచ్చారు. 1983నుంచి నేటి వరకు జరిగిన 10ఎన్నికల్లో నర్సీపట ్నం నుంచే అయ్యన్న పోటీ చేశారు.

**పార్టీకోసం మంత్రి పదవి త్యాగం**

ఆది నుంచి పార్ ్టీ విధేయునిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు గుర్తింపు పొందారు. పార్టీకోసం ఎంతటి త్యాగానికైనా అయ్యన్న వెనుకాడరు.1994లో చంద్రబాబు ప్రభుత్వం రోడ్లు,భవనాల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.1996లో జరిగిన 11వ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అధినేత,సీఎం చంద్రబాబు ఆదేశానుసారం అనకాపల్లి పార ్లమెంట్ నుంచి టీడిపి తరపున పోటీచేశారు. పార్టీ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగంచేసి ఆనాటి ఎన్నికల్లో బరిలో నిలిచి విజయం సాధించారు. టిడిపి కరుడుగట్టిన కార ్యకర్తగా అయ్యన్న పాత్రుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్రతిసారి ముందువరుసలో నిల్చొని పార్టీ అభ్యున్నతికి తనవంతు పాత్ర పోషించారు.



## పేరు మారినా ఆలోచన మారలేదు!

- తండ్రి ముద్రగడ పద్మనాభ రెడ్డిపై కుమార్తె విమర్శ
- జగన్‌ను ప్రశ్నంచని తన తండ్రికి పవన్‌ను ప్రశ్నించే అర్హత ఉందా అని నిలదీత - శేష జీవితంలో ఇంటికి పరిమితమై విశ్రాంతి తీసుకోవాలని సలహా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 22, ప్రభాతవార్త :** తన తండ్రి పేరు మార్పుపై ముద్రగడ పద్మనాభరెడ్డి ్డ కుమార్తె క్రాంతి తాజాగా స్పందించారు. మా తండ్రి ముద్రగడ పద్మనాభం ఇటీవల తన పేరును పద్మ నాభరెడ్డి ్డగా మార్చుకున్నారు. ఆయన ఆలోచనా విధానం మాత్రం మార్చు కోక పోవడం ఆందోళనగా ఉందని ఎక్స్ వేదికగా ఆమె పేర్కొన్నారు. మాజీ మంత్రి ముద్రగడ ఇటీవల జనసేనాని పవన్ కళ్యాణ్‌పై సవాలు విసిరి ఓటమి చెందిన నేపథ్యంలో తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్రాంతి స్పందిస్తూ మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి ్డని ఎప్పుడూ ప్రశ్నించని తన తండ్రికి పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించే అర్హత ఉందా అని నిలదీశారు. పేరు మార్చుకున్నాక కాపుల గురించి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి ఆయనకు ఎందుకని ప్రశ్నించారు. సమాజానికి ఏం చేయాలో పవన్ కళ్యాణ్‌కు స్పష్టత ఉందన్నారు. తన తండ్రికి మాత్రమే లేదని అనిపిస్తోందన్నారు. శేష జీవితాన్ని ఇంటికే పరిమితం చేసి విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇస్తున్నానని, మరో దఫా పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే గట్టిగా ప్రతిఘటిస్తానని క్రాంతి స్పష్టం చేశారు.

## తిరుపతిలో పోలీస్ కమిషనరేట్ ప్రతిపాదనలు

### - నూతన ప్రభుత్వంపై ఆశలు!

**తిరుపతి,జూన్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతినిత్యం లక్షమంది భక్తులతో.....ప్రముఖుల సందర్శనలతో బాటు ఆరులక్షలకుపైగా చేరిన తిరుపతి నగరజనాభాతో అటు ప్రపంచప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రత ఇటు లక్షలాదిమంది ప్రజల రక్షణ దిశగా పోలీసుశాఖ నూతన మార్పులు చేపట్టనుంది. ఇప్పటికే తిరుపతి పుణ్యక్షేత్ర ప్రాధాన్యత దృష్ట్యా పుష్కరకాలం క్రిందట చిత్తూరుజిల్లా పోలీసువిభాగాన్ని విడదీసి తిరుపతి అర్బన్ పోలీసుజిల్లాగా ఏర్పాటుచేశారు. ఐపిఎస్ అధికారి ఎస్‌పిగా ఒకరు, ఆయనకు చేదోడువాదోడుగా ముగ్గురు అదనపు ఎస్పీల క్రింద తిరుపతి,తిరుమలతోబాటు శ్రీకాళహస్తి, రేణిగుంట,చంద్రగిరి ప్రాంతాలను అర్బన్ పోలీసు జిల్లాక్రిందకు తీసుకువచ్చారు. మొత్తం ఎనిమిది సబ్‌డివిజన్లతో తిరుపతి తూర్పు, తిరుపతి పడమర, తిరుపతి నేరవిభాగం, ట్రాఫిక్, మహిళ, రేణిగుంట, శ్రీకాళహస్తి, తిరుమలతో బాటు 20వరకు సర్కిళ్ళతో ప్రతి పోలీసుస్టేషన్‌కు ముగ్గురు, నలుగురు ఎస్‌ఐలతో 2వేలమంది వరకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా తిరుమలను ఒక అదనపు ఎస్పీ క్రిందకుతీసుకువచ్చి పాలన సాగిస్తున్నారు. చిత్తూరు పోలీసుజిల్లాకు సంబంధించి ఐపిఎస్ అధికారి ఎస్పీతోబాటు ఇద్దరు అదనపు ఎస్పీలు, ఐదుమంది డిఎస్పీలు చిత్తూరు. చిత్తూరు ట్రాఫిక్, పలమనేరు, పుత్తూరు, మదనపల్లి సబ్‌డివిజన్‌లు 25వరకు సర్కిళ్ళు, 70మంది వరకు ఎస్‌ఐలు, 3వేలమంది వరకు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా శాంతి భద్రతల పరిరక్షణతోబాటు నేరాలనియంత్రణ, ప్రముఖుల భద్రత ,పుణ్యక్షేత్రాల రక్షణకు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు. ఈ రెండు పోలీసు జిల్లాలు ప్రస్తుతం అనంతపురం రేంజి క్రింద పాలనసాగిస్తున్నాయి. డిఐజి స్థాయి అధికారి పోలీసువిభాగాన్ని పర్యవేక్షిస్తుంటారు. తిరుపతి జిల్లా కేంద్రం కూడా కావడంతో తిరుపతిలో పోలీసు కమిషనరేట్ ఏర్పాటు ఆవశ్యకతను తెరపైకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి చేరాయి. 2009-10లో తిరుపతి అర్బన్ పోలీసు జిల్లాగా రూపాంతరం చెందింది. తిరుపతి భౌగోళికంగా మరింత విస్తరించి ప్రాధాన్యతపెరిగే అవకాశం



వుంది. ఈ నేపథ్యంలో తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నీయోజకవర్గాలు ఉన్నాయి. ఈ కారణంగా జనాభా పెరిగి భద్రత దృష్ట్యా పోలీసుశాఖ విస్తరించనుంది. ఇప్పటికే ఓ దశలో నాలుగుసంవత్సరాల క్రిందట అనంతపురంలో ఉన్న డిఐజి కార్యాలయాన్ని చిత్తూరుకు మార్పుచేయాలని అప్పట్లోనే ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి. అయితే కార్యాచరణకు మాత్రం నోచుకోలేదు.

**- పెరగనున్న సర్కిళ్ళు, మారనున్న కేడర్‌లు:** తిరుపతిజిల్లాగా ఏర్పాటైన తరువాత ఎస్‌పి స్థాయి అధికారి నియమితులవుతున్నారు. అదే కమిషనరేట్ అయితే డిఐజి/ఐజి హోదా ఐపిఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించి పోలీసుశాఖ పాలన సాగించాలని ప్రభుత్వం, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. తిరుపతి ప్రత్యేకతతో నగరపాలకసంస్థగా మార్పుచెంది మేయర్ హోదాలో పాలన సాగుతోంది.

## డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ ఓఎస్‌డిగా యువ ఐఎఎస్ అధికారి కృష్ణతేజ

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్‌డీ)గా కేరళలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి మైలవరపు వీఆర్ కృష్ణతేజ రానున్నారు. సాధారణంగా ఆర్‌డీఓ స్థాయి అధికారులను మంత్రులకు ఓఎస్‌డీలుగా నియమిస్తారు. అయితే పవన్‌కల్యాణ్ కోసం ఐఏఎస్ అధికారి కృష్ణతేజ నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.సూర్ జిల్లా కలెక్టర్‌గా కృష్ణతేజ అందించిన సేవలకు గాను జాతీయ బాలల



రక్షణ కమిషన్ ఆయనను పురస్కారానికి ఎంపిక చేసింది. బాలల హక్కుల రక్షణలో త్రిసూర్ జిల్లాను ఆయన దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన 2023 మార్చిలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి, దాతల సహకారంతో ఉన్నత చదువులకు చేయూత అందించారు. కరోనా సమయంలో భర్తలు లేని వారికి ఇళ్లు నిర్మించారు.



మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న గొట్టిపాటి రవికుమార్

## రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు

### - మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా మదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తే దస్త్రంపై తొలి సంతకం చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిని దస్త్రంపై రెండో సంతకం చేశారు. అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలో వాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబందించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

## 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం పూర్తి

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం రెండవ రోజున ఎంఎల్ఏల ప్రమాణ స్వీకారం జరిగింది. సభలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 175 మంది ఎంఎల్ఏలుతో ప్రమాణ స్వీకారాన్ని ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేయించారు.ఆ తరువాత ఆయన నూతన స్పీకరుగా ఎన్నికయిన చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అప్పగించారు. అత్యంత ఉత్సాహ భరిత వాతావరణం ఆరంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే అసెంబ్లీ సమా వేశాలు నిన్న అరంభమయ్యాయి.సభలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,నారా లోకేశ్, నందమూరి బాలకృష్ణ తదితరలు ప్రవేశించిన సందర్భంలో పరస్పర పలకరింపులు, ఆలింగనాలు, కరచలనాలు వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.కచ్చితంగా నిర్దేశిత సమయం ఉదయం 9.45 గంటలకు ప్రోటెం స్పీకరు గోర్లంట్ల బుచ్చయ్య సభను ప్రారంభించారు. ఆయన సభలో రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు వివరించారు.స్పీకరు ఎన్నిక శనివారం జరుగుతుందని, రాని ఎంఎల్ఏల చేత ప్రమాణస్వీకారం చేయిస్తామని ప్రకటించారు.ఆ వెంటనే తొలుత సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లతో బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు.ఆ తరువాత మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని ఆయన అల్ఫాబెటికల్‌గా చేయించారు.దాంతో మంత్రులు వంగలపూడి అనిత,నారా లోకేష్, నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్ధన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి,కందుల దుర్గేశ్, ఎన్ఎండి ఫరూఖ్, ప్రమాణం చేసారు.మంత్రులు పొంగూరు నారాయణ.కొలుసు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి,రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్‌లతో బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు.వీరంతా బుచ్చయ్య చౌదరి ఉన్న పోడియం వద్దకు వెళ్ళి ధన్యవాదాలు తెలిపారు.కొందరు ఆయనకు పాదాభివందనం చేసారు.అనంతరం కూటమి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారంతా సీఎం చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వద్దకు వెళ్ళి ధన్యవాదాలు తెలిపారు,కూటమి శాసనసభ్యులంతో చాలా హుషారుగా సభలో కన్పించారు.మాజీ సీఎం జగన్‌తో ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సాధారణ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.వైకాంగ్రెస్ సభ్యులంతా సభలో చివరి కుర్చీల్లో కూర్చున్నారు.తొలి రోజు 172 మంది అసెంబ్లీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు..రేపు వీరి ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత స్పీకరు ఎన్నిక జరుగుతుందన్నారు. ఇక ఈ శాసనసభలో తొలి రోజు 81 మంది శాసనసభ్యులుగా ఎన్నికై సభకు హాజరయ్యారు.

వీరిలో మంత్రులు పవన్ కల్యాణ్,నారా లోకేష్‌లు ఉన్నారు.

ఇక ఎంపీలుగా చేసి ఎంఎల్ఏలు ఎన్నికయిన వారిలో యలమంచిలి సత్యనారాయణ(సుజనా) చౌదరి. కోట్ల ప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.ఇక శుక్రవారం మధ్యాహం తరువాత సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసం పౌర్ణమిఘడియల్లో శనివారం రాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి తనకెంతో ఇష్టమైన గరుడునిపై విహరించారు. నిండుపౌర్ణమివేళ విశేషాభరణాలు ధరించిన మలయప్పస్వామి వాహనమండపం వద్ద గరుడునిపై వేంచేశారు. ఇక్కడ జీయంగార్లు, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో స్వామివారికి కర్పూర హారతులిచ్చారు. రాత్రి 7గంటలకు వాహన మండపం వద్దనుండి గరుడవాహనం ఆలయమాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులు పుకార్లు నమ్మొద్దు ప్రత్యేకదర్శనం, లడ్డూ ధరల్లో మార్పులేదు

**తిరుమల,జూన్ 22ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానం వెంకన్న దర్శనంలో అమలుచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ ధరలు, లడ్డూప్రసాదం ధర తగ్గించారంటూ వస్తున్న పుకార్లను భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి ధరలను సవరించిందని పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమని తేల్చింది. దేవుని దర్శనాల్లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్ ధర 200 రూపాయలుగా, 50 రూపాయలు లడ్డూ ధర 25రూపాయలు చేశారని, ప్రభుత్వం మార్పుచేసిందని వస్తున్న ప్రసారంలో వాస్తవం లేదన్నారు.



ఈ ధరలు టిటిడి సవరించిందని చేస్తున్న వార్తలు అవాస్తవమని టిటిడి పేర్కొంది. భక్తులు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

## తిరుమలలో హోంమంత్రి అనిత

**తిరుమల,జూన్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హోమ్‌శాఖామంత్రి వంగలపూడి అనిత శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో ఆమెకు గాయత్రినిలయం అతిధిగృహం వద్ద టిటిడి వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఓఎస్‌డి నాయక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు. హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా తిరుమలకు రావడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు విజయకుమార్, సత్యనారాయణ సాదర స్వాగతం పలికారు.



## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎన్విరాన్‌మెంట్ ఫారెస్టు కార్యదర్శి లీలానందన్, శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజు, తెలంగాణా ఎంఎల్ఎ రామ్మోహన్‌రెడ్డి, ఎంఎల్‌సి రగోతమ్మరెడ్డి తదితరులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతంలో మళ్లీ కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల,జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపు కావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టు మెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 30గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు



52వేలమంది భక్తులు మహాలఘు దర్శనం చేసుకున్నారు. భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు, పాలు, కాఫీ,టీ అందిస్తున్నారు.

## డిజిపి తిరుమలరావుని సత్కరించిన జర్నలిస్టు నాయకులు

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** సాహిత్యాభిమాని, కార్టూనిస్టు,ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీ శ్రీ ద్వారకా తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛానికి బదులుగా వినూత్నంగా 'మాట' పై ప్రసిద్ధ కవి చిన్ని నారాయణరావు రాసిన దీర్ఘకావ్యాన్ని, నవమల్లెతీగ తాజా సంచికను డీజీపీకి అందజేశారు. డీజీపీని కలిసిన వారిలో ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ ఫడరేషన్ నాయకులు సురేష్ బాబు కుర్రా, వై.డి.ఆనంద్ వున్నారు. ద్వారకా తిరుమలరావు గారి సారథ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు విలసిల్లుతాయని ఆశిద్దామని పాత్రికేయ సంఘ నాయకులు అన్నారు.

## కనెక్ట్ ఆంధ్రాకు సిఎస్ఆర్ కింద దేవీ సీఫుడ్స్ రూ.5 కోట్ల విరాళం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కనెక్ట్ ఆంధ్రాకు దేవీ సీఫుడ్స్ సంస్థ రూ.5 కోట్ల విరాళాన్ని అందించింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిమిత్తం ఈ మొత్తాన్ని అందించినట్లు తెలిపింది. రూ.5 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పోట్లు బ్రహ్మానందం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందించారు.

23-6pg4.qxd:23-6pg4.qxd 01/01/01 6:42 AM Page 1



మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు..మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు..” అంటూ అందెశ్రీ కలం నుంచి జాలువారిన పదాలు అక్షరసత్యాలుగా మారాయి. ప్రాణమున్నంత వరకు ఒక్కటిగా కలిసి బతుకుతానని అగ్ని సాక్షిగా ప్రమాణంచేసిన చేతులు చెడు సావా సాలకు దారితీస్తున్నాయి. రక్తం పంచుకొని ఒకే కడుపులో పుట్టిన అన్నదమ్ములు జీవితాంతం ఆప్యాయతలు పంచుకోవాల్సింది పోయి కత్తులు దూసుకుంటున్నారు. కోడలిపై అత్త, తండ్రిపై కొడుకు, అన్నపై తమ్ముడు, తమ్ముడిపై అన్నా ఇలా ఏ బంధం చూసినా ఏమున్నది గర్వకారణం అనే రీతిలో మానవ



సంబంధాలు మంటగలి సిపోతున్నాయి. చదువులు సంపాద పెరిగినా, మానవసంబంధాలు, నైతిక విలువలు సన్నగిల్లాయి. పోటీప్రపంచంలో ధనార్జనే ధ్యేయంగా కాలం సాగుతుంది. డబ్బు సంపాదనలో మనిషీ పరుగులు తీస్తున్నాడు. మానవుడు కనిపెట్టిన సృష్టి వికృత చేష్టలతో తిరిగి మానవుడినే శాసించే స్థాయికి చేరుకున్నది. మూడుదశాబ్దాల కిందట సమాజంలోనే విపరీతంగా మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అందుకు ప్రధానకారణం నగరీకరణ, పట్టణీకరణ. గ్రామాలనుంచి పట్టణాలకు తరలడం, ఆచారవ్యవహారాలు మారడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. మెల్లెమెల్లెగా మానవ సంబంధాలు కాస్తా ‘మనీ సంబంధాలు’గా మారుతూవస్తున్నాయి. వ్యక్తులు, సమూహాలు, కుటుంబాల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, సాన్ని

# మంటగలుస్తున్న మానవ సంబంధాలు

**నెలివెట్ల సతీష్ కుమార్ రెడ్డి**

మారుతున్న కాలంలో ప్రజల జీవన శైలిలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆర్థిక స్థితి మెరుగైన కొందరు విలాసవంతమైన జీవనానికి అలవాటు పడుతున్నారు. మానవ సంబంధాలు కరువై డబ్బు కోసం కృత్రిమ సంబంధాలు పెరిగిపోతున్నాయి. డబ్బు పెరగడంతో ఆలోచనలు, జీవనశైలి అన్ని పెరిగి చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. సమాజ కట్టుబాట్లను చెరిపి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒకే గ్రామంలో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సిన మనుషులు మానవత్వం మరిచి కడతేర్చుకునే దాకా వెళ్తున్నారు. రక్త సంబంధాలు సైతం మరిచి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. ఆస్తి కోసం కన్నతల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. వివాహేతర సంబంధాలకు ఆకర్షితులై కట్టుకున్న భర్తను, భార్యలను కిరాతకంగా హతమారుస్తున్నారు. కన్న కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఆమె సహకరించకపోవడంతో బండకేసి బాది హత్యచేసిన ఘటనలు వెలుగుచూశాయి. చిన్నచిన్న ఘర్షణలతో అన్నాదమ్ములు ఒకరిని మరొకరు హతమార్చుకుంటున్నారు. గత మూడు నాలుగు నెలలుగా జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే మానవత్వం, రక్తసంబంధాలు మంటకలుస్తున్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. నాగర్‌కర్నూల్ కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో పది రోజులుగా ఓ చెంచు మహిళను గదిలో నిర్బంధించి పాశవికంగా దాడి, చిత్రహింసలకు గురి చేసిన ఘటన సంచలనం రేపింది. గ్రామానికి చెందిన బండి వెంకటేష్, బండి శివలు ఈ దారుణానికి పాల్పడ్డారు. గత కొన్నేళ్లుగా చెంచు మహిళ వ్యవసాయ భూమిని సైతం కౌలు పేరుతో అనుభవిస్తూ భార్యా భర్తలను వెట్టిచాకిరి చేయించుకుంటూ సదరు మహిళపై దాడికి పాల్పడడం జరిగింది. కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఈశ్వరమ్మ పని చేయడం లేదని భావించిన వెంకటేష్, శివలు ఈశ్వరమ్మ కోసం గాలించారు. ఆమె వేరే గ్రామంలో ఉండటంతో ఆమెను తీసుకువచ్చి ఇంట్లో బంధించి కర్రతో వాతలు పెట్టి, మర్మావయవాలపై కారం చల్లి దాడి చేశారు. భర్తకు తెలియకుండా భార్యను చిత్రహింసలకు గురి చేసిన ఈ సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. పలువురు ప్రజా సంఘాలు, అధికారులు, బాధిత మహిళను నిందితుల చెర నుంచి విడిపించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నిపోర్లలో దళితకాల



నీకి చెందిన పెద్ద సవారప్ప, అతని కుమారుడు సంజీవ్ (28), సోదరుడు చిన్న సవారప్ప మరదలు కవిత వారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లారు. వీరిపై దాయాదులు ఆశప్ప, చిన్నవెంకటప్ప, ఆటో సంజీవ్, శ్రీను, కిష్టప్ప, నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్ల కర్రలతో దాడికి తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన సంజీవ్‌ను దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అయితే గత కొన్నేండ్లుగా ఉన్న పొలం వివాదాలే గొడవకు దారి తీయగా ప్రాణం పోయింది. ఆరేండ్ల చిన్నారిపై కామాంధుడు అకృత్యానికి పాల్పడ్డాడు. అభం శుభం తెలియని ఆరేండ్ల చిన్నారిపై ఓ వ్యక్తి పైశాచికంగా అత్యాచారం చేసి ఆపై హతమార్చిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని కాట్నపల్లిలో చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్‌కు చెందిన బలరాం కాట్నపల్లిలో కూలీ చేస్తూ నివసిస్తున్నాడు. అదే గ్రామంలో ఆసిఫాబాద్ జిల్లా దాయిగాం జిల్లాకు చెందిన మహేష్ దంపతులకు ఆరేండ్ల చిన్నారి ఉంది. బలరాం కండ్లు ఆ పాపపై పడడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి పాప విషయం చెబుతుందని భయపడి గొంతునులిమి హత్యచేశాడు. భర్త చనిపోవడం



తో ఆస్తి తగాదాలు తెగే దాకా పోస్టుమార్టం చేయకుండా భార్య అడ్డుకున్న ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పంతంగి ప్రాంతంలో చోటుచేసుకున్నది. పంతంగి గ్రామానికి చెందిన హనుమంత్‌రెడ్డికి 7ఎకరాల 24గుంటల భూమి ఉన్నది. దీనిపై అతని సోదరుడితో భూవివాదాలు ఉన్నాయి. మరోవైపు తండ్రి ఆస్తిలో వాటా కావాలని తోబుట్టువులు కోర్టుకెక్కారు. ఈక్రమంలో హనుమంత్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త చావుకు తన ఆడపడుచులు మరిదే కారణమని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టులో ఉన్నభూవివాదం కేసు తెగతెంపులు చేసుకుంటేనే భర్త అంత్యక్రియలు జరపాలంటూ ఆడపడుచులకు భార్య షరతు విధించింది. దీంతో ఇక చేసేదేమి లేక మూడు రోజులు తన భర్త శవాన్ని పోస్టుమార్టం చేయకుండా మార్చురీలోనే ఉంచడం గమనార్హం. మరో ఘటనలో తల్లి కొన ఊపిరితో ఉండగానే బిడ్డలు ఆస్తి పంచాయతీ పెట్టిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కందులవారి గూడెంలో చోటుచేసుకున్నది. పురిటి నొప్పులు భరించి ఐదుగురికి జన్మనిచ్చిన తల్లికి తలకొరివి పెట్టడానికి సొంత కొడుకుకు రూ.2లక్షలు ఇస్తేగానీ తన కట్టె కాలలేదు. అమ్మ బతికుండగానే ఆస్తి పంచాయతీ పెట్టడంతో గుండెపగిలింది.గ్రామానికి చెంది న వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమా రులు, ముగ్గురు కూతుళ్లు. భర్తతోపాటు కుమార్తెచనిపోగా తాను చిన్న కూతురు ఇంట్లో ఉంటున్నది. ఈక్రమంలో లక్ష్మమ్మ అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరగా గత నెల17న ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అంబులెన్స్‌లో ఇంటికి తీసుకొచ్చారు. తల్లిని తన ఇంటికి తీసుకెళ్తానని కుమారుడు అనడంతో పంచాయతీ మొదలైంది. ఈతంతు జరుగుతుండగానే తల్లి కన్నుమూసింది. ఇదిలా ఉండగా నగదు బంగారం పంపకాలు చేసుకోగా తానుఅంత్య క్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే అంత్యక్రియలు చేస్తానని చెప్పడంతో గ్రామపెద్దలు రూ. 2లక్షలు ఒప్పించారు. ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రేమించి యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే కొంత కాలానికి మహిళ మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తను అడ్డుతొలగించు కోవాలని ప్రియుడి సహకారంతో కొట్టి హతమార్చింది. ఎవరో దుండగులు తన భర్తను హతమార్చారని పోలీసులకుచెప్పింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడి హత్య ఆదిలాబాద్‌లో సంచలనం రేపింది. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. భార్యను. ప్రియుడిని అరెస్ట్ చేసి జైలుకు పం పారు. మెదక్ జిల్లాలో మరోమహిళ మైనర్ బాలుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతనిని వదిలి ఉండలేక చివరకు అతనితో చెన్నయ్‌కు పారిపోయింది. పారిపోయే ముందు బాలుడి ఇంట్లోనుంచి బంగారం, నగదు తీసుకురావాలని వత్తిడి చేసి ఆ డబ్బుతో చెన్నయ్‌లో ఇద్దరూ కలిసిజల్సాలు చేశారు. డబ్బు మొత్తం ఖర్చు పెట్టిన తరువాత బాలుడిని సిద్ధిపేటలో వదిలి తనఇంటికి వెళ్లిపోయింది. బాలుడు ఇచ్చిన సమాచారం తో సదరు మహిళను అరెస్ట్ చేసి ఫోక్సో కేసు పెట్టారు.

---

**రాష్ట్రం** — కేరళ

రాహుల్ గాంధీ రాయ్‌బరేలిని ఎంచుకొని వయనాడ్‌ను వదలి వేయడంతో కాంగ్రెస్ ఒక కొత్త వ్యూహాన్ని రూపొందించుకొన్నదనే విషయం స్పష్టమవుతోంది. ఎన్నికలకు ముందు ఈరెండు నియోజకవర్గాలు ఎంత చర్చనీయాంశమయ్యాయో, తర్వాత కూడా అంతే చర్చనీయాంశమవుతున్నాయి. అందుకు కారణం రెండు నియోజకవర్గాలు కూడా కాంగ్రెస్ కంచుకోటలుగా మారడం. కచ్చితంగా గెలుపొందే అవకాశంగల అభ్యర్థిగా రాహుల్‌కు నిజానికి రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయవలసిన అవసరంలేదు. కానీ ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ సెగ్మెంట్లు అమేధి, రాయ్‌బరేలిలో కాంగ్రెస్ పట్టు సడలడంతో 2019 ఎన్నికల నుంచి దక్షిణాదిలోని కేరళలో గల వయనాడ్‌ను కూడా రాహుల్ ఎంచుకొని విజయం సాధిస్తున్నారు. వరుసగా 2014, 19 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయాలను చవిచూసి కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోలేకపోయింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆ ఓటమి నుంచి బయటపడి కొంత మేరకు గట్టెక్కిందనే చెప్పాలి. కనీసం 250 సీట్లు ఆశించిన ఆ పార్టీ 99 సీట్లకే పరిమితం కావడం గుడ్డిలో మెల్ల అని చెప్పవచ్చు. అయితే గత ఎన్నికలతో పోల్చితే ఇది గణనీయమైన అభివృద్ధే అనిచెప్పాలి. రాహుల్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటూనే పార్టీని ఎలాగైనా మెజారిటీ మార్కును తీసుకురావడానికి ఎనలేని కృషి చేశారు. కాంగ్రెస్ సీట్ల సంఖ్య చాలా పెంచుకున్నా, స్పష్టమైన విజయాన్ని మాత్రం సాధించలేకపోయింది. పోటీ చేసిన రెండు నియోజకవర్గాలలో రాహుల్ భారీ మెజారిటీనే సాధించగలిగారు. వయనాడ్‌లో తన ప్రత్యర్థి అయిన సిపిఐనేత అన్నీరాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీ సాధించగా, రాయ్‌బరేలి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 3.89 లక్షల ఓట్ల మెజారిటీని సాధించారు. ఇది కాంగ్రెస్‌కు కొంత ఊరట కలిగించినా, మొత్తం సీట్ల విషయంలో అల్లంత దూరంలోనే ఉండిపోయింది. సాధారణ ఎన్నికల్లో రాహుల్‌తోపాటు ప్రియాంక కూడా పోటీ చేస్తే పార్టీకి ఎక్కువ ప్రయోజనం ఉంటుందని కూడా భావించారు. పార్టీకి గట్టి పట్టున్న అమేధి, రాయ్‌బరేలిలో రాహుల్ ఒక చోట పోటీ చేస్తే, ప్రియాంక మరొక చోట పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అమేధ నుంచి పోటీకి

# ‘దక్షిణ’ ద్వారం!

**ఎ.వి.వి ప్రసాద్**

కిశోరీలాల్ శర్మను ఎంపిక చేయడంతో రాహుల్ రాయ్‌బరేలి నుంచి కూడా పోటీ చేస్తారని ముందు నుంచే వినిపించడంతో ప్రియాంక ఈసారికి ఇక పోటీ చేయకపోవచ్చని తేలిపోయింది. అయితే రాహుల్ గత సోమవారం (17,జూన్) రాయ్‌బరేలిలో కొనసాగుతానని ప్రకటిస్తూ వయనాడ్ నుంచి సోదరి ప్రియాంకగాంధీ పోటీ చేస్తారని ప్రకటించడంతో దక్షిణాదిలో కూడా కాంగ్రెస్ తన పట్టును కొనసాగించాలని నిర్ణయించినట్లు స్పష్టమవుతుంది. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ప్రియాంక ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడం కూడా ఇదే మొదటిసారి కావడంతో ఆమె గెలుపుపై అప్పుడే అంచనాలు కూడా మొదలయ్యాయి. రాహుల్ ఈ నియోజకవర్గం నుంచి మూడు లక్షలుపైగా ఓట్లతో విజయం సాధించడంతో ప్రియాంక కూడా అంతభారీ



ప్రియాంక గాంధీ

మెజారిటీయే సాధించవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా ఆమె పార్లమెంటులోకి అడుగుపెడతారు. ఆమె ఎన్నికల్లో గెలిస్తే ముగ్గురు గాంధీలు (సోనియా, రాహుల్, ప్రియాంక) ఒకేసారి పార్లమెంటులో ఉన్నట్లువుతుంది కూడా. వయనాడ్‌లో రాహుల్‌ను 2019,24 ఎన్నికల రెండింటిలోను మంచి రేటింగే లభించింది. అయితే ఫలితాలు వెలువడిన 14 రోజులలోగా రెండోస్థానాన్ని వదులుకోవాల్సిన అవసరం ఉండడంతో ఆయన అందుకు వయనాడ్‌నే ఎంచుకొన్నారని అంటున్నారు. ప్రియాంక ప్రత్యక్ష ఎన్నికలలో ఇప్పటిదాకా పోటీ చేయకపోయినా, 2019,24 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొన్ని సీట్లయినా లభించాయంటే అందుకు రాహుల్ ఎంత కీలక పాత్ర పోషించారో, ప్రియాంక కూడా అంతే బాధ్యత వహించారు. 2019 నుంచే ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టినా, అప్పట్లో ప్రత్యక్ష బరిలోకి దిగలేదు. ఈసారి అమేధి లేదా రాయ్‌బరేలి, ఆ రెండు కాదనుకుంటే ప్రధాని మోడీ నియోజకవర్గమైన వారణాసి నుంచి గాని ప్రియాంక పోటీ చేస్తారని అనుకున్నారు. అయితే ఆమె చివరి క్షణాల్లో పోటీ చేయాలనే ఆలోచన నుంచి తప్పుకొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించినా లోక్‌సభలో ప్రతిపక్ష నేత పదవిని స్వీకరించడానికి రాహుల్ సుముఖంగా లేకపోవడంతో ప్రియాంకఎన్నికై వచ్చిన తర్వాత ఆ పదవి ఆమె తీసుకొంటారని కూడా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు కుమారి షెల్జా, గౌరవ్ గొగొయ్, మనీష్ తివారిలో ఒకరికి ఆ బాధ్యతలు దక్కవచ్చని ఒకదశలో భావించారు. ఈ పదవిలో ఉండే వ్యక్తికి కేంద్ర కేబినెట్ హోదాతోపాటు ప్రతిపక్షాలను సమన్వయం పరచగల అవకాశం కూడా లభిస్తుంది. ఇందిరాగాంధీ పోలికలు ప్రియాంకలో ఎక్కువగా కనిపిస్తుండడంతో ఎన్నికలలో కొన్నిమార్కులు అదనంగా పొందడానికి ప్రియాంక ఉపయోగపడగలరని భావిస్తున్నారు. ప్రియాంక వయనాడ్ నుంచి పోటీ చేస్తే ఆ సీటు కచ్చితంగా కాంగ్రెస్‌కే తిరిగి లభిస్తుందనీ, మరో అభ్యర్థి అయితే విజయావకాశాలు కరిగిపోతాయని కూడా భావిస్తున్నారు. వయనాడ్‌కు ప్రియాంక కూడా చిరపరిచితురాలే. 2019,24 ఎన్నికల్లో సోదరునికి ప్రచారం కోసం ఆమె వయనాడ్‌లో పలుమార్లు పర్యటించారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయినప్పుడు వయనాడ్‌లో ‘సత్యమేవ జయతే’ అనే భారీప్రదర్శన జరపగా, దానిలోకూడా ప్రియాంక పాల్గొన్నారు. ఇలా అవకాశం దొరికినప్పుడల్లా వయనాడు ప్రజలకు కూడా ఆమె దగ్గరవుతూ వచ్చారు గనుక ఉప ఎన్నికలో తేలికగానే విజయం సాధించే అవకాశాలున్నాయి. ఇటీవలి సాధారణ ఎన్నికల్లో హర్యానా, యుపి, రాజస్థాన్, మహారాష్ట్ర, జార్ఖండ్, పంజాబ్‌లో కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య పెరిగింది. ఆమె వయనాడ్ నుంచి ఎన్నికైతే దక్షిణాదిలో కాంగ్రెస్ మరింత బలపడే సూచనలు న్యాయనికూడా పరిశీలకులు భావిస్తున్నారు. దక్షిణాదిలో సీట్లు బాగాపెరిగితే 2029ఎన్నికలు కాంగ్రెస్ మెడలో దండవేసే అవకాశం లభిస్తుంది.

---

**దేశం** — ఇరాన్

ఆసియా ఖండంలోని ఆరో అతిపెద్ద దేశంగాను, పశ్చిమాసియాలో రెండో అతి పెద్ద దేశంగా కొనసాగుతున్న ఇరాన్‌లో ఈనెల 28వ తేదీ జరిగే అధ్యక్ష ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ అధ్యక్ష అభ్యర్థిని నిర్ణయించడం కూడా అంతా ఇరాన్ మతపెద్ద నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఈనెల28వ తేదీ జరిగే అధ్యక్ష ఎన్నికలు ప్రధానంగా ఆరుగురు అభ్యర్థులతోనే పోటీఎక్కువ జరిగేలాఉంది. అమెరికా ఆంక్షలు, గల్ఫ్‌దేశాలతో సత్సంబంధాలు, పొరుగుననే ఉన్న ఇజ్రాయిల్‌తో వైరం వంటి అంశాలతోపాటు ఆర్థికవృద్ధి, వాణిజ్యబంధాలు, దౌత్యవిధానాలు కీలకంగా అనుభవజ్ఞులైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఇప్పుడు ఇరాన్ ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. యుద్ధ ఛాయలంటేనే భయపడుతున్న ఇరాన్‌ప్రజలు నిన్నమొన్నటివరకూ బురఖా ఆంక్షలతో సతమతమైంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న దశలో అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్‌ప్రమాదంలో మృతిచెందడంతో ఇరాన్‌కు అధ్యక్ష ఎన్నిక అనివార్యమైంది. అధ్యక్ష ఎన్నికలకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో ఇరాన్‌ప్రజలు ఈ ఎన్నికపై ఎవరి ప్రాధాన్యతలు వారికున్నట్లు చెపుతున్నారు. ఎవరైతే ఆర్థిక సవాళ్లను అధిగమించే ప్రణాళికలతో వస్తారో, హిజబ్ పై కఠిన చట్టాల అమలును తొలగించే నేతలకు ఇరాన్ ప్రజలు, మహిళలు పట్టం కడతారన్న అంచనాలున్నాయి. మొత్తం ఆరుగురు అభ్యర్థులుంటే వారిలో ఐదుగురు కన్సర్వేటివ్‌లే ఉన్నారు. ఒకే ఒక్కరు సంస్కరణలవాదిగా పోటీలో నిలిచారు. ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా అమలవుతున్న ఆంక్షలు, మహిళలు విధిగా హిజబ్ ధరించాల్సిందేనన్న కఠినచట్టాలు అమలవుతున్న దేశం ఇప్పుడు అధ్యక్షుడి ఎన్నికలో ఓటర్ల మనోభావాలు కీలకంగా మారుతున్నాయి. పోటీలో ఉన్న ఆరుగురు నాయకులు ప్రసంగాలు తీపిగా ఉన్నాయని వాటిని అమలుచేయడం కల్ల అని బాహాటంగానే విమర్శలు ఎదుర్కొంటున్న అభ్యర్థులు ఎన్నికల్లో ఎలా నెగ్గుకొస్తారన్నదే అంతుబట్టకుండా ఉంది. 8.9 కోట్లజనాభా ఉన్న దేశంలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా క్షీణించింది. భవిష్యత్తులో మెరుగుపడుతుందన్న ఆశలు కూడా ప్రజల్లో సన్నగిల్లాయి.

# అధ్యక్ష ఎన్నికల్లో ‘సంస్కరణ’లనినాదం

**గన్ని మోహన్**

ఈపరిస్థితిలో మార్పులు తీసుకువచ్చే సత్తా ఈ కొత్తనాయకులకు ఉంటుందా అన్న సందేహాలు కూడా ప్రజలను చుట్టుముడుతున్నాయి. ఇరాన్ మతపెద్ద ఖొమైనీ నిర్దేశించిన గార్డియన్ మండలి ఆరుగురు అభ్యర్థులను క్రోడీకరించింది. పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘేర్ ఘాలిబాఫ్, సయీద్ జలీలీ, ఏకైక సంస్కరణలవాది మసౌద్ పెజెష్కియాన్‌లు వీరిలో కీలకంగా నిలిచారు. దేశానికి అవసరమైన ఆర్థికప్రణాళికలతో ముందుకు వచ్చే వారికే ఓటువేయాలని ఇరాన్‌ప్రజలు విశ్వసిస్తున్న తరుణంలో పెజెష్కియాన్ పేరు ఎక్కువగా రేసులో ఉంది. 2021లో జరిగిన ఎన్నికల్లో రైసీ అధికారం చేపట్టారు. ఓటర్లు కేవలం 49శాతంమాత్రమే పాల్గొన్నారు. 1979 ఇస్లామిక్ విప్లవంతర్వాత అతితక్కువ ఓటింగ్ సగటు నమోదైంది. దేశ పరిస్థితులతోపాటు గాజాయుద్ధం కూడా ఎన్నికలపై ప్రభావం చూపిస్తుంది. పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఇరాన్ అణువిధానాలపై దౌత్యపరమైన సవాళ్లు కూడా ఈ ఎన్నికల్లో ప్రతిబింబించనున్నాయి. అత్యంత వివాదంగా మారిన హిజబ్ ధారణ చట్టం తొలగిస్తేనే మహిళల ఓటుబ్యాంకు వారికి పడుతుందన్నది నిర్వివాదాంశం. 2022లో మహసా అమిని హిజబ్ వివాదాల్లోనే మరణించింది. అప్పటినుంచి దేశంలో వెల్లువెత్తిన నిరసనను ఇరాన్ కఠినంగా అణిచివేసినా లోలోపల మహిళల్లో విద్వేషం రగులుతూనే ఉంది. ఇక ఎన్నికల్లో ఎంతమంది పోటీచేసినా ఇరాన్ మతపెద్ద ఖొమైనీ దృష్టి ఎవరిపైఉందనేది సస్పెన్స్‌గా ఉంది. సుదీర్ఘకాలం ఎంపిగాను, ఆరోగ్యమంత్రిగాను పనిచేసిన పెజెష్కియాన్‌పేరు ఎక్కువ



మసూద్ పెజెష్కియాన్


వినిపిస్తోంది. హృద్రోగ సర్జన్ కూడా అయిన పెజెష్కియాన్ ఆరోగ్యమంత్రిగా సేవలందించారు. ఇరాన్‌లో సంస్కరణలు అనివార్యమని గట్టిగా వాదిస్తున్న నాయకుడు. చరిష్మా, పరపతి, ఫాలోయింగ్ వంటివి లేని పెజెష్కియాన్ కార్యాచరణ ఇప్పుడు ఇరాన్ ప్రజలకు చేరువగా ఉన్నట్లు పరిశీలకుల అంచనా. పెజెష్కియాన్‌తోపాటే అమిర్ హోస్సేన్ ఘజీజాదేహ్ హాషెమి, టెహ్రాన్ మేయర్ అలిరెజా జకాని మహ్మద్ బాఘేర్ గాలిబాఫ్ వంటి వారున్నారు. ఇక యుద్ధవీరుడుగా ఉన్న కన్సర్వేటివ్ కేటగిరీలో మరోనేత సయీద్ జలీలీ కూడా తెరపైకి వచ్చారు. ఆయనతోపాటు ముస్తఫా పోర్‌మహ్మదీ కూడా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇరాన్ సైనిక విభాగం ఐఆర్‌జిసితో సన్నిహిత సంబంధాలున్నాయి. అణిచివేత కార్యాచరణకు సూచనలు సలహాలిచ్చే ప్రముఖునిగా వెలుగొందారు. ఇక స్పీకర్‌గా కూడా పనిచేసిన సీనియర్ కన్సర్వేటివ్ నాయకుడు ఘాలిబాఫ్ కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉండటంతో వీరందరిలోను కన్సర్వేటివ్‌లు అందరికంటే సంస్కరణల వాదులకే ఇరాన్ ప్రజలు ఇప్పుడు పట్టం కట్టేయోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆకోవలోకి వస్తే ఇప్పుడు హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు నాణ్యమైన చికిత్స చేయగలరన్న నమ్మకం వ్యక్తం అవుతోంది. అందువల్లనే ఇప్పుడు అధ్యక్షరేసులో పెజెష్కియాన్‌పేరు మారుమోగుతోంది. ఆరుగురిలోను మెజార్టీ నేతలు కన్సర్వేటివ్‌లే. ఏకైక సంస్కరణల వాదిగా పెజెష్కియాన్ తెరపైకి వచ్చారు. ఇరాన్ మతపెద్ద ఆయ్‌తుల్లా ఖొమైనీకి చేరువ కాగలడా, తన సంస్కరణలతో ఇరాన్ ఆర్థికవ్యవస్థను గాడిలోకి తీసుకురాగలరా అన్నదే ఇప్పుడు ఇరాన్‌ప్రజల్లో సర్వత్రా నలుగుతున్న చర్చ. మెజార్టీ జనాభా మాత్రం ఇరాన్‌లో సంస్కరణలు కోరుతున్నారు. హిజాబ్ ఆంక్షలు ఎత్తివేయగలిగే నాయకుడినే ఎన్నుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ఆ కోవలోకి వస్తే మసూద్ పెజెష్కియాన్ ఇరాన్ అధ్యక్ష రేసులో అగ్రభాగంలో

---

# వన్నె తరుగుతున్న తెలుగు వెలుగులు

**కోట దామోదర్**

విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని, అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా, బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు. నేటికీ మహాత్ముడి మనోవ్యధను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో ఆలోచించాల్సిన విషయమే. భారత రాజ్యాంగం (ఆర్టికల్ 350ఎ), కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు. యునెస్కోతోపాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నతస్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలుచేస్తోంది. భారతప్రభుత్వం 2010లో ప్రాథమిక స్థాయినుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించినప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, మనదేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. భాష ఒక దేశ నాగరికత, సంస్కృతి, ప్రజాజీవితాన్ని ప్రతిబింబిస్తుంది. భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా భావాలు ఏకీకృతం చేయడానికి, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది, ఎక్కువగా మాట్లాడేది, భావోద్వేగ లేదా హృదయానుగత సంబంధం కలిగినదీ ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష. చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి. విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్యపాత్రపోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి. మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం, నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి. వ్యక్తిత్వ వికాసం, కళాపోషణ, సాహిత్య అభినయం, సృజనాత్మకత, తీర్పుమొదలైన వాటిలో మాతృభాషప్రధాన పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో చదువుకోవడం వల్ల ప్రతిపాఠాన్ని కంఠస్తం చేయకుండా సులభంగా అర్థం చేసుకోవచ్చు. అర్థం చేసుకున్న పాఠం మరచిపోలేం. అంతేకాదు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. అవగాహన భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలుకల్పిస్తుంది. విద్యార్థి మాతృభాషలో జ్ఞానాన్ని పెంపొందించుకుని స్వీయరచనకు సిద్ధమ వుతాడు. మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది. ఇంగ్లీషు మీడియంలో అదే చదివే పిల్లలు పాఠంపై పట్టుసాధించలేరు. ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని, మాతృభాషా మాధ్యమంలో చదివిన వారిని పరిశీ లించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై ఎక్కువ అవగాహన ఉంటుంది. ఇప్పటివర కు ఏ పార్టీ అయినా ప్రాథమికవిద్యను ఇంగ్లీషు మీడియా నికి మార్చుతామని, తెలుగుని ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది. అంతే తప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో ఉంచి ఇంగ్లీషుని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్కపార్టీ కూడా ఇంత వరకు హామీ ఇవ్వలేదు. తెలుగు మాధ్యమంలో చదువుకు, ఉపాధికి ఏపార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్లనుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంగా మార్చారు. దీంతోపాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలున్నాయి. ఇకనుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుందనటంలో సందేహంలేదు.




ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్యమంపై మక్కువ చూపుతున్నారనే ఒక్క కారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు మాతృభాషపై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పేపాఠంలోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండాపోయింది. ఒకానొక సందర్భంలోమహాత్మా గాంధీ మాతృభాషలో విద్య ఉంటే స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట. ఇది మాత్రం అక్షరసత్యమే. భాషా చాతుర్యం ఉంటేఏదైనా సంక్లిష్టమైన విషయాన్ని సులభంగా పరిష్కరించగలం. ప్రతిదాన్ని క్షణాల్లో వివరించగలం. ఊహాత్మక ఆలోచనకు, ఊహాత్మకశక్తికి, సృజనాత్మకతకు మూలం మాతృభాష. మాతృభాషను విస్మరించి పరభాషకు పట్టం ఎందుకు కడుతున్నారంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పరభాషలోనే దొరుకుతున్నాయి కాబట్టి. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. మాతృభాషలో ప్రాథమిక విద్య లేనందున విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యం కోల్పోతున్నారు. ఆంగ్ల మాధ్యమం వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాకుండా ఆంగ్ల మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగు మాట్లాడితే అందులో చాలావరకు తప్పులుంటున్నాయి. అంటే వారు కనీసం మాట్లాడటానికి కూడా విముఖత చూపుతున్నారు. రాబోవు రోజుల్లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. ఆంగ్ల మాధ్యమానికి ఉన్నంతగా ప్రోత్సాహకాలు తెలుగు మాధ్యమానికి లేకపోవడంతో ప్రజలు కూడా తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని మార్పు కోరుకుంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృభాషకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. అక్కడి విద్యావిధానం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంది. కాబట్టి వారు ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా విద్యావ్యవస్థలో అనేక మార్పులు చేస్తున్నారు. జపాన్‌లో విద్యార్థులకుపాఠాలే కాకుండా ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? కొన్ని విషయాల్లో కఠినంగా ఉండటం ఎలా? స్వీయ నియంత్రణ ఎలా ఉండాలి? ఈ సబ్జెక్టులను ప్రాథమిక మాధ్యమంలోనే విద్యార్థులకు బోధిస్తారు. పది సంవత్సరాల వరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా చిన్నచిన్న పరీక్షలతోనే విద్యార్థులకు బోధిస్తున్నారు. పరిశుభ్రత ప్రతిఒక్కరి నైతిక బాధ్యతగా భావించి ప్రాథమిక దశనుంచే విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కాకుండా వారితోపాటు పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో వారికి ఉపయోగపడే జపనీస్ కాలిగ్రఫీ, సాహిత్యం కూడా నేర్పిస్తారు. ఆరేళ్లలోపు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలకు పంపాలి. ఇక్కడ పాఠశాలలు వారానికి నాలుగున్నరోజులు మాత్రమే పనిచేస్తాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ప్రతిభతక్కువగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. మనదేశంలో 10వ తరగతి పరీక్ష లాగా ఇక్కడ కూడా బ్యాకలారియాట్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఈపరీక్షలో ఉత్తీర్ణులైతేనే సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తయినట్లు, బ్యాకలారియాల్ అనేది యుఎస్ స్కూల్ డిప్లొమాకి సమానం. తెలంగాణలో ప్రభుత్వ బడులు మూసివేయడం బాధాకరమైన విషయం. అందుకు కారణం బడుల్లో పిల్లలు లేకపోవడం వల్లే మూసివేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలో టీచర్స్ కొరత వల్లే పిల్లలను పంపలేకపోతున్నామని చెబుతున్నారు. కానీ ఆయా ప్రభుత్వబడుల్లో పిల్లలు చేరకపోవడానికి, తల్లిదండ్రులు చేర్పించకపోవడానికి గల అసలు కారణాలను తెలుసుకోవడానికి అధికారికంగా, శాస్త్రీయంగా ఒక్కప్రయత్నం కూడా జరగలేదు. కేవలం ఉపాధ్యాయులనే నిందిస్తున్నారనే విషప్రచారం జోరుగా సాగుతోంది. పిల్లలను తెలుగు మీడియం చదివిస్తే రాబోవు రోజుల్లో సరైన ఉద్యోగ అవకాశాలు ఉండవేమో అనేఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియంచదువు కొరకు ఊరి బడిని వదిలి, కిక్కిరిసిన బస్సుల్లో తమ పిల్లలను దూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ బడులకు పంపుతున్నారు. కాగా సర్కారు బడుల్లో ముఖ్యంగా ప్రైమరీ స్థాయిలో ఒకటి లేదా రెండు గదుల్లో అన్ని తరగతులు ఒకరు లేదా ఇద్దరు టీచర్లు నిర్వహించాల్సి రావడం మరొక ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా ఉపాధ్యాయుల కొరత నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు

june23MN 5 PG -GNT.qxd:june23MN 5 PG -GNT.qxd 01/01/01 7:40 AM Page 1



# గుంటూరు వార్త

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

## మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర,జూన్ 22 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం..గ్రామాభివృద్ధే లక్ష్యమని ఏపి ఆహార పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలంలోని అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసి జిల్లాలో ప్రధమస్థానంలో నిలపాలన్నారు.వైద్యసిబ్బంది గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా దృష్టి పెట్టాలన్నారు.జూలై 1 వ



తేదీన పెన్షన్ పెంచి అర్హులకు అందిస్తామన్నారు.మండలం అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖలకు తాను నిధులు తీసుకు వస్తానని హామీఇచ్చారు.పంట కాల్వల విషయంలో రైతులను ఎటువంటి పిర్యాదులు రాకుండా అధికారులు చూడాలన్నారు.గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజా సమస్యలను 14 రోజుల లోపుల పరిష్కరించాలన్నారు.రైతులకు విత్తనాలు,ఎరువులు సకాలంలో అందించాలన్నారు.తొలుత మనోహర్ మండల పరిషత్ కార్యాలయంకు రాగానే అధికారులు ఘనంగా సత్కరించారు.తదనంతరం జనసేన నాయకుడు భీమవరపు వేణుగోపాలరెడ్డి వికలాంగుల సహాయార్థం అందించిన రూ.25 వేల చెక్కును మనోహర్‌కు అందించారు.ముందుగా మంత్రి నాదెండ్ల మనోహర్ మండల పర్యటనను పురస్కరించుకుని నందివెలుగు నుండి కొల్లిపర వరకు దారిపొడవునా ప్రజలు హారతులు,గజమాలలతో ఘనంగా సత్కరించారు.దావులూరు అడ్డరోడ్డులో జనసేన నాయకుడు అడపా నారాయణరెడ్డి ఆద్వర్యంలో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మనోహర్ చేత ప్రత్యేక పూజలు చేయించారు.మరోక నాయకుడు కట్టా శ్రీహరి ఆద్వర్యంలో జనసేన నాయకులు భారీ గజమాలను మనోహర్‌కు వేసి తమ అభిమాన్ని చాటుకున్నారు.మండల టీడీపీ,జనసేన,బీజెపీ నాయకులు మనోహర్‌ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాలలో తహాశీల్ధార్ శ్రీనివాసులు,ఎంపిడిఓ విష్ణుప్రసాద్,సంభంధిత శాఖాధికారులతో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,జనసేన మండల అద్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు,టీడీపీ,జనసేన బీజెపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,అవుతు సంజీవరెడ్డి,షేక్ మస్తాన్,నక్కా సంసోను,దాసరి నర్సయ్యలు నాదెండ్ల మనోహర్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వినుకొండ ఎమ్మెల్యేగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన జీవి

వినుకొండ,జూన్22,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర 16వ శాసనసభ సమావేశాల రెండో రోజు ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆయనతో ప్రమాణం చేయించారు. వినుకొండ నుంచి మూడోసారి గెలుపొంది



అసెంబ్లీలో అడుగుపెట్టిన ఏకైక వ్యక్తిగా జీ.వీ రికార్డు సృష్టించారు. 2009, 2014 ఎన్నికల్లో భారీ మెజార్టీతో వినుకొండ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన జీ.వీ 2019లో ఓటమి చెందారు. 2024లో వైకాపా ప్రత్యేర్థి బొల్లా బ్రహ్మనాయుడుపై 30వేల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి బదులు తీర్చుకున్నారు. ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామం వ్యవసాయ కుటుంబంలో జన్మించిన జీ.వీ బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రజాప్రతినిధిగా పని చేసే అద్భుత అవకాశం తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన వినుకొండ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని చెప్పారు.

# జీవితాంతం రుణపడి ఉంటా

## -ప్రజలు ప్రసాదించిన వరం.. వారి నమ్మకాన్ని వమ్ము చేయను

## -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

రెంటచింతల జూన్ 22 ప్రభాతవార్తః ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో నాపై నమ్మకముంచి కనీవినీ ఎరుగని రీతిలో భారీ మెజార్టీతో ప్రజలు పట్టం గట్టారని, ఎమ్మెల్యే పదవి వారు ప్రసాదించిన వరమని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి చెప్పారు. శనివారం రెంటచింతలకు చెందిన పలువురు టీడీపీ నేతలు గుంటూరు వెళ్లి ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భగా బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ మాచర్ల చరిత్ర తిరగరాసేలా రికార్డు మెజార్టీ సాధించడానికి సహకరించిన నేతలందరినీ అభినందించారు. ఇన్ని సంవత్సరాలు తాను పడిన కష్టానికి ఫలితం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే మాచర్ల నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాగు, సాగునీరు ప్రాజెక్టలను పూర్తి చేసి వీలైనన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ కూడా సమన్యాయం అందిస్తానని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ పార్టీ నేతలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి మాచర్ల అభివృద్ధే ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని నేతలకు సూచించారు. ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డిని కలిసిన వారిలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, మొండెద్దు శౌర్రెడ్డి, రాయపరెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



గుంటూరు కల్చరల్,జూన్ 22,ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంకేఆర్ అయ్యప్పస్వామి ఫౌండేషన్,ఆలయ కమిటీ చైర్మన్‌మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 22నుంచి జూన్ 26వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.శనివారం ఉదయం గోపూజ,కలశ ఆరాధన,గణపతి పూజ,అభిషేకం,ఆలయ పూజారులు కె.శివకుమార్ శర్మ,కే.చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సాయంత్రం శ్రీ గణపతి హోమం,ధ్వజారోహణం అగ్ని ప్రతిష్టాపన నిర్వహించారు.భక్తులు విశేషంగా పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# గుంటూరు జిల్లా కలెక్టర్‌గా నాగలక్ష్మి

అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి నియమితులయ్యారు. రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం గుంటూరు జిల్లా కలెక్టర్‌గా ఉన్న వేణుగోపాల్‌రెడ్డి జీఏడికి రిపోర్టు చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా బాపట్ల జిల్లా కలెక్టర్‌గా ఆ జిల్లా జెసికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.



# అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు

## సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ అభినందన









రాష్ట్ర 16వ శాసన స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడును పోడియం వద్ద సాదరంగా ఆహ్వానించిన సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, ప్రొటెంస్పీకర్ బోళ్ల బుల్లిరామయ్య, అచ్చెన్నాయుడు తదితరులు

అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడును శనివారం అసెంబ్లీ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడును స్పీకర్ స్థానం వరకు తీసుకెళ్లి ఆయన స్థానంలో కూర్చొబెట్టారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్ తదితరులు అభినందనలు తెలిపారు.



# రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా

## 'సంగం డెయిరీ' ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, జూన్ 22,ప్రభాతవార్త: పాడి రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సంగం డెయిరీ పనిచేస్తోందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి సంగం డెయిరీలో శనివారం పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు మెరుగైన పశుగ్రాస జొన్న విత్తనాలు అందించే లక్ష్యముతో ప్రస్తుత మార్కెట్‌లో డిమాండ్ అధికముగా ఉన్న సిఎస్‌హెచ్43ఎంఎఫ్ జన్యు విత్తనముల లైసెన్స్, సరఫరా కొరకు మెస్సర్స్ అగ్రి ఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్, న్యూఢిల్లీ వారితో ఒప్పందము కుదుర్చుకున్నట్లు చెప్పారు. పశువుల రక్తనమూనాలను, వీర్య నమూనాలను పరీక్షించేందుకు ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు పాలవర్గం తీర్మినించినట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలోని మిర్యాలగూడలో లక్షన్నర లీటర్ల ప్రాసెసింగ్ కెపాసిటీతో



చేపట్టనున్న డెయిరీ పనులు తుది దశకు వచ్చినట్లు చెఆప్పరు. తెలంగాణా రాష్ట్రంల త్వరలో ఆరు చిల్లింగ్ సెంటర్లు, ఏపిలో ఐదు చిల్లింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. పాలకవర్గ సమావేశానికి ముందు ఆవరణలోని దూళిపాళ్ళ వీరయ్యచౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొన్నూరు నియోజకవర్గంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను పాలకమండలి సభ్యులు, సంగం డెయిరీ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ

పెదకాకాని,జూన్22ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెదకాకాని అంబేద్కర్‌నగర్‌లోని ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులకుతెలుగుదేశం పార్టీనాయకులు ఆధ్వర్యంలో శనివారం ఉదయం పుస్తకాలు,యూనిఫాం,బ్యాగులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వపాఠశాలలో చదువుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకోస్తుందని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు కావాల్సిన మౌలికవసతులను ఏర్పాటు చేయటానికి మేము సిద్ధాంగా ఉన్నామని తెలిపారు.విద్యార్థులు బాగాచదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఒలింపిక్ రన్ ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్,జూన్ 22,ప్రభాతవార్త : క్రీడల ద్వారా మనిషి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నర్సింహారెడ్డి తెలిపారు.గుంటూరు జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ స్టేడియంలో శనివారం ఉదయం జరిగిన జిల్లా ఒలింపిక్ డే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఏదో క్రీడలో బాల్యం నుంచే విద్యార్థులు ప్రవేశించాలని ఆయన కోరారు.తొలుత క్రీడాజ్యోతిని వెలిగించి ఒలింపిక్ డే పరుగు ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు క్రమశిక్షణతో పాటు కూడిన జీవితాన్ని కూడా అలవరుస్తాయని తెలిపారు.అనంతరం పరుగు బి.ఆర్.స్టేడియం ముందు ప్రారంభమై ఎన్టీఆర్ విగ్రహం మీదుగా బిఆర్ స్టేడియంకు చేరింది.పరుగులో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్టులు,టోపీలను నిర్వాహకులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్స్ కార్యదర్శి వేణుగోపాలరావు,రాజేశ్వరరావు,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జివిఎస్‌ప్రసాద్,రాష్ట్ర ఊసు సంఘం కార్యదర్శి నరసింహారావు,జూడ సంఘం అధ్యక్షులు రాంబాబు,రాష్ట్ర జిమ్నాస్టిక్ సంఘం కార్యదర్శి సుబ్బారావు,శాప్ కోచ్‌లు,తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్జయిని తర్వాత పంచముఖ ఆంజనేయ స్వామిని తెనాలిలో చూస్తున్నా: 'చాగంటి'

తెనాలి, జూన్ 22, ప్రభాతవార్త : ఐదు ముఖాల స్వరూపం పంచముఖ ఆంజనేయ స్వామి పరబ్రహ్మ స్వరూపమని ఉజ్జయని తర్వాత పంచముఖ ఆంజనేయ స్వామిని మరలా తెనాలిలో దర్శించుకోవడం ఆరాధించడం ఒక బాగ్యంగా భావిస్తున్నానని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భక్తులనుద్దేశించి అన్నారు. శుక్రవారం శ్రీరామ నామం హనుమాన్ చాలీసా పారాయణ విశిష్టతలపై ప్రవచన కార్యక్రమం ద్వారా అశేష భక్తులను తన వాక్ ప్రభావంతో ఓలలాడించిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శనివారం సతీసమేతుడై శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారిని ప్రాత:కాలంలో దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అర్చక స్వాములు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికారు. భక్తులనుద్దేశించి మాట్లాడుతూ నాలుగు దిక్కుల పంచభూతాలకు మోక్షాన్ని ఇవ్వగలిగిన పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఉండటం తెనాలి వాసుల అదృష్టమన్నారు. ఉజ్జయినిలో పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నాని, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో తెనాలిలో చూస్తున్నానని అన్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులను అర్చక స్వాములు వేద ఆశీర్వచనంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.కిరణ్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, సురేష్, యస్.బి.శివ, తదితర భక్తులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యం లక్ష్యంగా కార్యాచరణ: కమీషనర్ శేషన్న

తెనాలి, జూన్ 22, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రజారోగ్యం లక్ష్యంగా కార్యచరణను రూపొందించుకోవడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్, హెల్త్ విభాగం సిబ్బందితో మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ అన్నపూర్ణ పాల్గొన్న ఈ సమావేశంలో క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది శానిటేషన్ సిబ్బంది, విధి విధానాలను నిర్ధేశించారు. ప్రధానంగా వర్షాల కారణంగా పరిసరాల పరిశుభ్రతలో ఏర్పడే లోపాలను అధిగమించే చర్యలను అధికారులు సిబ్బందికి విశ్లేషించారు.



june23MN 6 PG -GNTffffffffff.qxd:june23MN 6 PG -GNTffffffffff.qxd 01/01/01 7:06 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## శాసన సభాపతి అయ్యన్నకు పల్నాడుతో ప్రత్యేక అనుబంధం: జీవీ

వినుకొండ, జూన్22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభకు సభాపతిగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడికి పల్నాడు ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని తెదేపా సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఏపీ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన అయ్యన్నపాత్రుడుకి జీ.వీ ఆంజనేయులు అభినందనలు తెలియజేసి తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 7సార్లు ఎమ్మెల్యేగా 16 సంవత్సరాలు మంత్రిగా, ఒకసారి ఎంపీగా పని చేసి రాష్ట్రాభివృద్ధిలో ఎంతో భాగస్వామ్యం అయ్యారని ఈ సందర్భంగా నూతన స్పీకర్ అయ్యన్నను ఉద్దేశించి ప్రశంసించారు. అపార అనుభవం గల అయ్యన్నపాత్రుడు శాసనసభను హుందాగా నడపగలరని సభ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేయగలరన్నారు.



## 27న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం


మాచర్ల, జూన్ 22 ప్రభాతవార్తః ఈనెల 27వ తేదీన పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ చిన ఏసోబు తెలిపారు. పట్టణాభివృద్ధిపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



వెల్దుర్తి, జూన్ 22 ప్రభాతవార్తః మండలంలోని మిట్టమీదపల్లెలో శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## పసిబిడ్డ సంక్షరణకు చర్యలు



మాచర్ల, జూన్ 22 ప్రభాతవార్తః యాచకురాలు మేకల శ్రీలక్ష్మి బిడ్డ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ఉదయభాను తెలిపారు. శనివారం వైద్యశాలలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఈనెల 9వ తేదీన అర్ధరాత్రి సమయం లో యాచకురాలు మేకల శ్రీలక్ష్మి అసంపూర్తి కాన్పుతో ఇబ్బంది పడుతుండడంతో ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేశామ న్నారు. ఆడబిడ్డ జన్మించగా బరువు తక్కువగా ఉండడంతో చికిత్స అందించామన్నారు. అయితే యాచకవృత్తితో జీవనం సాగించే శ్రీలక్ష్మికి ఇప్పటికే ఇరువురు సంతానం ఉండడం, భర్త లేకపోవడంతో మూడో బిడ్డ సంరక్షణ ఇబ్బందికరంగా మారుతుందని శ్రీలక్ష్మీ తమ వద్ద ఆవేదన చెందిందన్నారు. దీంతో పసిబిడ్డ సంరక్షణపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిత్యపూజ విధానంపై డాక్టర్ చాగంటి ప్రవచనం

నరసరావుపేట టౌన్, జూన్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని జమిందార్ ఫంక్షన్‌హాల్లో శనివారం నిత్యపూజ విధానంపై డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా హాజరైన వారిని ఉద్దేశించి డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు మాట్లాడారు. నిత్యపూజా విధానం గురించి వివరించారు. భగవంతునికి ఎటువంటి పూజా విధానం సంతృప్తినిస్తుందో, ఆయన ఎవరిని అనుగ్రహిస్తారో, పూజా ఫలితాలు ఏ విధంగా లభిస్తాయో వారు వివరించారు. నిజాయితీతో కూడిన పూజ సత్ఫలితాలను ఇస్తుందన్నారు. శరీరంలోని అవయవాలు ఏ విధంగా పని చేస్తాయో ప్రకృతి మనకు ప్రసాధించిన అవకాశాలు ఎంత ఉన్నతంగా ఉంటాయో తెలియజేశారు. స్వీయ క్రమశిక్షణ ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ఎంతసేపు పూజ చేశామన్నది ముఖ్యం కాదని ఎంత నిష్ఠగా భక్తితో భగవంతుణ్ణి ప్రార్ధించామో అది ముఖ్యమన్నారు. భగవంతుడు ఉన్నాడు అని నమ్మి ఏ తప్పు చేయకుండా భగవంతునికి దగ్గర కావాలన్నారు. భగవంతుణ్ణి చూడాలని, ఆయనను దర్శించుకోవాలని ప్రతి ఒక్కరూ భావిస్తారని తెలిపారు. అయితే భగవంతుడు మాత్రం మంచివారు తన కోసం రావాలని భావిస్తాడని, అటువంటివారిని చూసి ఆనందపడతాడని, విఐపిలు అంటే వారేనని ఈ సందర్భంగా డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమానికి ఐపిఎస్ అధికారులు కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.



## గాయకుడు సుషీల్‌కుమార్‌కు సత్కారం

నకరికల్లు, జూన్ 22 ప్రభాతవార్త : గాయకులు సుషీల్‌కుమార్‌ను పలువురు ప్రముఖులు సత్కరించారు. ఆయన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పురస్కారాన్ని అందజేశారు. కార్య క్రమ వివరాలను పురస్కార గ్రహీత సుషీల్‌కుమార్ తెలియజేశారు. గానగాంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పురస్కారాన్ని తాను స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ఘంటసాల మానస పు త్రుడు చంద్రతేజ



ను ఈ సందర్భంగా సత్కరించడం జరిగిం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు, వివిధ ప్రాంతాలలో తాను నిర్వహించే పాటలకు ప్రజల ఆదరణ లభించడం సంతోషంగా ఉందన్నారు. సినీ సంగీత విభావరి కార్యక్రమాలను, కళాకారులను ప్రజలు ఇప్పటికీ ఆదరిస్తున్నారని తెలిపారు. సినీ గాయకులు సుశీలా, జానకి, చిత్ర, లీలా, వాణిజయరాం, ఘంటసాల, బాల సుబ్రహ్మణ్యం వంటి వారు గానం చేసిన గీతాలను తాము తిరిగి గుర్తు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నామన్నారు. అదే విధంగా తమ కార్యక్రమాలు ముందుకు వెళ్ళేందుకు ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు తనతో పాటు గాయకులు అందిస్తున్న సహకారం తమ టీమ్ సభ్యులకు ఈ సందర్భంగా సుషీల్‌కుమార్ అభినందనలు తెలిపారు.

## శిశు గృహ సంరక్షణలో పసికందు

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : రోజుల వయస్సు ఉన్న పసికందును ఐసిడిఎస్ పి.డి. కె.ఉమారాణి పర్యవేక్షణలో శిశు గృహ సంరక్షణలో ఉంచారు. వివరాలను కార్యాలయ అధికారులు శనివారం తెలియజేశారు. మాచర్ల మండలం నాగార్జునసాగర్ మేరీమాత చర్చి వద్ద ఈ నెల 14న రోజుల పసికందును గుర్తు తెలియని వ్యక్తులు వదిలివెళ్ళారు. పోలీసుల ద్వారా ఐసిడిఎస్ అధికారులు సమాచారం అందుకొని పసికందును వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యసేవలను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేయించి నరసరావుపేట శిశు గృహకు పసికందును చేర్చారు. కాగా పసికందుకు సంబంధించిన వారు ఎవరైనా పూర్తి వివరాల కొరకు జిల్లా మహిళా అభివృద్ధి – శిశు సంక్షేమ అధికారి కె.ఉమారాణి 6305313833 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు. అదే విధంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి డి.శౌరిరాజు, శిశు గృహ మేనేజర్ ఎం.కుమారి, ప్రొటెక్షన్ ఆఫీసర్ వై.ప్రశాంత్‌కుమార్‌లను నరసరావుపేటలోని డిసిటిఓ యూనిట్‌ను సంప్రదించాలని వారు కోరారు.



## అండగా నిలిచిన నరసరావుపేట ప్రజలకు జీవితం అంకితం చేస్తా : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : తనను ఆదరించి అండగా నిలిచిన నరసరావుపేట ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేస్తానని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అసెంబ్లీలో శనివారం ఆయన మొదటిసారిగా మాట్లాడారు. ప్రతి సమస్యను నియోజకవర్గంలో పరిష్కరిస్తానని, అభివృద్ధిపథంలో పరుగులు పెట్టిస్తానన్నారు. నవ్యాంధ్ర తొలి శాసనసభాపతి డాక్టర్



కోడెల శివప్రసాదరావు వంటి నాయకులు పాలించిన ప్రాంతం నుండి తనను గెలిపించి ప్రజలు అసెంబ్లీకి పంపారన్నారు. రెండు దశాబ్దాలకు పైగా నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించలేదన్నారు. అటువంటి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు అవకాశం కల్పించారని తెలిపారు. ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలను చెప్తున్నట్లు తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చి అసెంబ్లీ వంటి స్థానంలో తాను నిలబడేందుకు గెలిపించిన ప్రజలకు ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనని తెలిపారు. వైద్యునిగా ప్రజల కోసం 30 సంవత్సరాలు పని చేశానన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తన అడుగు ఉంటుందన్నారు. తన తాత కమ్యూనిస్ట్ పార్టీ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు. నరసరావుపేటను అభివృద్ధి మార్గంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రులు ప్రభుత్వం తరపున తనకు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.


## డిజిపిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును శనివారం డిజిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కలిశారు. డిజిపికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో, నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను తెలియజేశారు. ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్ల గురించి వివరించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్‌శాఖ తీసుకునే చర్యలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రజలకు మేలైన పాలన అందించే విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు వెళ్తామన్నారు. అదే విధంగా చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిజిపి ద్వారా తిరుమలరావును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.



## గొంతులో ఇరుక్కుపోయిన రూ.5 నాణెం

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : ఏడు సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారి గొంతులో ఇరుక్కుపోయినటువంటి రూ.5ల కాయిన్‌ను శస్త్ర చికిత్స చేసి శకుంతల వైద్యశాల వైద్యులు డాక్టర్ ఐలా శ్రీనివాస్ బయటకు తీశారు. వివరాలను ఆయన శనివారం విలేకర్లకు తెలియజేశారు. మాచర్ల సమీపంలోని శివాపురం గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల వయస్సు ఉన్న నందకిషోర్ ఆడుకుంటున్నారు. కిషోర్ తనకు తెలియకుండానే రూ.5 ల కాయిన్‌ను మింగాడు. దీంతో కిషోర్ విపరీతమైన ఛాతినొప్పితో బాధపడుతూ శకుంతల వైద్యశాలకు వైద్య చికిత్స కోసం చేరారు. డాక్టర్ ఐలా శ్రీనివాస్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి శరీరంలో రూ.5ల కాయిన్ ఎక్కడ ఉందో గుర్తించారు. శస్త్ర చికిత్సలో ఎటువంటి నొప్పి తెలియకుండా కాయిన్‌ను నోటి లోపలి నుండి వెలికి తీశారు. గతంలోనూ నాలుగు సంవత్సరాల బాబు పెన్సిల్ బ్యాటరీని మింగడంతో ఆహారవాహికలో అది అడ్డుపడిందని ఆ వస్తువును సైతం తొలగించడం జరిగిందని డాక్టర్ ఐలా శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు.



## రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌కు సత్కారం

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సన్మాన గ్రహీత కపలవాయి విజయ్‌కుమార్ శనివారం తెలియజేశారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. జ్యూయలరీ రంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా తనకు కోహినూర్ జ్యూయలరీ అవార్డు రావడం జరిగిందన్నారు. మిస్ ఇండియాలో నందిని గుప్తా కోహినూర్ అవార్డును అందించారన్నారు. ఈ కార్యక్రమానికి 15 రాష్ట్రాల నుండి బంగారు, వెండి నగల తయారీదారులు, హోల్‌సేలర్స్ హాజరైనట్లు తెలిపారు. దేశంలోని ఐదు రాష్ట్రాల నుండి బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అవార్డు గ్రహీత కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



## చికిత్స పొందుతూ యువకుడు మృతి



యడ్లపాడు, జూన్ 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని నక్కవాగు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు వైపునుండి చిలకలూరిపేట వైపు శనివారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ప్రకాశం జిల్లా ఇంకోల్లు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన కోటగిరి రాజు(26) వెళుతున్న సమయంలో కారు ఢీకొనటంతో సంఘటన స్థలంలోనే తీవ్రగాయాలు అవ్వగా అతనిని వెంటనే చిలకలూరిపేట వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగిందని, అయితే కారు ఢీకున్న వెంటనే వెళ్ళిపోగా సంఘటన స్థలంలో కారు నెంబరు ప్లేటు ఉందని, నెంబరు ఎపి27సిబి4951 ఉన్నదన్నారు. సంఘటనా స్థలంలో ఉన్న నెంబరు ప్లేటు అదారంగా విచారిస్తున్నామని తెలిపారు.

## 'కూటమి' ప్రభుత్వంలో ఎత్తిపోతల పథకాలకు మహర్దశ : బాలాజీ

చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి, రైతు భాందవుడినంటూ గొప్పలు చెప్పుకొనే మాజీ సిఎం జగన్ అన్నదాతలకు చేసిందేమీలేదని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వ రాకతో మహర్దశ పట్టిందన్నారు. జలవనరులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుండటంతో ఆర్ధాంతరంగా ఆగిపోయిన పథకాలు పూర్తిచేయడంతోపాటు నిరుపయొగంగా ఉన్న పథకాలను అందుబాటుతోకి తీసుకురావటానికి ఇంజనీర్లు ప్రతిపాదనలు సిద్ధం చేశారని వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపద్యంలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేసే వెసులుబాటు ఉన్న ఎత్తిపోతల పథకాల వివరాలు సిద్దం చేయాలని ఎపిఎస్ఐడిసి ఇంజనీర్లను కోరడం హర్షనీయమని అన్నారు. త్వరలోనే రైతులకు ఎత్తిపోతల పథకాల ద్వారా పంటలకు సాగునీరు అందటం శుభసూచికమని బాలాజీ తెలిపారు.



## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ పాఠశాలకు ఫర్నీచర్ అందచేశారు. శనివారం పట్టణంలోని రజకకాలనీలోని మున్సిపల్ పాఠశాలకు పద్మనాభుని ప్రసాద్ గారి జయంతి పురస్కరించుకొని వారి భార్య అనంతలక్ష్మీ సహకారంతో స్కూల్‌కు ఫర్నీచర్ మరియు 125మంది విద్యార్ధులకు బుక్స్, స్టేషనరిని క్లబ్ సభ్యులు అందచేశారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షురాలు ఇందిర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్కూల్ పరిరక్షణ కమిటి సభ్యులు పద్మ, ఆర్ సుబ్బారావులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామికి మొక్కులు తీర్చుకున్న టిడిపి నేతలు



చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: ప్రత్తిపాటి పుల్లారావు ఎన్నికలలో గెలుపుకోసం ఎన్నికలకు ముందు 27వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు ముసులూరి వసంత, బుజ్జి మేస్త్రి, తదితరులు పాటిమీద ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామికి నూతన వస్త్రాలు సమర్పిస్తామని మొక్కుకున్నారు. కాగా ఆ మొక్కును శనివారం ఆ ఆలయానికి వార్డుకు సంబందించిన టిడిపి నాయకులతో కలసి వెళ్లి స్వామివారికి పూజలు చేసి తాము మొక్కుకున్న మొక్కును పార్టీ నాయకులు తీర్చుకున్నారు.

## పాఠశాల విద్యార్ధులకు సమదుస్తుల పంపిణీ




నాదెండ్ల, జూన్22, ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో ఉన్న బీసి కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్ధులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లను శనివారం సాతులూరు గ్రామ సర్పంచ్ ముసుగు శోభారాణి అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ,గ్రామ పార్టీ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం జారీచేసిన జీఓ 117ను ఉపసంహరించుకోవాలి : ఎస్టీయు

చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: గత ప్రభుత్వం పాఠశాలలు, ఉపాధ్యాయుల పట్ల తీవ్రనిర్లక్ష్యం వహించిందని ఎస్‌టియు రాష్ట్ర ఆర్ధిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్‌టియు సంఘ కార్యాలయంలో ప్రాంతీయ శాఖల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏరియా కార్యదర్శి వి అక్కయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కె కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హైస్కూళ్లలో 3,4,5 తరగతుల విలీనం వల్ల విద్యార్ధుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. ఆ విలీనంకు సంబందించి జిఓ నెంబర్ 117ను ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర పూర్వకార్యదర్శి పి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వి జయప్రకాష్, మూడు మండలాల నాయకులు బొంతా రవి, షేక్ మస్తాన్‌వలి, జి కోటేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## నేడు చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం

చిలకలూరిపేట, జూన్22, ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరిక్లబ్, వేంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నరసరావుపేట రోడ్‌లో ఉన్న రోటరికమ్యూనిటీ హాల్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కావు వెంకట్రావు, ఆళ్ల వేమనరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కందిమళ్ల వాసుదేవ్, వేంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ రామినేని శివరాంప్రసాద్, తోటకూర వేంకటనారాయణ, ఫౌండర్ తోటకూర శ్రావణ శ్రీనివాస్‌లు శనివారం తెలిపారు. ఈ శిబిరంనందు రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటిక్యాన్సర్ తదితర అన్నిరకముల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేయబడుతుందని వారు వివరించారు. మొత్తం రూ10వేలు విలువగల స్కానింగ్‌ను ఉచితంగా చేయబడుతుందని వారు తెలిపారు. కావున ఈఅవకాశాన్ని చిలకలూరిపేట పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవలసినదిగా కో ఆర్డినేటర్ గల్లా సాంబశివరావు తెలిపారు.

## సభా సాంప్రదాయాలను వైకాపా పాటించకపోవడం శోచనీయం : కొమ్మాలపాటి

నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త : అసెంబ్లీ సభా సాంప్రదాయాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పాటించక పోవడం శోచనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. శాసనసభలో స్పీకర్ ఎంపిక కోసం అయ్యన్నపాత్రుడు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారని, ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. అన్ని పార్టీలు ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోపెట్టడం సాంప్రదాయం అన్నారు. ఇటువంటి సభా విలువలను మంటగలిపారని విమర్శించారు. వైకాపా శాసనసభ్యులు ఎందుకు అసెంబ్లీలో లేరన్నారు. అసెంబ్లీలో ఆయనను అగౌరవపరిచినట్లు వైకాపా మీడియాలో రావడం దురదృష్టకరమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఎంతో హుందాగా ప్రతిపక్ష హోదా లేనటువంటి వైకాపాకు ఎంతో గౌరవాన్ని ఇచ్చారని తెలిపారు. ఐదేళ్ళుగా ముఖ్యమంత్రి, మరో ఐదేళ్ళు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాంప్రదాయాలను ఎందుకు పాటించలేదని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.



## ఎంఏఎం లా కళాశాల ఆధ్వర్యంలో న్యాయ సహాయ శిబిరం

రొంపిచర్ల, జూన్ 22 ప్రభాతవార్త : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో శనివారం సచివాలయం వద్ద ఎంఏఎం లా కళాశాల ఆధ్వర్యంలో న్యాయ సహాయ శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, లా కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీరబ్రహ్మ చౌదరి అధ్యక్షత వహించారు. న్యాయవాదులు అమూల్య, ఏడుకొండలు, ఆరోగ్యం చౌదరి తదితరులతో పాటు కళాశాల అధ్యాపకులు విష్ణుప్రియ, పి.పూర్ణచంద్రరావు, వీఆర్‌ఓ రత్నకుమారి కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ నరసరావుపేట బార్ అసోసియేషన్ తమకు సహకారం అందించిందన్నారు. సమాచార హక్కు చట్టం – 2005కు ఉన్న ప్రాధాన్యత, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు సంబంధించి వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. పౌరులకు ఉన్నటువంటి చట్టబద్ధమైన అధికారం గురించి ఉచిత న్యాయ సలహాలు అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు, డ్వాక్రా మహిళలు, పంచాయితీ కార్యదర్శి సతీష్ తదితరులకు ఆయన అభినందనలు తెలిపారు.



# 'జిల్లాలో డయేరియా వ్యాధి వ్యాప్తిని పూర్తిగా అరికట్టాలి': బాపట్ల జిల్లా కలెక్టర్

బాపట్ల, జూన్22, ప్రభాతవార్త: బాపట్ల జిల్లాలో డయేరియా వ్యాది వ్యాప్తిని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డయేరియా వ్యాది నిర్యూలపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తతోనే డయేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమన్నారు. కలుషిత నీరు తాగకుండా ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్యమన్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటిని అధికారులు తప్ప ని సరిగా పరిక్షించాలని అదేశించారు.గ్రామీణ ప్రాంతాలో ఎంపిడివోలు,పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్లు తాగునీటి నమూనాలను పరిక్షలకు పంపాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయరాదన్నారు.జులై 1వ తేది నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా వ్యాది నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని సూచించారు. ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆరోగ్యం పై ఆరోగ్య




కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు.గ్రామ సచివాలయాల వారిగా కార్యక్రమాల నిర్వహాణ పై అధికారులు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. చిన్నారులలో డయేరియా మరణాలు పూర్తిగా ఆరికట్టడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మలేరియా డెంగ్యూ విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గృహాల మధ్య వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. మరికి నీటి కుంటలు,కాల్వలను శుభ్రపర్చుకోవాలన్నారు. పాఠశాలలో క్విజ్, వ్యాస రచలన పోటీలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఐదేళ్ళ లోపు చిన్నారులలో డయేరియా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా జింక్ మాత్రలు పంపిణి చేయాలన్నారు. చేతులు పరిశుభ్రపరుచుకోవడం పై పాఠశాలలు,అంగన్వాడికేంనరదాలలోని చిన్నారుల్లో అవగాహన కల్పించాలన్నారు. పరిశుభ్రమైన శుద్ధ జలాలను ప్రజలకు సరఫరా చేయడానికి ఆర్‌డబ్యూఎస్ ,పంచాయితీ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ .జడ్పీడిప్యూఈ సిఈఓ మోహన్‌రావు,డిపవో రవికుమార్,డీఈవో నారాయణ,అనుభంద శాకలు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక: డిఆర్వో

బాపట్ల, జూన్22, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవిన్యూఅధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలియజేసారు.తొలుత ఈ నెల 24వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమై ప్రతి సోమవారం పని రోజుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లా ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా రాసి కలెక్టర్ కు అందించాలని ఆయన కోరారు.

## విద్యుత్‌శాఖ మంత్రి 'గొట్టిపాటి'కి 'తిరువీధుల' సత్కారం

బాపట్ల, జూన్21, ప్రభాతవార్త: రాష్ట్ర విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్‌ను యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీదుల శంకరప్రసాద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిపి బోకే,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సదర్భంగా తిరువీదుల శంకరప్రసాద్ మాట్లాడుతూ



రాష్ట్రంలో యానాదుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా యానాది కులం వారు ఆర్థికంగా ఏదగడానికి మానాది కార్పోరేషన్ ఏర్పాటు విషయంలో తమ వంతు సహాయాన్ని అందించాలని కోరటం జరిగిందన్నారు. అదే విదంగా యానాది ప్రజలకు అన్ని పథకాలు వచ్చే విధంగా సహకరించాలన్నారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి యానాది ప్రజలకు ప్రభుత్వం ద్వారా అన్ని పథకాలకు అమలు జరిగే విదంగా చూస్తానని హామీ ఇచ్చారన్నారు.

## వైభవంగా రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

బాపట్ల, జూన్22, ప్రభాతవార్త: బాపట్ల పట్టణంలో ని ఎస్‌పి అగ్రహారంలో వేంచేసి యున్న శ్రీ గంగా పర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి వారికి లక్ష మల్లికాపుష్పార్చన,సహస్రగులాబీ పూజ అత్యాతం వైభవంగా జరిగింది. పర్వత వర్ధినీ కోలాట సంఘం వారిచే కోలాటం అకట్టుకుంది,భక్తులు భారీ ఎత్తున



పాల్గొన్నారు.ఈ రోజు ఉదయం విశేష వసంతోత్సవము,త్రిశూల స్నానం అనంతరం ఈ దేవాలయ శతవార్షిక ప్రతిష్టోత్సవాల కరపత్రాలను అలయ దర్మకర్త అదూరి హారినారాయణ అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్ స్వామి,చిట్టిబాబు,నెమలికంటి హానుమంతరావు,గంటా సాయిబాబు,జిడుగు సోమయ్య కరపత్ర అవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం సామూహిక అన్న సంతర్పణ నిర్వహించారు.2000 మందికి పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## 'కూటమి' విజయానికి పాటుపడిన 'ఆలపాటి'కి తగిన ప్రాధాన్యం కల్పించాలి: టిడిపి నేతలు

తెనాలి, జూన్ 22, ప్రభాతవార్త : తెనాలి నియోజకవర్గంలో గుంటూరు పార్లమెంట్ స్థానంలోను, కూటమి అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచిన వారి విజయం కోసం పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా తెనాలి నియోజకవర్గంలో ఓటు చీలనీయకుండా తనదైన మార్పు రాజకీయ వ్యూహాంతో ఎన్నికల సరళిని ముందుకు తీసుకువెళ్ళి ఆ ఇరువురికి ఘన విజయం చేకూర్చడంలో తనదైన పాత్ర పోషించిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగు విధంగా గుర్తింపు కల్పించాలని తెలుగుదేశం నాయకులు తమ



మనోభావాలను మీడియాకు వెల్లడించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమ అభ్యర్థి బారీ విజయం సాధించడం వెనుక ఇచ్చిన మాటకు కట్టుబడి తమ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులను ఒక్కతాటిపై నడిపి ఓటు చీలనీయకుండా తమదైన వ్యూహాంతో కూటమి అభ్యర్థుల విజయంలో భాగస్వామిగా నిలిచారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అభిమాన పాత్రుడైన తమ నాయకుడికి తగు గుర్తింపునిచ్చే విధంగా ప్రభుత్వంలో గౌరవ ప్రధమైన అవకాశాన్ని కల్పించాలని కోరారు. రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు ఖుద్దూస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హుందుగా వ్యవహరిస్తుంటే ప్రతిపక్ష అర్హత కూడా కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ అనుచరులను మరలా ఉసిగొలుపుతున్నారని, ఆ క్రమంలోనే కొడాలి నాని అవాకులు చవాకులు పేలుతున్నారని, ప్రజలు బుద్ధి

## యువతిపై అత్యాచారం,హత్య దురదృష్టకరం: ఎంపి 'తన్నేటి'

బాపట్ల, జూన్22, ప్రభాతవార్త: యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనను సీరియస్‌గా తీసుకుంటామని ఎంపి తన్నెటి కృష్ణప్రసాద్ తెలిపారు.బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో గుర్తు తెలియని దుండగులు యువతిపై జరిగిన అత్యాచారం హత్యసంఘటన ప్రదేశాన్ని



శనివారం ఎంపి ప్రసాదరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మరళా పురనావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాదిత కుటంబాన్ని పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేసారు. బాదిత కుంటుంబానికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఎమ్మెల్యే నరేంద్ర అభినందన



పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: ఆ ంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాను స్పీకర్ అయ్యన్నపాత్రుడికి కప్పి శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో సభ సాఫీగా సాగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## పిల్లలను పనుల్లోకి పంపడం నేరం: ఎంఇఒ

పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: బడిఈడు పిల్లలను పాఠశాలకు పంపించి చదువు చెప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, అందుకు ప్రభుత్వం కూడా తన వంతు సహాయసహకారాలు అందిస్తుందన్న విషయాన్ని ప్రతి తల్లిదండ్రి గుర్తించాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి కోరారు. పట్టణంలోని ఐదవ వార్డు, ఎస్టీ కాలనీలో శనివారం నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. బడికి వెళ్ళాల్సిన పిల్లలను పనిలోకి పంపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు



పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం తదితరాలను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. కాలనీలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు,ఉపాధ్యాయసిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ - సీడాక్‌ల మధ్య అవగాహన ఒప్పందం

పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - బెంగుళూరు సిడాక్(సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్డ్స్ కంప్యూటింగ్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. యూనివర్సిటీలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.డి సుదర్శన్‌తో వర్సిటీ వీసి పి.నాగభూషణ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల



విద్యార్థులకు, అధ్యాపకులకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలలో ప్రత్యేక శిక్షణ లభిస్తుందన్నారు. సీడాక్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతోపాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీడాక్ సైంటిస్ట్ ఎఫ్ హరిబాబు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## ఆస్తి కాజేసినవారిపై చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్‌కు బాధితుని అర్జీ

పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: తనకు దూరపు బంధువు అయిన పాపన వెంకటేశ్వర్లు s/o రెడ్డిమ్మ అనే అతను తనకు మాయ మాటలు చెప్పి, తనను నమ్మబలికి నాకు సంబంధించిన ఆస్థిని సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా కాజేసినట్లు యరసాని రాఘవయ్య s/o కృష్ణయ్య జిల్లా కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. రాఘవయ్య కథనం మేరకు 70 సంవత్సరాలు వయస్సు కలిగిన రాఘవయ్య అవివాహితుడు, ఒంటరివాడు, బిపి.షుగరు, కిడ్నీ అనేక వ్యాధులతో బాధపడుతున్నారు. ఇదే సమయంలో రాఘవయ్య బాగోగులు చూస్తానని చెప్పిన పాపన సుబ్బారావు రాఘవయ్యకు పూర్వార్జితంగా సంక్రమించిన ఆస్థిని పొన్నూరు సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా కాజేసినట్లు అర్జీలో పేర్కొన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన పాపన వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకొని సెటిల్‌మెంట్ దస్తావేజును రద్దుచేసి తన ఆస్థి తనకు దక్కేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్‌ను రాఘవయ్య కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ దీనిపై పూర్తి విచారణ చేయాలని తెనాలి సబ్ కలెక్టర్‌ను ఆదేశించినట్లు రాఘవయ్య తెలిపారు.



## గుంతలు పూడ్చివేత

పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: గ్రామాభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు దాతలు, గ్రామస్తులు ముందుకు రావాలని, జన్మభూమి రుణాన్ని తీర్చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపును ఆదర్శంగా తీసుకున్న టిడిపి నాయకుడు బొప్పన బాపనయ్య ఆచరణలోకి తెచ్చాడు. మండల పరిధిలోని కసుక్రరు గ్రామానికి చెందిన బొప్పన బాపనయ్య గ్రామంలో రోడ్లన్నీ గుంతలుగా మారి, పాదచారులకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలిగిస్తుండడంతో గ్రామస్తులు కొంతమంది టిడిపి నాయకుడు బొప్పన దృష్టికి తెచ్చారు. దీంతో బొప్పన గ్రామంలోని గుంతలను పూడ్చే పనిలో పడ్డారు. అదేవిధంగా గ్రామానికి వెలుపల రోడ్డుకు ఇరువైపులా ఎక్కడెక్కడ నుంచో వాడి పారేసిన ప్లాస్టిక్ వస్తువులు, తాగి పారేసిన కొబ్బడి బోండాలు, తిని పారేసిన తాటి కాయలు పడి ఉన్నాయి. వీటిని తొలగించేందుకు కంకణం కట్టుకొని పని ప్రారంభించారు. కొబ్బరి బోండాలు ఎండకు ఎండి, వానకు తడిసి కుళ్ళి దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. జన్మభూమికి మంచి చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడు చెప్పిన మాటలను ఆదర్శంగా తీసుకొన్న బొప్పన పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచారు. దీంతో గ్రామస్తులు బొప్పన చేసిన పనికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. బొప్పన పలు గ్రామాల నాయకులకు ఆదర్శం కావాలని, ప్రతి ఒక్కరూ జన్మభూమి కోసం స్పందిస్తారని ఆశిద్దాం.



చెప్పినా వారి బుద్ది మారడం లేదని ఎద్దే చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా ఓ కొత్త వాతావరణాన్ని చూస్తున్నామని, గతంలో మాదిరిగా దాడులకు భయపడే పరిస్థితి లేదన్నారు. తెనాలి నియోజకవర్గంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలకు తగు గౌరవాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు మీడియా ద్వారా తమ మనోభావాలను వ్యక్తం చేశారు. ఆ సమావేశంలో ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి ప్రసాద్, జొన్నాదుల మహేష్, కనక రాంబాబు, మునిపల్లె ప్రసాద్, మల్లవరపు విజయ్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, సి.హెచ్.విజయ్, దొప్పలపూడి శ్యామ్, దివి సత్యం, వెల్లంకి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాలను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి

కారంపూడి, జూన్ 22 ప్రభాతవార్త: కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, ఏపీ మోడల్ స్కూల్ వసతిగృహాలను జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ శనివారం పరిశలించారు. హాస్టళ్లలోని గదులను, దోమల నివారణకు మలాథియాన్ (ఐఆర్ఎస్)



ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేసిన విధానమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినులకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఎస్కే ఆఫ్రిన్, వైద్యాధికారులు డా॥ ఎం.రమ్య, డా॥ కె.లక్ష్మిమౌనిక, సూపర్‌వైజర్లు కె.మల్లయ్య, టి.అంకమరావు, ఆరోగ్య సహాయకులు ఎం.లాలునాయక్, కె.రాజు, ఎస్కే షరీఫ్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రక్త పరీక్షలు, లేబొరేటరీని సందర్శించి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది కె.శివశంకర్, ఎన్.వెంకటలక్ష్మి, కె.వెంకాయమ్మ, కె.ధనలక్ష్మి, పి.లక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిగా 'గొట్టిపాటి' ప్రమాణస్వీకారం పట్ల పాదయాత్ర

కారంపూడి, జూన్ 22 ప్రభాతవార్త: గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖ మంత్రి అయిన సందర్భంగా అద్దంకి నియోజకవర్గం మంగుళూరు మండలం పత్తేపురం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నుంచి శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవస్థానం వరకు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. గొట్టిపాటి రవి యువసేన ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న వారికి మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల మధుబాబు ఆదేశాల మేరకు కారంపూడి మండలం చింతపల్లి గ్రామ టీడీపీ నాయకులు సంఫీుభావం తెలిపారు. దారి మార్గంలో కావాల్సిన పదార్థాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, చింతపల్లి గ్రామ అధ్యక్షుడు గమిడి పూర్ణయ్య, బేతపూడి బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.



## 75 తాళ్ళూరు హైస్కూల్‌ను సందర్శించిన ఎన్నారై రాజశేఖర్‌రెడ్డి

పెదకూరపాడు, జూన్ 22 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఎన్నారై చిర్రా రాజశేఖరరెడ్డి సందర్శించారు. తాను పాఠశాలలో చదివిన రోజులను, అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో ఐఎఫ్ ప్యానెల్స్ బోర్డులు, టాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా జరుగుతున్న బోధనను పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. తర్వాత జూనియర్ కాలేజి, కిచెన్ గార్డెన్, పాఠశాలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించి, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తాను చదివిన రోజుల్లో ఉన్న అప్పటి పాత బెంచీలపై కూర్చొని తన్మయత్వంతో ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శరత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పిఎసిస్ ఛైర్మన్ కల్లి శ్రీనివాసరెడ్డి, పిసి ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డిఎస్సీలో కాపు అభ్యర్థులకు రిజర్వేషన్ కల్పించాలి: జక్కా రవీంద్రనాథ్

పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త: ప్రభుత్వం త్వరలో ప్రకటించబోయే డిఎస్సీలో కాపు అభ్యర్థులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. డిఎస్సీలో కాపు అభ్యర్థులకు మేలు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాపులకు ఐదుశాతం రిజర్వేషన్లు అమలయ్యేలా గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలిచ్చారని గుర్తు చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వ ం అధికారంలోకి వచ్చి కాపుల రిజర్వే షన్‌ను తుంగలో తొక్కిందన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిఎస్సీపై తొలి సంతకం చేశారని, ఇది శుభపరిణామమన్నారు. అయితే కాపులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పించి గతంలో ఇచ్చిన రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని జక్కా రవీంద్రనాథ్ కోరారు.




## 'ప్రకృతి వ్యవసాయ విధానం రైతుకు లాభదాయకం'

తెనాలి, జూన్ 22, ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడంతో పాటు ప్రజలందరికి మంచి ఆరోగ్యం సమకూరుతుందని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామ పొలాల్లో శనివారం ఖరీఫ్ సాగు ప్రారంభానికి సంకేతంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ ఏరువాక ఉత్సవాన్ని గ్రామీణ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. జేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా ఎంచుకుని రైతులు తమ వ్యవసాయ పనులను ప్రారంభించే సాంప్రదాయానికి ప్రాధాన్యతను ఇస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఆదిత్య నందనవనం ఎఫ్‌పిఓ, మండల వ్యవసాయ విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను ప్రతి రైతు తెలుసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి రాజకుమారి , ఆదిత్యనందనవనం అధ్యక్షులు యర్రంశెట్టి హనుమంతరావు , ఏడి ఉషారాణి, మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్, ఆదర్శ రైతులు బాపయ్య, రామకృష్ణ, ఎన్ఎఫ్ఎ సుమ, క్షేత్ర సిబ్బంది, అంబటి మారుతీ ప్రసాద్, డోళ్ళ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై స్పెషల్ ఆడిట్ వేయాలి: దర్శి శివకోటేశ్వరరావు

తెనాలి, జూన్ 22, ప్రభాతవార్త : పురపాలక సంఘ పరిధిలో దరిదాపు 200కోట్ల రూపాయలు గడచిన ఐదు సంవత్సరాల్లో ఖర్చులు చూపిస్తున్నా పట్టణంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, అధికారులు నిర్వహించిన ఖర్చులపై స్పెషల్ ఆడిట్ వేసి నిజాలు నిగ్గు తేల్చాలని తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దర్శి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పలు అంశాలను ఆ కమిటీ సభ్యులు మీడియా ముందు ఉంచారు. పురపాలక సంఘంలో ఆర్‌టిఐ యాక్టు ప్రకారం తమకు లభించిన సమాచారాన్ని వివరిస్తూ పురపాలక సంఘానికి రూ.149కోట్లు ఆదాయం లభించగా, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.49కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.18కోట్లు మొత్తం రూ.200కోట్లు వచ్చాయని, ఆ డబ్బును తెనాలిలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టకుండా ఎలా ఖర్చు చేశారో, ఇందులో



జరిగిన అవినీతిని స్పెషల్ ఆడిట్ ద్వార మంత్రి నాదెండ్ల మనోహర్ వెలుగులోకి తేవాలని కోరారు. అదే విధంగా గుంటూరు పార్లమెంట్ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ తెనాలిలో తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పట్టణ అభివృద్ధిలో తగు ప్రాధాన్యం చూపాలని, ఇందుకు తమ సంస్థ అందించే సూచనలను పరిధిలోకి తీసుకోవాలని కోరారు. పట్టణంలో ఒక్క రోడ్డు వేయకుండా, డ్రైనేజీ తీయకుండా, కుళాయి కనెక్షన్లు ఇవ్వకుండా మున్సిపాలిటీకి వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయ వనరులు పక్కదారి మళ్ళించిన తీరును నూతన ప్రభుత్వ పాలకులు వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అంశాలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రావూరి శివశంకరరావు, డి.వి.సోమయ్యశాస్త్రి, గూడూరు నారాయణరావు, చుండూరు మురళీజగన్మోహనరావు, వేదాంతం ఫణీంద్ర, కొల్లిపర చంద్రమోహన్, లక్కరాజు చిరంజీవి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## 'జయహో రామానుజ్జ సినిమా లిరికల్ సాంగ్స్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ్జ. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్‌లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా. సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జులై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 'జయహో రామానుజ్జ సినిమా లిరికల్ సాంగ్స్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ, 'జయహో రామానుజ్జ సినిమా చేయాలనేది నా మిత్రుడు లయన్ సాయి వెంకట్ కల. 'జయహో రామానుజ్జ పాటలు చాలా బాగున్నాయి. ఈ సినిమా నా మిత్రుడికి గొప్ప విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, కులమతాలు సమాజంలో విభేదాలు తీసుకురావొద్దనే గొప్ప సందేశాన్ని వెయ్యేళ్ల కిందటే ఇచ్చిన గురువు రామానుజాచార్యులు. ఆయన జీవిత కథతో సినిమా చేయడం లయన్ సాయివెంకట్ చేసుకున్న అదృష్టం అన్నారు. దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ, 'జయహో రామానుజ్జ చిత్ర సాంగ్స్ బిగ్ సీడీ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈసినిమా సాంగ్స్ అన్నీ చాలాబాగున్నాయి. భక్తిని, చైతన్యాన్ని అందించేలా సంగీతసాహిత్యాలు కుదిరాయి. 'జయహో రామానుజ్జ సినిమా ఈ తరం ప్రేక్షకులు చూడాల్సిన సినిమా. ఇలాంటి సినిమా రూపొందించడం సాధారణ విషయం కాదన్నారు. ఎఫ్ డీసీ మాజీ ఛైర్మన్ అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ, 'జయహో రామానుజ్జ చిత్ర పాటల విడుదల కార్యక్రమానికి నన్ను ఇన్వైట్ చేసిన లయన్ సాయి వెంకట్‌కి కృతజ్ఞతలు. పాటలు చాలా బాగున్నాయి అన్నారు. దర్శకుడు, హీరో డా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, ఈ రోజు మా'జయహో రామానుజ్జ సినిమా లిరికల్ సాంగ్స్ రిలీజ్ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా ఈవెంట్‌కు వచ్చిన అతిథులందరికీ కృతజ్ఞతలు. మహిళల్ని గౌరవించాలని, కులమతాలకు అతీతంగా ఉండాలని సందేశాన్ని ఇచ్చిన గొప్ప గురు భగవత్ రామానుజార్యుల వారు. ఆయన గొప్పదనం ఈ తరం వారికి తెలియజేయాలనే ఉద్దేశంలో జయహో రామానుజ చిత్రాన్ని రూపొందించారు. జులై 12 ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని అన్నారు.



## పేక మేడల్ణ నుంచి 'బూమ్ బూమ్ లచ్చన్ణ

'నా పేరు శివ', అంధగార' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్‌ను 'పేక మేడల్ణతో హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికీ చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విశ్వక్సేన్ చేతుల మీద విడుదల చేయగా టీజర్‌కు చాలా మంచి స్పందన లభించింది. ఇప్పుడు ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ బూమ్ బూమ్ లచ్చన్న విడుదలైంది. లక్కునీ వెంట కుక్క తోక లెక్క ఊపుకుంటూ వచ్చరో లచ్చన్న అంటూ సాగే ఈసాంగే సింగర్ మనో పాడగా లిరిక్స్ రాసింది భార్గవ్ కార్తీక్. స్మరణ్ సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈ పాట అధ్యంతం వినోదా త్మకంగా చిత్రీకరించినట్టుగా తెలుస్తోంది. ఒక మంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జులైలో విడుదల చేస్తున్నట్టు తెలిపారు మూవీటీం. నటీనటులు: వినోద్ కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగి రాజ్, అనూషనూతల, గణేష్‌తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఓపి, హరిచరణ్ కె, ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్ సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కేతన్ కుమార్, పిఆర్ఓ: మధు విఆర్ తదితరులు.



## ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్

కళావేదిక - ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) విచ్చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి తారక రామారావు పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్ణ 2024, హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథ మహారథుల సమక్షంలో జరుగును. 'కళావేద్ణిక (ఆర్.వి.రమణమూర్తి), 'రాఘవి మీడియ్ణా ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును. ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథిగా రావాలన్న మా అహ్వానాన్ని మన్నించి అంగీకరించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క)కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కావున ఈ నెల 29న సినీ ప్రముఖులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విన్నపం అన్నారు.



## 'తుఫాన్ణ సెకండ్ సింగిల్ రిలీజ్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్ణ. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్ణ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్ణ సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. 'తుఫాన్ణ సెకండ్ సింగిల్ 'వెతికా నేను నా జాడ్ణే రిలీజ్ చేశారు. 'వెతికా నేనే నా జాడ్ణే పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. మాష్మి నేహా పాడారు. హరి దపూషియా సంగీతాన్ని అందించారు. 'వెతికా నేనే నా జాడే నిలిచి దారిలో.. నా ఒళ్లే వెతికే నేడు కొత్త పేరునే, నాకు నేనై తప్పిపోయా గాలై సాగుతూ.. కాలం కరిగిపోయే తీరం చేరుత్నా అంటూ ఆలోచింపజేసే లిరిక్స్‌తో సాగుతుందీ పాట. 'తుఫాన్ణ సినిమాకు ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నటీనటులు - విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్: షిమోనా స్టాలిన్, డిజైనర్: తండోరా చంద్రు, యాక్షన్ కొరియోగ్రాఫర్: సుప్రీమ్ సుందర్, ఆర్ట్ డైరెక్టర్: అరుముగ స్వామి, ఎడిటింగ్: ప్రవీణ్ కేఎల్, మ్యూజిక్: అచ్చు రాజమణి, విజయ్ ఆంటోనీ, డైలాగ్ రైటర్: భాష్య శ్రీ, పీఆర్‌వో: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), నిర్మాతలు: కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్: విజయ్ మిల్టన్ తదితరులు.





నబనిత మలాకర్ నయా లుక్

## 'కల్కి 2898 ఎడ్ణి రిలీజ్ ట్రైలర్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్‌ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడ్ణి ఫస్ట్ ట్రైలర్ మ్యాసీవ్ రెస్పాన్స్‌తో గ్లోబల్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న రిలీజ్ ట్రైలర్ ఇప్పుడు విడుదల చేశారు మేకర్స్. ఫస్ట్ గ్లింప్స్ భారతీయ పురాణాలలో రూట్ అయిన 'కల్కి 2898 ఎడ్ణి సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రేక్షకులకు పరిచయం చేస్తే, తాజా ట్రైలర్ ఇంకా డీప్‌గా ఎపిక్ నెరేటివ్‌ని మహా అద్భుతంగా చూపింది. ట్రైలర్ వారి అద్భుతమైన అవతారాలలో లార్జర్ దెన్ లైఫ్ హీరోలను ప్రజెంట్ చేసింది. మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ 'అశ్వత్థామ్ణగా డేరింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేశారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ 'యాస్కిన్ణగా గుర్తించలేని డెడ్లీ అవతార్‌లో కనిపించారు. 'బుజ్జితో కలిసి ప్రభాస్ 'భైరవ్ణగా బౌంటీ హంట్‌లో అదరగొట్టారు. దీపికా పదుకొణె 'సుమత్ణి పాత్రను పోషించింది, ప్రెగ్నెంట్ ఉన్నప్పుడు తన పాత్రలో ఇంటెన్స్ ఛాలెంజ్‌ని ఎదుర్కొంటుంది. దిశాపటానీ 'రాక్సీ'గా పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. ట్రైలర్ కల్కి 2898 ఎడిలోని మూడు డిఫరెంట్ వరల్డ్స్‌ని పరిచయం చేసింది. కాశీ, మనుగడ కోసం పోరాడుతున్న చివరిగా మిగిలిన నగరం : కాంప్లెక్స్, ఉన్నత వర్గాలచే నియంత్రించబడే ఆకాశంలో ఒక స్వర్గం, మూడోది శంబాలా, కాంప్లెక్స్ ద్వారా హింసించబడిన వారికి ఆశ్రయం అందించే ఒక ఆధ్యాత్మిక భూమి. అవుట్‌స్టాండింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, టాప్ క్లాస్ విఎఫ్‌ఎక్స్, బ్రీత్‌టేకింగ్ విజువల్స్‌తో ఈ మూవీ ఇండియన్ సినిమాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ ట్రైలర్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్‌తో సహా పలు భాషల్లో అందుబాటులో ఉంది. 'కల్కి 2898 ఎడ్ణి దర్శకుడు నాగ్ అశ్విన్ విజనరీ అప్రోచ్, అద్భుతమైన విజువల్స్, స్టోరీ టెల్లింగ్‌తో ఇండియన్ సినిమాని రిడిఫైన్ చేయగలదని ప్రామిస్ చేస్తోంది. ట్రైలర్‌లో మహా భారతానికి సంబంధించిన రిఫరెన్స్ స్టాండ్ అవుట్ మూమెంట్‌గా నిలిచింది. 'కల్కి 2898 ఎడ్ణి ట్రూలీ పాన్ - ఇండియా మూవీ, దేశవ్యాప్తంగా ఉన్న టాప్ ట్యాలెంటెన్స్‌ని ఒక చోట చేర్చింది. ఇండియన్ బిగ్గెస్ట్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.



## 'పొట్టేల్ణ నుంచి 'బుజ్జి మేక్ణ

సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేస్తున్న 'పొట్టేల్ణ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవెల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటి వరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింతగా పెంచింది. పల్లెటూరి వాతావరణంలో జరిగే సినిమాల్లో పండితే అద్భుతాలు సృష్టిస్తాయి. ఈ సినిమాలోని మొదటి 3 పాటలు చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. ఇప్పుడు మేకర్స్ ఫోర్త్ సింగిల్‌ను విడుదల చేశారు. 'బుజ్జి మేక్ణ సాంగ్ ఈ సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేసే పవర్‌ఫుల్ ట్రాక్. శేఖర్‌చంద్ర పవర్‌ఫుల్ కంపోజిషన్, కాసర్ల శ్యామ్ అందించిన ఎమోషన్ లిరిక్స్‌తో ఈ పాట మోస్ట్ హాంటింగ్‌గా ఆకట్టుకుంది. కాలభైరవ వోకర్స్ పాటకు ప్రాణం పోసాయి. ఎమోషన్‌ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. పాటలోని విజువల్స్ చాలా నేచురల్‌గా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ బెస్ట్ వర్క్ అందించడంతో 'బుజ్జిమేక్ణ హార్ట్ టచ్చింగ్ సాంగ్‌గా అలరించింది. పొట్టెల్ దర్శకుడిగా సాహిత్ మోత్కూరికి మూడో చిత్రం. ఇందులో యువచంద్ర కృష్ణతో పాటు అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేష్‌కుమార్ సడిగే నిర్మాతలు, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ మోనిష్ భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక్ శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్. త్వరలోనే ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: యువ చంద్రకృష్ణ, ఆనన్యనాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సాహిత్‌మోత్కూరి, నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగె, బ్యానర్లు: నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్, ప్రజు సన్నిధి క్రియేషన్స్, సంగీతం: శేఖర్‌చంద్ర, సినిమాటోగ్రాఫర్: మోనిష్ భూపతి రాజు, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, లిరిక్స్: కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్, ఫైట్స్: పృథ్వీ, రబిన్ సుబ్బు, పీఆర్వోవో: వంశీ శేఖర్, డిజిటల్ మీడియా: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



## సాయి దుర్గ తేజ్ నూతన చిత్రం

విరూపాక్ష, బ్రో వంటి బ్లాక్ బస్టర్ విజయాల తరువాత సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ఇటీవల ప్రారంభమైంది. విరూపాక్ష, బ్రో 100 కోట్ల క్లబ్‌లో చేరిన కథానాయకుడు సాయి దుర్గ తేజ్ ఈసారి మరింత ఉత్సాహంతో, ఆత్యంత ప్రతిష్మాత్మకమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ల్యాండ్ మైన్‌లతో చుట్టుముట్టబడిన ఎడారి భూమిలో పచ్చని చెట్టుతో ఉన్న పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందుతున్నట్లు కనిపిస్తుంది. నిర్మాతలు మాట్లాడుతూ, ఈ చిత్రం కోసమే నిర్మించిన ఓ భారీ సెట్‌తో ప్రస్తుతం ఈ చిత్రం తొలి షెడ్యూల్ జరుగుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తాం అన్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఎస్‌డీటీ 18 రూపొందుతోంది.



## 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ణ టైటిల్ సాంగ్

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ణ. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్యరెడ్డి సమర్పణలో వెన్నెపూస రమణరెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'మా ఊరు శ్రీకాకుళ్ణం టైటిల్ సాంగ్‌ని లాంచ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి అండ్ టచ్చింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. శ్రీకాకుళం గురించి సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ అద్భుతంగా ఆకట్టుకున్నాయి. మంగ్లీ ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. విజువల్స్ సూపర్బ్‌గా వున్నాయి. సాంగ్ లాంచింగ్ సందర్భంగా డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ణ టైటిల్ సాంగ్ లాంచ్ చేయడం చాలా అనందంగా వుంది. టైటిల్ చాలా ఫన్నీగా వుంది. మోహన్ నాకు రైటర్‌గా ఉన్నప్పటి నుంచి పరిచయం. చాలా మంచి రైటర్ సాంగ్ చూశాను. మంగ్లీ అద్భుతంగా పాడింది. విజువల్స్ కూడా చాలా బావున్నాయి. వెన్నెల కిషోర్ నుంచి ఒక డిఫరెంట్ సినిమా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. యూనిట్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని సమకూరుస్తున్నారు. మల్లికార్జున్ ఎన్‌డిఓపిగా, అవినాష్ గుర్లింక ఎడిటర్‌గా పని చేస్తున్నారు. బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. రాజేష్ రామ్ బాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటులు : వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయాగౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహాద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోద యం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయ్‌ఐడ్రీం నాగరాజు, ఎంవీఎన్ కశ్యప్. రచన, దర్శకత్వం: రైటర్ మోహన్, బ్యానర్: శ్రీ గణపతి సినిమా స్, నిర్మాత: వెన్నెపూస రమణరెడ్డి, సమ ర్పణ: లాస్యరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్: రాజేష్ రామ్ బాల, సంగీతం: సునీల్ కశ్యప్, డీవీపీ: మల్లికార్జున్ ఎన్, ఎడిటర్: అవినాష్‌గుర్లింక, ఆర్ట్ డైరె క్టర్: బేబీ సురేష్, స్టంట్స్: డ్రాన్ ప్రకాష్.



23-6pg5.qxd:23-6pg5.qxd 01/01/01 6:45 AM Page 1



# నీట్ లీకేజి సూత్రధారి సంజీవ్ ముఖియా






## పరారీలో ఉన్న ముఖియా కోసం ప్రత్యేక బృందాల గాలింపు

## బాయ్స్ హాస్టల్‌నుంచే మొత్తం లీకేజి వ్యవహారం

**పాట్నా,జూన్ 22:** నీట్‌ప్రశ్నాపత్రాల లీకేజిలో ప్రధానసూత్రధారి బీహార్‌లోని షాపూర్‌కు చెందిన సంజీవ్ ముఖియా పరారీలో ఉన్నాడు. వైద్యవిద్యాకోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ యుజి ప్రవేశపరీక్ష ఎన్టీయే నిర్వహించింది. పరీక్ష నిర్వహణకు ముందు పేపర్ లీకేజి కావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున దుమారమే చెలరేగింది. ఈ పేపర్ లీకేజి మొత్తం పాట్నాలోని ఒక బాలుర హాస్టల్ కేంద్రంగా జరిగిందని తేల్చారు. నాలుగో తేదీనే లీకేజి మాస్టర్‌మైండ్ బీహార్ నూర్స రాయ్‌లోని నలందా ఉద్యానవన కళాశాల టెక్నికల్ అసిస్టెంట్ సంజీవ్‌ముఖియా బాయ్స్ హాస్టల్‌లో నీట్‌రాసే 25 మంది విద్యార్థులకు వసతి కల్పించాడు. సంజీవ్‌ముఖియా నీట్ ప్రశ్నాపత్రం, జవాబుల పత్రాన్ని అదే హాస్టల్‌లో విద్యార్థులకు అందించాడని సమాచారం. ఇందుకోసం ఆ హాస్టల్‌ను ప్రభాత్‌రంజన్ అనే వ్యక్తినుంచి తీసుకున్నాడు. బీహార్‌పోలీసుల ఆర్థికనేరాల విభాగం ప్రభాత్ రంజన్‌ను కూడా ప్రశ్నించింది. రంజన్ నీట్‌పేపర్లను ప్రొఫెసర్ నుంచి తీసుకుని సంజీవ్‌ముఖియాకు వచ్చినట్లు తేలింది. పరీక్షకు ముందురోజేపేపర్లు విద్యార్థులకు వచ్చినా సమయం లేకపోవడంవల్ల పూర్తిగా చదవలేదని సమాచారం.

ఇక పోలీసులు దర్యాప్తుచేస్తున్న పేపర్‌లీక్ కేసులో ముఖియాతో పరిచయం ఉన్న రవి అత్రిపేరు కూడా బయటికి వచ్చింది. ఇపుడు ముఖియా అరెస్టుకోసం పోలీస్‌బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యంగా ఈఓయూ, నలంద, గయా నవాడా జిల్లాల్లో ఎక్కువ గాలింపుజరుగుతోంది. లీకయిన పేపర్లు యూపీనుంచి జార్ఖండ్ మీదుగా బీహార్‌కు చేరినట్లు అనుమానిస్తున్నారు. జార్ఖండ్‌లో కూడా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నీట్ లీకేజి కేసులో ముఖియా పేరు మారుమోగింది. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహా అనేక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజికి సూత్రధారి అని ముఖియాను అనుమానిస్తున్నారు. పేపర్ లీకులకోసం ఒక ప్రత్యేక గ్యాంగ్‌నే ఏర్పాటుచేసాడు. సంజీవ్ కుమారుడు శివకుమార్ గతంలో బిపిఎస్‌ఇ పరీక్ష లీక్‌వ్యవహారంలో అరెస్టు అయ్యాడు. ఇప్పటికీ జైలులోనే ఉన్నాడు. సంజీవ్ ముఖియా భార్య మమతా దేవి గతంలో రామ్‌విలాస్ పాశ్వాన్‌కు చెందిన లోక్‌జనశక్తినుంచి పోటీచేసారు. వరుస పేపర్ లీకులతో సతమతం అవుతున్న కేంద్రం బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వపరీక్షలు, చట్టవిరుద్ధ వ్యవహారాల నిరోధక చట్టం 2024ను అమలులోకి తెచ్చారు. ఈ ప్రకారం ఎవరైనాచట్టవిరుద్ధంగా పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్‌చేసినా పరీక్షరాసేవారికి అనుచితంగా సాయంచేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్‌చేసినా నకిలీపరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీచేసినా నేరం కిందకు వస్తుంది. ఇందుకు బాధ్యులైనవారికి ఐదునుంచి పదేళ్లవరకూ జైలుశిక్షతోపాటు కోటిరూపాయలవరకూ జరిమానా కూడా విధించే అవకాశం ఉంది.



శనివారం రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధివద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగం

# యూరిలో చొరబాటుకు యత్నం..

## ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం..

**శ్రీనగర్, జూన్ 22:** ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో చొరబాటు ప్రయత్నాలను భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. ఉరీలోని గోహ్లన్ ప్రాంతంలో శనివారం ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా ఇద్దరిని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఉగ్రవాదులు, సైన్యం మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉగ్రవాదుల ఆచూకీ తెలియరాలేదు.

వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇంతకు ముందు ఈ నెల 21న భద్రతా దళాలు ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చాయి. ఇద్దరికీ లష్కరే తోయిబాతో సంబంధాలను ఉన్నట్లుగా గుర్తించారు. ఉత్తర కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచేందుకు పాక్ కుట్ర పన్నుట్లుగా గుర్తించారు. 2005 నుంచి 2015 వరకు ఈ ప్రాంతంలో ఉగ్రవాదం వ్యాపించింది. అయితే 2019లో జమ్మూకశ్మీర్ పోలీసులు ప్రచారంలో బారాముల్లా జిల్లాను ఉగ్రవాద రహితంగా ప్రకటించారు. భద్రతా సంస్థల ప్రకారం, స్థానిక ఉగ్రవాదుల కంటే పాకిస్తాన్ మూలాలు ఉన్న విదేశీ ఉగ్రవాదుల సంఖ్య




ఇప్పటికీ ఎక్కువగా ఉంది. అయితే వారిని క్రమంగా నిర్మూలిస్తూ వస్తున్నారు. అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో పారామిలిటరీ బలగాలను మోహరించారు. ఈసారి జమ్మూ జిల్లాకు 24 కంపెనీల అదనపు పారామిలిటరీ బలగాలను తరలించారు. ఇది గతేడాది కంటే అయిదు నుంచి ఆరు కంపెనీల కంటే ఎక్కు. అమర్‌నాథ్ యాత్ర మార్గం, యాత్రికుల బస స్థలాలు, లంగర్లు తదితర ప్రాంతాల్లో మోహరించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో తొలిసారిగా పారామిలిటరీ బలగాలను కేంద్రం మోహరిస్తున్నది.

హిందూజా కుటుంబ సభ్యులు

# నలుగురికి జైలు శిక్ష!

## ఇంటి పనివాళ్లను వేధించిన కేసులో స్విట్జర్లాండ్ కోర్టు తీర్పు



**బెర్న్, జూన్ 22:** భారతీయ మూలాలున్న సంపన్న హిందూజా గ్రూప్ కుటుంబ సభ్యులు నలుగురికి స్విట్జర్లాండ్‌లోని జెనీవా కోర్టు జైలు శిక్ష విధించింది. ఇంటి పనివారికి తక్కువ వేతనాలు ఇవ్వడంతో పాటు వేధింపులకు గురిచేశారనే ఆరోపణలపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే తీవ్రమైన నేరారోపణను తోసిపుచ్చింది. నాలుగు నుంచి నాలుగున్నర ఏళ్ల పాటు జైలు శిక్షపడిన వారిలో ప్రకాశ్ హిందూజా, ఆయన కమల్, కుమారుడు అజయ్, కోడలు నమ్రత ఉన్నారు.

నిరక్షరాస్యులైన భారతీయులను తీసుకొచ్చి జెనీవాలోని తమ విలాసవంతమైన విల్లాలో సేవకులుగా నియమించుకున్నారని, వారి పాస్‌పోర్టులను ప్రకాశ్ హిందూజా కుటుంబం తీసేసుకుందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. వేతనాలను స్విస్ కరెన్సీలో కాకుండా రూపాయల్లో చెల్లిస్తున్నారని, అదీ కూడా సేవకుల చేతికి ఇవ్వకుండా భారత్‌లోని వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారనితెలిపింది. రోజుకు 18 గంటలకు పైగా పనిచేయించుకోవడం, తగు విశ్రాంత సమయాన్ని ఇవ్వకపోవడం, విల్లాను వదిలి వెళ్లటానికి అనుమతించకపోవడం తదితర నేరారోపణలను మోపింది. స్విట్జర్లాండ్ చట్టాలను ఉల్లంఘించారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. తీర్పు వెలువడే సమయంలో నిందితులు నలుగురు కోర్టులో లేరు. వారి మేనేజర్ ఒకరు హాజరయ్యారు. అతనికి కోర్టు 18 నెలల జైలు శిక్ష విధించినప్పటికీ అమలు చేయకుండా నిలిపివేసింది. ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని ప్రకాశ్ హిందూజా తరఫు న్యాయవాది తెలిపారు. 2007లోనూ ఇవే తరహా నేరాలకు కోర్టు ప్రకాశ్ హిందూజాను దోషిగా తేల్చింది. రెండు దశాబ్దాల కిందట స్విస్ పౌరసత్వాన్ని పొందిన ఈ కుటుంబం పన్నులకు సంబంధించిన కేసును కూడా ఎదుర్కొంటోంది.

# అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర బిజెపి సమాయత్తం




## వరుసవెంబడి సమీక్షలతో బిజెపి నేతలు బిజీబిజీ

**ముంబయి, జూన్ 22:** రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి మహారాష్ట్ర విభాగం వరుసవెంబడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. ముందురోజు రాత్రినుంచి సమావేశాలుప్రారంభం అయ్యాయి. శనివారం ఐదు గంటలపాటు జరిగిన సమావేశంలో ఎన్నికల ప్రచారం ప్రణాళికను ఖరారు చేసారు. 288 మంది సభ్యుల రాష్ట్ర అసెంబ్లీకి అక్టోబరులో ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాషాయం పార్టీకి మహారాష్ట్రలో షాక్ తగిలింది. 23స్థానాలనుంచి తొమ్మిదికి పడిపోయింది. అధికారంలో ఉన్న మహాయుతి బిజెపి, షిండేశివసేన, అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 48 స్థానాల్లో 17స్థానాలు మాత్రమే గెలిచాయి. అదే మహావికాస్ అగాఢి ఎంవిఎ ప్రభుత్వం ఈసారి 30 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన థాకరే వర్గాలకే ఎక్కువస్థానాలు రావడంతో బిజెపి ఒక్కసారిగా ఖంగుతిన్నది. కేంద్రమంత్రి పియూష్‌గోయల్, బిజెపిప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, ముంబయి యునిట్‌చీఫ్ ఆశిష్ షెలార్,సీనియర్ నాయకులు రావ్‌సాహెబ్ దన్వే, పంకజా ముండే ఇతర కీలక నేతలు హాజరయ్యారు. అసెంబ్లీఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాలు మిత్రులతో పొత్తులపైనా చర్చలు జరిగాయి. మరోసారి కీలకసమావేశం నిర్వహించి పొత్తులు కూడా ఖరారు చేస్తారని సమావేశంలో పాల్గొన్న బిజెపి సీనియర్‌నేత ఒకరు వెల్లడించారు. బిజెపికి ప్రస్తుతం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 104 మంది ఎమ్మెల్యేలున్నారు. విభజనకుముందు శివసేన 56 స్థానాల్లోగెలిచింది.

అయితే ఉద్ధవ్‌థాకరే ఆధ్వ ర్యంలోని పార్టీ తర్వాత బిజెపితో తెగతెంపులు చేసుకుని ఎంవిఎభాగస్వామిగాచేరి థాకరే ముఖ్య మంత్రి అయ్యేందుకు వెసులుబాటు కలిగింది. అటు శివసేన, ఇటు ఎన్సీపీలో చీలికలు వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు ఈ చీలిక పార్టీలకు గుణపాఠమే చెప్పారు. మొత్తంగా కలతిసి 17 స్థానాలు మాత్రమేగెలిస్తే శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేన, కాంగ్రెస్ పార్టీలు మూడు కలిసి 30 స్థానాలు గెలుచుకోవడం పార్టీకి రాజకీయంగా పెద్దషాక్ అనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఓటమి పునరావృతం కాకుండా గట్టిచర్యలు తీసుకునేందుకువీలుగా ఇప్పటినుంచే ముంబయిలో బిజెపి కసరత్తులు ప్రారంభించింది.

# తిరుగు ప్రయాణంలోనూ సునీతకు తిప్పలు

**వాషింగ్టన్, జూన్ 22 :** సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా పడిన తర్వాత ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగు పెట్టారు భారత సంతతి వ్యోమిగామి సునీతా విలియమ్స్. ఆమెతో పాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న ఐఎస్ఎస్ చేరుకున్న సంగతి తెలిసిందే.ఇప్పుడు వారి తిరుగుప్రయాణానికీ సమస్యలు తలెత్తాయి. దీంతో ల్యాండింగ్ వాయిదా పడింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ ఈ రోదసి యాత్ర చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావల్సి ఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతోభూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ప్రకటించగా.. ఇప్పుడు మరోసారి వాయిదా పడింది. కొత్త తేదీని ఇంకా వెల్లడించలేదు. అన్నీ అనూకీలిస్తే జులై 2న వీరి రిటర్న్ జర్నీ ఉండొచ్చని నాసా అంచనా వేస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ - నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్ ఇది. ఈ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత యాత్ర.



ప్రయోగం సమయంలోనూ దీనికి పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్- కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు ఎదురై వీరి అంతరిక్ష యానం పలుమార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. అయితే, రోదసిలోకి వెళ్లిన తర్వాత కూడా కాస్త ఆలస్యంగా ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది.

సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర, గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్ వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈ సారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది.

# బాల్టిమోర్ బ్రిడ్జి ఘటనలో నౌకలోని 8 మంది సిబ్బంది భారత్‌కు!

**వాషింగ్టన్, జూన్ 22:** అమెరికాలోని బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టిని కంటెయినర్ నౌకలోని భారతీయ సిబ్బందిలో 8 మంది స్వదేశం బయలుదేరారు. మీరు ఇండియా రావడానికి కోర్టు అనుమతిచ్చింది. నౌక బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టి మూడు నెలలు కావస్తోంది. నౌకలోని మొత్తం 21 మంది సిబ్బందిలో ఇంకా నలుగురు నౌకలోనే ఉన్నారని బాల్టిమోర్ మారిటైమ్ ఎక్స్ఛేంజ్ తెలిపింది. మిగిలిన సిబ్బంది మాత్రం బాల్టిమోర్ లోని ఓ సర్వీస్ రెస్టారెంట్‌లో ఉంచారు. నౌక బ్రిడ్జిని ఢీకొన్న ఘటనకు సంబంధించి దర్యాప్తు జరుగుతున్నందునే వీరిని ఇంకా అక్కడే ఉంచినట్లు సమాచారం. నౌకలోని 21 మంది సిబ్బందిలో 20 మంది భారతీయులే. నౌక బాల్టిమోర్ నుంచి శుక్రవారం వర్జీనియాలోని నార్‌ఫోక్ బయలుదేరింది. అక్కడి దానిని రిపేర్ చేస్తారు. ఏఈ ఏడాది మార్చిలో అమెరికా బాల్టిమోర్ ఫ్రాన్సిస్ స్కాట్‌కి బ్రిడ్జి కంటెయినర్ నౌక ఢీకొనడంతో బ్రిడ్జి కుప్పకూలింది. ఈ ఘటనలో బ్రిడ్జిపై పనిచేస్తున్న ఆరుగురు నిర్మాణ కార్మికులు మృతిచెందారు.

## జోధ్‌పూర్ మత ఘర్షణల్లో ఇద్దరు పోలీసులకు గాయాలు

### -51 మంది అరెస్ట్

**జైపూర్, జూన్ 22:** రాజస్థాన్‌లో మత ఘర్షణలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఒక షాపు, రెండు కార్లు, పోలీస్ వాహనానికి నిప్పుపెట్టారు. పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జోధ్‌పూర్ సుర్‌సాగర్ ప్రాంతంలోని రాజారాం సర్కిల్ సమీపంలోని ఈద్గా వద్ద కొత్తగా రెండు గేట్లను ముస్లింలు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్నది. కాగా, ఈద్గా గేట్ల ప్రారంభంపై స్థానిక హిందువులు అభ్యంతరకరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత ఘర్షణలు జరిగాయి. రెండు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఉద్రిక్తతలు పెరగడంతో ఒక సమూహం స్థానిక దుకాణాన్ని తగులబెట్టింది. పోలీస్ వ్యాన్‌తో సహా రెండు కార్లను ధ్వంసం చేశారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అలాగే నాలుగైదు రౌండ్ల టియర్‌గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. రాళ్ల దాడిలో ఒక పోలీస్ అధికారి, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘర్షణకు సంబంధించి 51 మందిని అరెస్ట్ చేసినట్లు శనివారం వెల్లడించారు.

# ఉత్తరకొరియాకు చెక్‌పెడుతున్న దక్షిణకొరియా




**సియోల్, జూన్ 22:** ఉత్తరకొరియా కవ్వింపు చర్యలు, సరిహద్దుల్లో నిర్మాణాలు, తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటన వంటి అంశాలతో అప్రమత్తం అయిన దక్షిణకొరియా తనమిత్రదేశం అమెరికా సైనిక బలగాలను మొహరింపచేసింది. అమెరికాలో అత్యాధునిక అణు ఇంధన సామర్థ్యం ఉన్న విమానాల క్యారియర్‌నౌక దక్షిణకొరియా జలాల్లోకి ప్రవేశించింది. ఉత్తరకొరియా హెచ్చరికలకు ధీటుగా తమ సైనిక బలగాలకు శిక్షణ ఇచ్చేందుకుగాను యుద్ధవిమానాల వాహక నౌకను తరలించింది. యుఎస్ఎస్ థియోడోర్ రూజ్‌వెల్ట్ స్ట్రైక్‌గ్రూప్ యుద్ధనౌక జలాల్లోకి వచ్చింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు పరస్పరం రక్షణరంగంలో మరింతగా సాయం చేసుకునేందుకు జరిగిన ఒప్పందంపై దక్షిణ కొరియా తీవ్రంగా పరిగణించింది. తమ దేశంలోని రష్యా రాయబారిని పిలిచి ఈ ఒప్పందంపై తమ అభ్యంతరాలు, నిరసనను తెలిపింది.

ఈ ఒప్పందం తమ దేశభద్రతకు ముప్పు తెస్తుందని ఇదే జరిగితే తమ దేశం ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీచేస్తుందని, రష్యా దండయాత్రను కట్టడిచేసేందుకు ఉక్రెయిన్‌కు సహకరించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. అంతేకాకుండా రష్యాతో తమ సంబంధాలను పూర్తిగా తెంచేసుకునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించింది. ఈనెల మొదటివారంలోనే యుఎస్, దక్షిణకొరియా,జపాన్ దేశాల రక్షణరంగ చీఫ్‌లు సింగపూర్‌లో భేటీ అయ్యారు. వైమానిక, నావికా, సైబర్‌స్పేస్‌రంగాల్లో జరిగే దాడులను ముప్పేట ఎదుర్కొనేవిధంగా కసరత్తులు చేసేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసమే థియోడోర్ రూజ్‌వెల్ట్ వైమానిక వాహిక నౌకను తీసుకు వచ్చినట్లు చెపుతున్నారు. ఉత్తరకొరియా హెచ్చరికలను ధీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా ఈ శిక్షణ కసరత్తులు ఉండాలని నిర్ణయించారు.

అమెరికాకు చెందిన కార్ల్‌విన్సన్‌దక్షిణకొరియాకు ఏడునెలలక్రితమే వచ్చింది. ఇపుడు కొత్తగా థియోడర్ రూజ్‌వెల్ట్ రావడంతో ఉత్తరకొరియాకు తమ మిత్రదేశం సైనికబలగాలతో తమ రక్షణరంగ పటిష్టతను చాటిచెప్పే ప్రయత్నాలను చేసినట్లయింది. గత ఏప్రిల్‌లోనే థియోడర్ రూజ్‌వెల్ట్ మూడు కోణాల్లో దాడులుచేసే కసరత్తుల్లో పాల్గొంది. దక్షిణకొరియా, జపాన్ నావికాదళాలతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. అదికూడా వివాదాస్పదమైన తూర్పు చైనా సముద్రంలోనే ఈవిన్యాసాలుచేసాయి. ఉత్తరకొరియా హెచ్చరికలు రానురాను మరింత మితిమీరుతుండటంతో జపాన్, అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్త యుద్ధప్రణాళికలకు సన్నద్ధం అవుతున్నాయి. ఒకవేళ ఉత్తరకొరియా అణువ్యవస్థలతో దాడులకు ఉపక్రమిస్తే తమ మిత్రదేశం దక్షిణకొరియాకు అణువ్యవస్థలతోనే బుద్ధిచెప్పేవిధంగా అమెరికాజపాన్ దేశాలు కూడా సిద్ధం అవుతున్నాయి.

రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట చేసిన

# ప్రధాన పూజారి కన్నుమూత

**లక్నో, జూన్22:** అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. మణికర్ణిక ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోడీ కాశీవిశ్వనాథ్ ధామ్, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సిఎం ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. జనవరి 22న ప్రధాని మోడీ చేతులమీదుగా అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన విషయం తెలిసిందే.



# సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెరస్

**న్యూయార్క్, జూన్ 22:** ప్రపంచం తీవ్రస్థాయిలో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ఓవైపు వివాదాలు, మరోవైపు వాతావరణ మార్పుల్లో అత్యవసర పరిస్థితులు, ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయసంక్షోభాలు పెరిగిపోయాయయని వీటిని అరికట్టేందుకు ముందు దేశాలు దృష్టిసాధించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటర్రెస్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత సంక్షోభం వల్లనే దేశాల్లో దశాబ్దాలుగా జరిగిన అభివృద్ధి ప్రయోజనాలు ప్రతికూలదిశలోకి వెళుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. అనేక దేశాలు 2030 అజెండా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా సతమతం అవుతున్నాయని చెప్పారు. ఇకప్రపంచ స్థాయిలో జీవనప్రమాణాలు గతంలో ఎన్నడూలేనంతగా పెరిగిపోయాయని, ప్రతి ఏడుగురిలో ఆరుగురు అభద్రతా భావంతో ఉన్నట్లు తేలిందన్నారు. దీనివల్ల వ్యవస్థలపై నమ్మకం తగ్గుతుందని,తద్వారా అస్థిరత పెరుగుతున్నదన్నారు. ముందు ప్రజల్లో వ్యవస్థలపై నమ్మకం పెంపొందించాలని, ప్రపంచ స్థాయిలో ఇప్పటికే భవిష్యత్తుపై ఒక సదస్సును కూడా నిర్వహించామన్నారు. మానవాళి భద్రత, 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన వంటి వాటితోపాటు భూగోళంపై వాతావరణపరిరక్షణ, సమానత్వం నమ్మకాలను పెంపొందించే లక్ష్యాలతో ముందుకు పోవాల్సి ఉంటుందన్నారు. మానవాళి భద్రతకు అంతర్జాతీయ స్థాయితో పాటు సభ్యదేశాలు, అంతర్ ప్రభుత్వాల సంస్థలు, ఐక్యరాజ్యసమితి కేంద్ర కార్యాలయం మొత్తం సమిష్టికృషితో ముందుకుపోవాల్సి



ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో శాంతిసామరస్యం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రాంతీయ సహకారం మరింతగా పెంపొందించుకోవాల్సి ఉంటుందని సమితి సభ్యదేశాల్లో ఈ కార్యాచరణ అనివార్యమని అన్నారు.

ఇక సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన ప్రస్తుతం సమస్యల్లో ఉందని, 2030నాటికి సగం కాలం పూర్తయినా ఇప్పటికీ లక్ష్యసాధనలో అనేక దేశాలు వెనుకబడే ఉన్నాయన్నారు. ఇప్పటికీ కొన్నిదేశాలు పేదరికం నిర్మూలన, ఆకలి బాధల నిర్మూలనను అధిగమించలేకపోతున్నాయన్నారు. లెబనాన్‌నుంచి ఆగ్నేయాసియాప్రాంతం మొత్తం ఆహారభద్రత, ఉపాధికల్పన, సామాజికభద్రత, మహమ్మారులనుంచి రికవరీలపై సమిష్టి కృషి జరగాల్సి ఉందన్నారు. ప్రపంచ దేశాలకు ప్రధాన సంక్షోభం ఇపుడు మానవాళి భద్రత మాత్రమేనని, సామాజికభద్రత, ఆహారభద్రత వంటి సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంటోనియో గ్యుటరెస్ పేర్కొన్నారు.

# ఈతకొట్టి పైకిరాగానే కుప్పకూలిన బాలుడు!

**మీరట్, జూన్ 22:** స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టి పైకి వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలి పడిపోయిన యువకుడి ఉదంతం మీరట్‌లో వెలుగులోకి వచ్చింది. 17 ఏళ్ల శివల్కాస్‌కు చెందిన యువకుడు స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టేందుకు వచ్చాడు. కొద్దిసేపు ఈతకొట్టి స్విమ్మింగ్‌పైల్ గట్టుపైకి వస్తుండగానే కుప్పకూలిపడిపోయాడు., వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లినా అప్పటికే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. మృతుడిపేరు ఇస్లామ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ యువకుడు తన స్నేహితులతోకలిసి స్కూలునుంచి వచ్చినతర్వాత స్విమ్మింగ్‌పూల్‌కు వచ్చాడు. సిసిటివి కేమేరాల్లో ఈదృశ్యాలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్విమ్మింగ్‌పూల్ నిర్వాహకుడు పరారీలో ఉండగా అధికారులు వెంటనే ఆ కేంద్రాన్ని మూసివేసారు. బాలుడి ఆకస్మిక మృతికి కారణం గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తుప్రారంభించారు.

# సభా సంప్రదాయాలకు తూట్లు పొడిచిన జగన్మోహన్‌రెడ్డి :హోం మంత్రి అనిత



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి అనిత

**రేణిగుంట, జూన్ 22 ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి శాసన సభ సంప్రదాయాలకు తూట్లు పొడిచారని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత ఘాటుగా విమర్శించారు. హోంమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి శ్రీవారి దర్శనార్థం శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అడిషనల్ ఎస్పీ కులశేఖర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సభా సాంప్రదాయాలను గౌరవించలేదన్నారు. సాంప్రదాయాలను గౌరవిస్తానని ప్రమాణం చేసిన జగన్ 24 గంటలు గడవకే ముందే సభ మర్యాదను పాటించలేదని అన్నారు. సభకు జగన్మోహన్‌రెడ్డి గైర్హాజరైనప్పటికి తన పార్టీల ఎమ్మెల్యేలను పంపి ఉండాల్సి ఉదన్నారు. ప్రజలు జగన్మోహన్‌రెడ్డికి తగిన శాస్తి చేశారని, అందుకే 11 స్థానాలు వచ్చాయన్నారు. అసెంబ్లీని ఆయన కౌరవ సభగా మార్చారన్నారు. అన్నయ్య పాత్రుడు సభాపతిగా ఏర్పడిన ప్రస్తుత అసెంబ్లీ భావితరాలకు ఆదర్శమవుతుందన్నారు. వైసీపీ కట్టడాల కూల్చివేత సక్రమమా అక్రమమా అన్నది కాగితాలు తెలుస్తాయన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారమే కట్టడాలు తొలగిస్తున్నామన్నారు. అలా చేయకపోతే కోర్టు ధిక్కార నేరమవుతుంది కదా అన్నారు. ప్రతి జిల్లాలో వైసీపీ కార్యాలయాలు అనుమతులు లేకుండా నిర్మించి ఉంటే తొలగించక తప్పదన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. రోడ్డు మీదకు రావడానికి కూడా భయపడ్డారని తెలిపారు. మహిళలంతా ఏకమై చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మోదీ ముఖ్యంగా ఎన్‌డీఏ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చారన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపు తామన్నారు. ఎస్‌ఈబీతో పాటు నార్కోటిక్ సెల్‌ను బలోపేతం చేసి గంజాయిని మూలాలతో సహా సమూలంగా లేకుండా చేస్తామన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి చింతామోహన్

## ఎన్‌డిఏ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం డౌటే

### దుగ్గరాజపట్నం పోర్టు పనులు వెంటనే ప్రారంభించాలి

### కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త** కేంద్రంలో బిజేపి ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుందా లేదా అన్నది నమ్మకం లేకుండా ఉందని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద దుగ్గరాజుపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దుగ్గరాజపట్నం ఓడరేవు పనులను ప్రారంభిస్తామని, అలాగే చంద్రబాబు పై కూడా ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని దుగ్గరాజపట్నం ఓడరేవు నిర్మాణంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. అలాగే విభజన చట్టంలో దుగ్గరాజపట్నం ఓడరేవు కూడా ఉందన్నారు.

## గుంతకల్లు-కాచిగూడ పాసింజర్ రైలు సహా తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు నెలపాటు రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 22 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం కారిడార్ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను నెల రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపారు. రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07671 ప్రత్యేక పాసింజర్ రైలును జులై 1 నుంచి 31 వరకు రద్దు చేశారు. బోధనన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక పాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను జులై 02 నుంచి ఆగస్టు 01 వరకు రద్దు చేశారు. కాచిగూడ ను ంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17693, రాచచూరు నుంచి గద్వాల వె ళ్లే నెంబర్ 07496 ప్రత్యేక పాసింజర్‌ను, గద్వాల నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07495 ప్రత్యేక పాసింజర్‌ను, రాయచూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17694 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07596, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను జులై 01 నుంచి 31 వరకు రద్దు చేశామన్నారు.

## మంత్రి నారాయణకు ఘన సన్మానం



**విజయవాడ.జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ ప్రణాళిక సంఘం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని పురపాలకశాఖా మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఎపి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ పురపాలక శాఖామాత్యులను కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించింది మంత్రివర్యులు స్పందించి ఉద్యోగస్తుల యొక్క ఏమైనా సమస్యలు ఉన్న యెడల నేరుగా కలిసి తెలియజేసినచో వెంటనే ఉద్యోగుల సమస్యలని పరిష్కరిస్తామని తెలియజేసినారు. అందు పై ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు మిక్కిలి సంతోషం తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. వెంకటేశ్వర రావు, ఉప అధ్యక్షులు సత్తార్ జనరల్ సెక్రటరీ పి. మోహన్ బాబు ట్రెజరర్:- వెంకట కృష్ణ అసోసియేట్ ఉప అధ్యక్షులు హరి దాసు, జోనల్ ప్రెసిడెంట్:- వసీం బేగ్ ఇతర సభ్యులు రంగ ప్రసాద్ , మధుసూధన్, వెంకటరావు. రమణ మూర్తి పాల్గొన్నారు.

## సమస్యలపై అసెంబ్లీ హౌస్ కీపింగ్ సిబ్బంది డిప్యూటీ సిఎంకు వినతి

### - సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపుతామని పవన్ హామీ

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసన సభలో పనిచేసే హౌస్ కీపింగ్ సిబ్బందిగా ఉన్న 154 మంది మహిళలు తమ సమస్యలను శనివారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. గత ఎనిమిదేళ్లుగా ఇక్కడే పనిచేస్తున్నామని, తాము అమరావతి ప్రాంత రైతు కూలీలమని తెలిపారు. శాసన సభ రెండో రోజు స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభకు ఉదయమే విచ్చేసిన పవన్‌కళ్యాణ్ అసెంబ్లీ ప్రాంగణమంతా కలియ తిరిగి పరిశీలించారు. అక్కడున్న సిబ్బందితో, సెక్యూరిటీతో సరదాగా మాట్లాడుతూ, వారితో మమేమయ్యారు. సిబ్బందికి ఫొటోలు ఇచ్చి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రతిఒక్కరినీ పలకరించారు. ఈసందర్భంగా శాసనసభ హౌస్‌కీపింగ్ సిబ్బంది డిప్యూటీ సిఎం పవన్‌కు తమ సమస్యలను చెప్పుకున్నారు. హౌస్‌కీపింగ్ సిబ్బందిమొత్తం అన్ని విభాగాల్లో కలిపి 154 మంది వరకు శాసన సభలో పనిచేస్తునానమని, రాజధాని ప్రాంత రైతు కూలీలమని ఇక్కడ పనిచేస్తున్నామని తెలిపారు. 8 సంవత్సరాల కింద రూ.6వేలకు ఉద్యోగంలో చేరామని, ఇపుడు రూ.10వేలు ఇస్తున్నారని అన్నారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ పరిధిలో ఉన్నామని తెలిపారు. అమరావతి రైతు కూలీలుగా ఉన్నందున నెలకు రూ.2500 భత్యం వచ్చేదని, తర్వాతి రోజుల్లో కీపింగ్ ఉద్యోగం ఉందని చెప్పి ఆ భత్యం నిలిపివేశారని అన్నారు.

## ఏసీబీ వలలో మధ్యవర్తి.. ఎస్సై పరార్..?

**రాయికల్, ప్రభాతవార్త :** మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజేందర్‌రెడ్డి అనే వ్యక్తి తన పశువుల కొట్టం మరమ్మత్తు పనుల కోసం తన టాక్టర్ ద్వారా ఈ నెల 11న ఇసుకను తరలించే క్రమంలో ఎస్సై అజయ్‌కు పట్టుబడగా, క్రైమ్‌నెంబర్ 187/2024యూ, సెక్షన్ 379, సెక్షన్ 21(1) ఎంఎండీఆర్ కింది కేసు నమోదు చేశారు. అట్టి ట్రాక్టర్‌ను విడిచిపెట్టేందుకు మధ్యవర్తి పుల్లూరి రాజు ద్వారా రూ. 50వేలు డిమాండ్ చేశారు. మధ్యవర్తి రాజు రూ.30వేలకు ఒప్పందం కుదుర్చగా, ఈ ఒప్పందంలో భాగంగా రూ. 15వేలు అప్పజెప్పగా కొంత మొత్తం తగ్గించమని బాధితుడు ప్రాధేయపడగా మరో రూ. 10వేలు ఇవ్వాలని తెలిపారు.

## చిన్నారిని కడతేర్చిన కసాయి తండ్రి

**నార్పల రూరల్, జూన్ 22 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో పావని (6) అనే ఆరేళ్ల చిన్నారిని కసాయి తండ్రి హత్య చేసి కొత్త బస్టాండ్ సమీపంలోని బావిలో పడవేసిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. జిల్లా ఎస్‌పి గౌతమిశాలి నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు. పావనిని హత్య చేసింది అమ్మాయి తండ్రి గణేష్‌గా పోలీసు విచారణలో వెల్లడైంది. దీంతో గణేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా చిన్నారి తనకు పుట్టలేదని తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారి జన్మించినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజు రోజుకు అనుమానం పెను భూతమై పావనిని హత్య చేసినట్లు తెలుస్తోంది. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం వుందని గణేష్ పోలీసుల విచారణలో తెలిపాడు. పావనిని స్కూల్‌లో చేర్పించే దగ్గర నుండి ప్రతి విషయంలో తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని గణేష్ పోలీసులకు వివరించాడు.

# గిరిప్రదక్షణలో భక్తులకు దివ్యానుగ్రహం



కోలాటం చేస్తున్న భక్తులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 22, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ శనివారం నిర్వహించారు. భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీ గంగా భవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు పల్లకిపై గిరిప్రదక్షణ గావిస్తూ నగర ప్రజలను అనుగ్రహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభించి కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంర్, సితార, కబేళా, పాలఎ ్యాక్టరి, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ, బ్రాహ్మణ వీది, గుండా శ్రీ అమ్మవారి ఆలయానికి ఉదయం 9 గంటలకు చేరుకున్నారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ సాగిన ఈ గిరిప్రదక్షణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన భేతాళనృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు, నృత్య, గాన, సంకీర్తనలు ఆధ్యాత్మిక శోభను వెదజల్లాయి. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలం దించారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా శివివానం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద నృత్యాంజలి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి నాట్యాచార్యులు హరి లోకేష్ శర్మ నేతృత్వంలో శిష్యబృందం నృత్య నీరాజనాలను సమర్పించారు. మహాగణపతిం, ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం, మూషికవాహన, చంద్రశేఖర్, అదివో అల్లదివో, చేరియశోదకు, సుధామయి, పరమశివ వాచకానూ, బ్రహ్మాంజలి, క్షీరాబ్దికన్యకకు, హిమగిరి తనయే, ఒకపరి ఒకపరి, నిగమానిగమాంతరంగ, అన్నపూర్ణే, కామాక్షిస్తోత్రం, మహిషాసుర మర్ధని స్తోత్రంలకు సమర్పించిన నృత్యం భక్తులను అలరించింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు వారిని అభినందించి సత్కరించి దుర్గమ్మ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి మూల నక్షత్రం సందర్భంగా నిర్వహించే శ్రీ సరస్వతి యాగాన్ని శనివారం నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై పాతరాజగోపురం వద్ద వున్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం వద్ద వైదిక సిబ్బంది వేదమంత్రాల నడుమ యాగాన్ని నిర్వహించారు. యాగానంతరం పూర్ణాహుతులు సమర్పించారు.



# అన్నదాన ట్రస్టులో రూ.1,800కోట్లు నిధులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదంకు దాతలు ఇచ్చిన విరాళాలు 1,800కోట్లు రూపాయలకు చేరింది. ఈ విరాళాల డిపాజిట్ల పై వచ్చే వడ్డీతోనే నిత్యం తిరుమలలో లక్షమందికిపైగా భక్తులకు నాణ్యతగాఅన్నప్రసాదం వడ్డిస్తున్నారు. 17వ శతాబ్ధంలోనే నాందిపలికిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా రోజువారీగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు అల్పాహారాలు, అన్నప్రసాద వితరణ చేస్తోంది. శ్రీవారి అపరభక్తురాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 17వ శతాబ్ధంలో తిరుమలలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. కొన్ని వేలసంవత్సరాల క్రిందట ఏటా వైశాఖ మాసంలో తిరుమలలో నృసింహజయంతి జరిపే వెంగమాంబ పదిరోజులపాటు అన్నప్రసాద వితరణ, చలివేంద్రాలు ఏర్పాటుచేసినట్లు చరిత్ర చెబుతోంది. ఇప్పుడు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులకు భోజనం స్వీకరించవచ్చు.

**-గతంలో స్వల్పధరలకు భోజనం:** శ్రీనివాసుడి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకుయ తొలినాళ్లలో 1933లో టిటిడి ఏర్పడిన తరువాత మూడుదశాబ్ధాల తరువాత స్వల్ప ధరలకే అల్పాహారాన్ని అందించే ఓ క్యాంటీన్‌ను ప్రారంభించారు. 1965కు ముందు ఇప్పటి అఖండ హరినామసంకీర్తన జరిగే మండపంలో క్యాంటీన్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ఇడ్లీ

**-నిరంతర యఙ్ఞంగా అన్నప్రసాద వితరణ**

10పైసలు, వడ 15పైసలు, టీ,కాఫీ 25పైసలు, మసాలా దోశ 40పైసలు, భోజనం 1.25రూపాయలకు విక్రయించేవారు. 1970 నుంచి 1980వరకు ఏఎన్‌సి ప్రాంతంలో ఓ కాటేజీలో ఎస్వీసిసి పేరుతో కాంప్లెక్స్ ప్రారంభించారు. ఇక్కడ కూడా స్వల్ప ధరలకే ఆహారపదార్థాలు విక్రయించారు. 1971లో ప్రముఖుల కోసం ఎస్వీ గెస్టుహౌస్‌లో అప్పటి ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా క్యాంటీన్‌ను ప్రారంభించారు. 1981నుంచి 1984వరకు ఆర్టీసి బస్టాండు కాంప్లెక్స్‌లో టిటిడి సెంట్రల్ క్యాంటీన్ ఏర్పాటుచేసి ప్లేట్‌మీల్స్ 1.75రూపాయలకు ,ఫుల్‌మీల్స్ 3రూపాయలకు విక్రయించారు.1980 జూన్ 5న అప్పటి ఇఒ పివిఆర్‌కె ప్రసాద్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. అప్పట్లోనే ప్రతినిత్యం ఐదువేల భోజనాలను విక్రయించేవారు.

**-1985లో రూ.10లక్షలతో అన్నప్రసాదం వితరణ:** తిరుమలలో భక్తుల సంఖ్యకు తగ్గట్లు అప్పట్లో ఉచిత అన్నప్రసాద వితరణకు టిటిడి శ్రీకారం చుట్టింది. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఉచిత అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఎల్వీ రామయ్య అనేభక్తుడు ఇచ్చిన 10లక్షల రూపాయలు విరాళాలతో టిటిడి ఉచిత అన్నప్రసాదానికి శ్రీకారం చుట్టింది. అప్పట్లో పరిమిత సంఖ్యలో మాత్రమే ఉచిత భోజనం లబించేది. శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలో ఉచిత భోజనం టోకెన్లు అందించేవారు. తొలుత రెండువేలమందికి మాత్రమే భోజనం అందించేవారు. ఆ తరువాత 20వేలమందికి పెరిగిది. ప్రస్తుతం లక్షమందివరకు భక్తులకు టిటిడి భక్తుల సేవలో తరిస్తోంది.

**-అన్నదానట్రస్టులో రూ.1800కోట్ల నిధులు:** టిటిడి తిరుమల అన్నప్రసాద ట్రస్ట్‌కు 1,800 కోట్ల రూపాయులు వరకునిధులు విరాళాల రూపంలో ఉన్నాయి.

ప్రస్తుతం సాధారణ రోజుల్లో లక్షమంది భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో 1.90లక్షలమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. 2018లో ఈ ట్రస్టు స్వయంసమృద్ధి సాధించడంతో టిటిడి గ్రాంటు ఆగిపోయింది.

## బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి



మంత్రి గొట్టిపాటి రవిని అభినందిస్తున్న దృశ్యం

**విజయవాడ, జూన్ 22, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని బిసిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ నూతన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను ఏపి విద్యుత్ శాఖ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు విద్యుత్‌శాఖలో బిసి ఉద్యోగుల సమస్యలను మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 రోజుల్లో మరల కలిసి సమస్యలపై చర్చిద్దామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి విద్యుత్‌శాఖ ఉద్యోగులు వెన్నుముక అని అందునా బిసి ఉద్యోగుల సమస్యలు ఏమున్నప్పటికి సమగ్రంగా పదిరోజుల్లో కలిసి చర్చిద్దామన్నారు. ప్రభుత్వ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ డిప్యూటి జనరల్ సెక్రటరీ కోసెట్టి అప్పారావు, ఈపిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు కె సాయిబాబా, ఏపిసి పిడిసి 1 అధ్యక్షులు యన్ పాపారావు, సంఘం జాయింట్ సెక్రటరీ బి నరసింహమూర్తి, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏపి బిసి సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేశన శంకర్రావు పాల్గొని మంత్రిని అభినందించారు.



## హోంమినిస్టర్ కాన్వాయ్‌లో అపశ్రుతి

### బిజెపి నేతకు తీవ్రగాయాలు

**తిరుపతి,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత కాన్వాయ్‌లో శనివారం రాత్రి అలిపిరి వద్ద అపశృతి చోటుచేసుకుంది. మంత్రిని కలసి సాదరస్వాగతం పలికేందుకు బిజెపి నేత ప్రభాకర్‌నాయుడు అలిపిరి వద్దకు వచ్చారు .ఆ సమయంలో కాన్వాయ్‌లో మంత్రిని కలసి దుశ్శాలువ కప్పేందుకు ప్రయత్నించగా అలిపిరి గరుడ సర్కిల్ వద్ద పక్కనే మరోకారు దూసుకెళ్లడంతో ప్రభాకర్‌నాయుడు కాలుపైకి చక్రం దూసుకెళ్ళింది. తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే చికిత్స కోసం రుయాకు తరలించారు.

## పరివారదేవతలకు అభిషేకాలు, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శని త్రయోదశి స ందర్భంగా శనీశ్వరునికి విశేష పూజలు,అభిషేకాలు జరిపించారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషా భిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఒ ధనపాల్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు ఇఒ ఆదేశాలతో పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వ రాల యంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపధ్యంలో తమిళ ణాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వ రాల యంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



విశేష అలంకరణలో శనీశ్వరస్వామి

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢ షాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.

## బాలికల అదృశ్యం కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర స్థాయిలో స్పందిస్తా: పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికల అదృశ్యం కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర స్థాయి చర్యలు తీసుకునే దిశలో స్పందిస్తానని ఏపీ డి.సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఏ స్టేషన్లలో ఈ తరహా కేసులు నమోదయ్యాయి, ఎన్ని పరిష్కారమయ్యాయి అనే అంశంపై తనకు వెంటనే సమాచారం కావాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఓ బాలిక మిస్సింగ్ కేసులో శనివారం ఉపముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. ఉపముఖ్యమంత్రిని ఆయన క్యాంపు కార్యాలయంలోను,చాంబర్‌లో పెద్ద సంఖ్యలో మహిళలు,ఇతరులు పలు సమస్యలపై కలుసుకుంటున్నారు,శనివారం ఈ క్రమంలో ఒక మహిళ ఆమెను కలిసారు.విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అని, ప్రేమ పేరుతో ట్రాప్ చేసి కొందరు కిడ్నాప్ చేసారని ఆరోపించారు.పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి వచ్చిన శివకుమారి పవన్‌కు తన గోడు విన్పించింది.కన్నీటి పర్యంతమైంది. మాచవరం పోలీసు స్టేషన్లలో తమ కుమార్తె అంశంలో ఫిర్యాదు చేసామన్నారు.తమ కుమార్తె జాడ తెలిసినా పోలీసులు పట్టించుకోవడం లేదని వాపోయింది. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్ మాచవరం సీఐకి ఫోన్ చేసి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు.,వెంటనే చర్యలు తీసుకున్నారు.ఇటువంటి సున్నితంశాల్లో జాప్యం ఏంటీ,ఎందుకు ఇలా చేస్తున్నారు అంటూ మండిపడ్డారు.తక్షణం కేసును పరిష్కరించాలనానఓనరు.జనసేన నాయకులు, బాధితులను మాచవరం పోలీస్ స్టేషన్ పంపించారు.

## రాజధాని నిర్మాణం సాకారం కాబోతోందని ఇంద్రకీలాద్రికి కాలినడకన రాజధాని రైతులు

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అనూహ్య మెజారిటీతో అధికారంలోకి రావటంతో అమరావతి ప్రాంత రైతులు బెజవాడ ఇంద్రకీలాద్రికి కాలినడకన బయలుదేరనున్నారు. ఈమేరకు ఆదివారం తెల్లవారుజామను 4 గంటలకు రాజధాని ప్రాంత నుంచి కాలినడకన ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారిని దర్శించుకోనున్నారు. 29 గ్రామాలకు చెందిన రైతులు, మహిళా రైతులు, రైతు కూలీలు పెద్దఎత్తున దుర్గమ్మను దర్శించుకోవటానికి సమాయత్తమయ్యారు. ఈమేరకు తుళ్లూరు నుంచి పొంగళ్లు నెత్తిన పెట్టుకుని కాలినడకన ఇంద్రకీలాద్రికి పయనమవుతునానరు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావటం చంద్రబాబు సిఎం కావటంతో వారిలో రాజధాని అమరావతి ఆశలు చిగురించాయి.

రాజధాని నిర్మాణం సాకారం కానుందని పేర్కొంటూ దుర్గమ్మకు మొక్కులు చెల్లించేందుకు పెద్దఎత్తున తరలివెళుతున్నారు.

# యువతి అత్యాచారం, హత్య కేసులో నిందితుల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
## - 48 గంటల్లో కేసు చేధించిన చీరాల రూరల్ పోలీసులు



**చీరాల, జూన్ 22, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన చీరాల మండలం ఈపురుపాలెంలో జరిగిన మహిళ అత్యాచారం హత్య ఘటనకు సంబంధించిన నిందితులను 48 గంటల్లో అరెస్టు చేసి కేసును చేధించారు. చీరాల రూరల్ పోలీసులు సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో బాపట్ల జిల్లా వకుల్ జిందాల్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 21న శుక్రవారం ఉదయం చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈపురుపాలెం గ్రామంలో సీతారాంపేట వద్ద జరిగిన యువత లైంగిక దాడి ఆపై హత్య కేసును సవాలుగా తీసుకొని మా పోలీసు వారు 48 గంటల్లో కేసును చేధించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హతురాలు ఇంటర్ వరకు చదువుకొని ఇంటి వద్ద కుట్టు మిషన్ కుట్టుకుంటూ తన కుటుంబంను పోషిస్తూ ఉన్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం సుమారు 5.45 గంటల సమయంలో హతురాలు తన ఇంటికి దగ్గరలో ఉన్న రైలు పట్టాల సమీపానికి బహిర్భూమికి వెళ్ళగా ఎంతకి తిరిగి రాకపోవడంతో ఆమె కోసం వెతకగా నేర స్థలంలో హతురాలు చనిపోయి శరీరంపై బట్టలు లేకుండా రక్తం ముక్కుల నుండి కారుతూ కనిపించింది. గుర్తు తెలియని వారు హతురాలిని మానభంగం చేసి చంపి ఉంటారని... మంజుల కామాక్షి తీసిన రిపోర్టు మేరకు చీరాల రూరల్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. మత్తుకు బానిసైన నిందితులు జూన్ 21ఉదయం రైల్వే ట్రాక్ సమీపంలో బహిర్భూమికి వెళ్లిన యువతిని ఇద్దరు నిందితులు బలవంతంగా చెట్ల పొదలలోకి తీసుకొని వెళ్లి నోరు మూసి బలవంతంగా అత్యాచారం చేసి అనంతరం ముఖంపై దాడి చేసి నోరు ముక్కు మూసి హత్య చేశారని, వారికి మరొక వ్యక్తి సహకరించారని ఆయన అన్నారు. ఏ1 ముద్దాయి దేవరకొండ విజయ్ మీద చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయని, ఇందులో ఒకటి మర్డర్ కేసు అతనిపై రూరల్ పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ నమోదైనట్లు చెప్పారు. ఏ3 ముద్దాయి దేవరకొండ శ్రీకాంత్ మీద చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయి. ఇందులో ఒకటి మర్డర్ కేసు ఇంకొకటి అటెంప్ట్ మర్డర్ కేసులు నయోదై ఉన్నాయని తెలియజేశారు. ఈ కేసులలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేకు కేరళ డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో యువతపై జరిగిన హత్యాచారం మరియు హత్య కేసును దర్యాప్తు సాగించి చీరాలలో నిమ్మగడ్డ సత్యనారాయణ వారి తల్లిదండ్రులు ఇతర సాక్షులను చెప్పిన సమాచారం ఆధారంగా నేర స్థలాన్ని పరిశీలించి భౌతిక సాక్షాదారులను పరిగణలోకి తీసుకొని ముద్దాయి దేవరకొండ విజయ్ దేవరకొండ శ్రీకాంత్, కారంకి మహేష్‌లను నేరం చేసినట్లు నిర్ధారించుకొని 22వ తేదీ శనివారం సాయంత్రం 7గంటలకు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

# జగ్గయ్యపేటలో యాభై మందికి డయేరియా

## బాధితులను పరామర్శించిన వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి



డయేరియా సమస్య గురించి వెలగపూడి సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండటం, ఇప్పటికే ముగ్గురు అనారోగ్యంతో డయేరియా లక్షణాలతో మృతి చెందటంతో గ్రామీణప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో డయేరియా లక్షణాలతో శనివారం ఉమ్మినేని రంగయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. శాంతినగర్‌లో ఒక వాచ్‌మెన్, చిల్లకల్లు గ్రామంలో ఒక రిక్షా కార్మికుడు వాంతులు, విరోచనాల కారణంగా రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఇప్పటి వరకు దాదాపు 50 మంది డయోరియా బారినపడినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని డయోరియా బాధితులను ఇప్పటికే కలుసుకుని ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలపై సమీక్షించారు. శనివారం వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి జగ్గయ్యపేట విచ్చేసి బాధితులను కలుసుకుని వైద్యాధికారుల బృందంతో సమీక్షించారు. ఈసందర్భంగా షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు పద్మావతిని ప్రభుత్వవైద్యశాలలో కలుసుకుని తమ గ్రామంలో విస్తరించిన డయోరియా గురించి విన్నవించారు. నియోజకవర్గంలో విస్తరించిన డయేరియా సమస్యల గురించి శనివారం వెలగపూడి సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలుసకున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సమస్య తీవ్రత గురించి వివరించారు. దీంతో ఈనెల 23వ తేదీన జగ్గయ్యపేటకు మంత్రి సత్యకుమార్ యాదవ్ విచ్చేస్తానని రాజగోపాల్‌కు హామీ ఇచ్చినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయ సిబ్బంది మీడియాకు తెలిపారు. కలుషిత నీరు సేవించటం వలన డయేరియా సోకినట్లు భావిస్తున్న వైద్యాధికారులు ప్రభుత్వవైద్యశాలలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం కొందరిని విజయవాడకు తరలించారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎంఎల్‌ఏ రాజగోపాల్, జిల్లా వైద్యాధికారిణి సుహాసిని ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి అందుతున్న వైద్యసేవలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. వైద్యాధికారులు డాక్టర్ హరీష్, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకట్రావు, రమేష్ డయోరియా బాధితులకు వైద్యసేవలు కొనసాగిస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన షేక్ రేష్మా, జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన నాగమణి డయేరియాతో తీవ్ర అస్వస్థతతకు గురికాగా విజయవాడ గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.

# పామాయిల్‌కు టన్ను రూ.15 వేలు చేయాలి

## కేంద్ర వ్యవసాయ మంత్రికి తుమ్మల లేఖ

**హైదరాబాద్,జూన్ 22, ప్రభాతవార్త:** పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కనీస హామీ ధరగా టన్నుకు 15 వేల రూపాయలు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కేంద్రానికి ఆయన లేఖ రాశారు. ఇందుకు గాను క్రూడ్ పామాయిలన ధర కనీసం టన్నుకు లక్ష రూపాయలు ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా ముడి పామాయిల్ ధరలు స్థిరీకరించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ గెల ధర టన్నుకు 13,438 రూపాయలుగా ఉందని, ఇది రైతులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. పామాయిల్ ధరలు తగ్గిపోవడంతో ఖమ్మం జిల్లాలో పలువురు రైతులు తమ తోటలను తొలగించి, ప్రత్యమ్నాయ పంటల వైపు దృష్టిసారించారని చెప్పారు. రాష్టంలో ఏడాది కాలంలో 2 లక్షల ఎకరాలను పామాయిల్ సాగు కింద తీసుకు రావడం జరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం 31 జిల్లాల్లో ఈ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. అంతేకాకుండా మొక్కలు పెంచేందుకు ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 44నర్సరీలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

# నేతగా కృష్ణదేవరాయలు

>> ఈసమావేశంలో పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన అంశాలు, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు,ప్రాజెక్టులు, పథకాలు తీసుకువచ్చేలా కృషిచేయాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని సభ్యులందరూ వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఈసారి లోక్ సభలో తెలుగుదేశంకు 16 ఎంపీల బలం ఉన్నందున రాష్ట్రానికి ఎక్కువ నిదులు, మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. దేశంలోనే టాప్ 10 విశ్వవిద్యాలయాలు, అసుపత్రులు, పరిశ్రమలకు రాష్ట్రానికితీసుకొచ్చేలా కృషిచేయాలని అన్నారు. ప్రతి ఎంపి కేంద్రంలో ఒక శాఖతో , అదేశాఖతో రాష్ట్రంలో కూడా సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కేంద్ర పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ఎంపీలు పనిచేయాలని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలని అన్నారు. వీటితోపాటుగా విభజన చట్టంలోని హామీల అమలుకు కృషిచేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున సేంద్రియ వ్యవసాయం నిర్వహించి ప్రోత్సహించామనాననరు. ఉపాధి హామీ కింద గతంలో రికార్డుస్థాయిలో రాష్ట్రంలో రహదారులు నిర్మించామని, కేంద్ర పథకాలతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. ఇపుడుకూడా రహదారులు, ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేకదృష్టి సారించి మరింత లబ్ది చేకూర్చేలా కృషిచేయాలన్నారు.

రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారులు, పొరుగు రాష్ట్రాలతో అనుసంధానమై ఉన్న రహదారుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసేలా కృషిచేయాలని చంద్రబాబు సూచించారు. ఈ భేటీలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, కోశాధికారిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,పార్లమెంట్ పార్టీ విప్‌గా గంటి హరీష్‌ను నియమించారు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పార్టీ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# కొట్లాటలెందుకు?

>>ఉండాలనుకోకుండా గాంభీర్యంగా ఉండాలన్నారు.సభలో వివిధ అంశాలు చర్చకు వస్తాయన్నారు.వాదోపవాదులుంటాయి.అవి స్ఫూర్తిదాయకం ఉండాలన్నారు.ఒక అంశంపై చర్చ జరుగుతునే మంచి జరుగుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు.ఇన్ని దశాబ్దాల్లో ప్రజలు మీ వాడివేడి చూసారన్నారు.ఇన్నాళ్లు ప్రజలు మీ వాగ్దాటి చూసారు.ఇవాళ్టి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్రపురోభివృద్దిని ఆపేసింది.భాష మనసులను కలపడానికి,విడగొట్టడానికి కాదన్నారు.ఎంత జటిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు.రైతులు,కౌలు రైతులు,మహిళల,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చట్టసభలో చర్చ జరగాలన్నారు.పంచాయతీరాజ్ మంత్రిగా రెండు పర్యాయాలు మీరు తీసుకుని వచ్చిన సంస్కరణలపై అధ్యయనం చేస్తానన్నారు.సభలో ప్రసంగించడం తనకు ఇది మొదటి పర్యాయం,సభా గౌరవాన్ని చాలా చక్కగా నిర్వహించాలని అయ్యన్నపాత్రుడిని కోరారు.ఇక జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల నిన్న తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సభలకు హాజరైన పవన్‌కు జనసేన,టిడిపి, బిజెపి ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.ఆయన సభా ప్రాంగణంలోకి అడుగుపెడుతునూ ఒక రకమైన ఉద్విగ్నతకు లోనయ్యారు.కొద్ది సేపు తన శైలిలో మెడపై చేయివేసుకుని,ఆయన ప్రాంగణంలో నిలబడ్డారు.ఎంతో ఉత్సాహంగా ఆయన సభలోకి అడుగు పెట్టేందుకు ముందుకు అడుగులు వేసారు.అసెంబ్లీలో ఆయన చంద్రబాబుతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు,ఆయనతో ప్రోటెం స్పీకరు ప్రమాణ స్వీకారం చేయించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 70వేలకుపైగా మేజార్టీతో గెలుపుపొందారు.అసెంబ్లీలో పవన్ నేడు అడుగుపెట్టడానికి ఒక విశిష్టత ఉంది.పవన్ కల్యాణ్ టీడీపీ.బీజెపీలతో పొత్తులో భాగంగా 21 స్థానాలకు పోటీ చేసింది.ఈ స్థానాలన్నింటిని గెలుచుకున్నాయి.21 మంది ఎమ్మెల్యేలతో 21వ తేదిన అసెంబ్లీలో అడుగుపెట్టారు. పవన్ కల్యాణ్‌కు ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి హోదాతో పాటు పలు పంచాయతీరాజ్.సాంకేతిక విజ్ఞానం తదితర కీలక మంత్రిత్వశాఖలు లభించాయి,ఆయనతో పాటు జనసేన ఎంఎల్‌ఏలు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్‌కు మంత్రిపదవులు దక్కాయి. 2014 మార్చి14న జనసేన పార్టీని స్థాపిస్తున్నట్లుగా ఆ పార్టీ వ్యవస్థాపకుడు,సిని హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రకటించారు.ఈ పార్టీ 2014 అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతు ప్రకటించింది.2019లో జనసేన,వామపక్షాలు,బిఎస్పీతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. అయితే పవన్ గాజువాక,భీమవరం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.తరువాత ఈ పర్యాయం ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో కలిసి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు.వాస్తవానికి కూటమి విజయంలో కీలకంగా పవన్ నిలిచారు.ఎన్నికల ప్రచారంలో ఆయన కూటమి కార్యకర్తల్లో కొత్త జోష్ నిలిపారు.చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో అరెస్ట్ చేసినప్పుడు ఆయన మొత్తం జనసేన,టీడీపీ క్యాడర్‌లో సమరోత్సాహాన్ని కలిగించారు. పిఠాపురం నుంచి ఆయన అసెంబ్లీకి పోటీ చేసి, రాజకీయాల్లో కాకలు తీరిన వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి వంగా గీతపై ఆయన 70వేల ఓట్లపైగా మెజార్టీతో గెలుపొందారు.అసెంబ్లీకి ఆయన అడుగుపెడుతున్న సన్నివేశం పట్ల ఆయన కుటుంబసభ్యులు ఆనందాన్ని ఉత్సాహంగా పంచుకున్నారు,ఆయన సోదరుడు నాగబాబు అసెంబ్లీ అడుగుపెట్టిన ఘటన, ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం చూస్తుంటే సంతోషంగా ఉందని ఎక్స్‌వేదికలో ట్వీట్ చేసారు.నాగబాబు గ్యాలరీలో ఉండి తమ్ముడి ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించారు.ఇక పవన్ కల్యాణ్‌ను అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఆలింగనం చేసుకున్నారు. శాసనసభతొలిరోజున, మలిరోజున పవన్ కల్యాణ్ ఆకట్టుకున్నారు.

# పాలనను పరుగులు పెట్టించాలి

**విధులకు వన్నె తెచ్చేలా మెలగాలి**

**గంజాయిపై ఉక్కుపాదం మోపాలి**

**వర్షాకాలంలో అన్నిశాఖలు అప్రమత్తంగా ఉండాలి**

**ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులదే**

**సమీక్షా సమావేశంలో అధికారులకు సీతక్క దిశానిర్ధేశం**

**మహబూబాబాద్,జూన్22,ప్రభాతవార్త:** మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి



ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో మంత్రికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీ నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ఘన స్వాగతం పలికారు. పంచాయతీరాజ్, విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, రెవెన్యూ, సంక్షేమ శాఖలతో పాటు మొత్తం 14శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసినందున పాలనను పరుగులు పెట్టించాలని సూచించారు. రాజకీయ పరమైన కారణాలతో ఈ దఫా మూడు నెలల పాటు చాలా సమస్యలు పెండింగ్‌లో ఉండిపోయాయని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారులు పరుగులు పెట్టి పనిచేస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావన్నారు. మహబూబాబాద్ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులపైనే ఉందన్నారు. ఉద్యోగులుగా కాకుండా ప్రజా సేవకులుగా పనిచేస్తేనే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు అందుతున్నందున వాటి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్‌రామ్మోహన్‌రెడ్డి, డిఎఫ్ఓ విశాల్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి కార్యాచరణ: మంత్రి సురేఖ

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఏకో టూరిజం(ప్రకృతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని అటవీ, పర్యాటరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్యప్రాణు లకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఏకో టూరిజం పాలసీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ ఆధ్వర్యంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రి యాల్‌తో పాటు పిసిసిఎఫ్‌లు పర్గెయిన్, సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపాల్, ఏకో టూరిజం డైరక్టర్ రంజిత్‌తో పాటు ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, క్షితిజ, ఇమ్రాన్‌సిద్ధి, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీదేవిరావు, శి ఆశిష్‌సింగ్, నవీన్‌రెడ్డి, సిద్ధార్ వి సింగ్, కృష్ణగౌడ్, రాహుల్ కె జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ



శనివారం సచివాలయం సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖకు మొక్కను బహూకరిస్తున్న అధికారులు

రాష్ట్రాన్ని సరికొత్తగా ఆవిష్కరించనున్నామని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 సర్క్యుట్‌లలో 40 ఏకో టూరిజం స్పాట్‌ను గుర్తించినట్లు తెలిపారు. అడ్వెంచర్, రిక్రీయేషన్, ఆధ్యాత్మిక, వారసత్వం, సినీ, వెడ్డింగ్, నేచర్ అండ్ వైల్డ్ లైఫ్ హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర వాటికి ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఒడిషా, కర్నాటక రాష్ట్రాలలో అమలవుతున్న వాటిని గమనించి అక్కడి పరిస్థితులను బేరిజు వేసుకుని ఇక్కడ అత్యుత్తమ ఏకో టూరిజం పాలసీకి రూపకల్పన చేయాలని ఆదేశించారు. ఏకో టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసేందుకు పిపిపి పద్దతిలో నిధులను సమీకరించాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన నది అయిన గోదావరి నదీపరివాహక ప్రాంతంలోనూ, జల పాతాలు, నీటి వనరులున్న ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకో టూరిజంపాలసీని రూపొందించే దిశగా కన్సల్టేటీవ్ కమిటీ ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ సమావేశంలో క్రోడీకరించిన సమాచారాన్ని సిఎం దృష్టికి తీసుకుని పోయి విధి విధానాలు ఖరారు చేసిన తరువాత మరోసారి కన్సల్టేటీవ్ కమిటీ సమావేశం అవుతుందని మంత్రి స్పష్టం చేశారు.


# ఎకో టూరిజం అభివృద్ధికి కార్యాచరణ: మంత్రి సురేఖ

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఏకో టూరిజం(ప్రకృతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని అటవీ, పర్యాటరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్యప్రాణు లకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఏకో టూరిజం పాలసీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ ఆధ్వర్యంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రి యాల్‌తో పాటు పిసిసిఎఫ్‌లు పర్గెయిన్, సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపాల్, ఏకో టూరిజం డైరక్టర్ రంజిత్‌తో పాటు ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, క్షితిజ, ఇమ్రాన్‌సిద్ధి, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీదేవిరావు, శి ఆశిష్‌సింగ్, నవీన్‌రెడ్డి, సిద్ధార్ వి సింగ్, కృష్ణగౌడ్, రాహుల్ కె జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సరికొత్తగా ఆవిష్కరించనున్నామని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 సర్క్యుట్‌లలో 40 ఏకో టూరిజం స్పాట్‌ను గుర్తించినట్లు తెలిపారు. అడ్వెంచర్, రిక్రీయేషన్, ఆధ్యాత్మిక, వారసత్వం, సినీ, వెడ్డింగ్, నేచర్



శనివారం సచివాలయం సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖకు మొక్కను బహూకరిస్తున్న అధికారులు

అండ్ వైల్డ్ లైఫ్ హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర వాటికి ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఒడిషా, కర్నాటక రాష్ట్రాలలో అమలవుతున్న వాటిని గమనించి అక్కడి పరిస్థితులను బేరిజు వేసుకుని ఇక్కడ అత్యుత్తమ ఏకో టూరిజం పాలసీకి రూపకల్పన చేయాలని ఆదేశించారు. ఏకో టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసేందుకు పిపిపి పద్దతిలో నిధులను సమీకరించాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన నది అయిన గోదావరి నదీపరివాహక ప్రాంతంలోనూ, జల పాతాలు, నీటి వనరులున్న ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకో టూరిజంపాలసీని రూపొందించే దిశగా కన్సల్టేటీవ్ కమిటీ ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ సమావేశంలో క్రోడీకరించిన సమాచారాన్ని సిఎం దృష్టికి తీసుకుని పోయి విధి విధానాలు ఖరారు చేసిన తరువాత మరోసారి కన్సల్టేటీవ్ కమిటీ సమావేశం అవుతుందని మంత్రి స్పష్టం చేశారు.


# ఉప్పల్ భగాయత్‌లో శృతి మించుతున్న పోకిరీల ఆగడాలు

## ప్రేమికుల నుంచి డబ్బులు వసూలు : ఐదుగురి రిమాండ్

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 22 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో పోకిరీల అగడాలు శృతి మించుతున్నాయి. సుమారు 870 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేఅవుట్‌లో చాలా ప్లాట్‌లలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ అనేక హోటల్స్, ఇతర వ్యాపార సంస్థలు ఏర్పాటు చేశారు. అయితే దీనిని అదునుగా తీసుకుని కొందరు పోకిరీలు రాత్రి వేళ ఇక్కడికి వచ్చే జంటలు, ఇతరులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు గత కొద్ది రోజులుగా ఫిర్యాదులు ఉన్నాయి. సిఐ ఎలక్షన్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో ఈనెల 16వ తేది రాత్రి నగరంలోని కొండాపూర్‌కు చెందిన ఒక జంట కారులో వచ్చి భగాయత్‌లో కామకలాపాలు చేస్తుండగా పీర్జాదిగూడకు చెందిన అమర్, మారుతీ, సాయిచరణ్, శేషావలీ, ఉదయ్ అనే వ్యక్తులు వీడియోలు తీసి వారిని బెదిరించినట్లు సమాచారం. ఐదుగురు యువకులు వీరిని బెదిరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. దీంతో కారులో వచ్చిన జంట వెంటనే 100కు ఫిర్యాదు చేయగా వీరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. కాగా కేసు విచారణ చేస్తున్న ఎస్ఐ శంకర్ ఇరువర్గాలకు రాజీ పడుతామని చెప్పడంతో మరుసటి రోజు రమ్మని పంపించినట్లు తెలిసింది. ఈ కేసులో ఓ కార్పొరేటర్ సోదరుడు మధ్యవర్తిగా ఉండి జంటకు, నిందితులకు మధ్య రాజీ కుదిర్చేం దుకు ప్రయత్నించినట్లు సమాచారం. కాగా నిందితులు తీసిన వీడియోలు డిలీట్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడంతో పోలీసులు ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి ఈనెల 19వ తేదిన అదుపులోకి తీసుకుని పిటీ కేసు పెట్టి రిమాండ్ చేశారు. ఇదే క్రమంలో నిందితుల నుంచిఎస్ఐ పేరు చెప్పి సంతోష్, శివ అనే మధ్యవర్తులు రూ.2లక్షల 70వేలు వసూలు చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించారు. ఉప్పల్ భగాయత్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శంకర్‌ను డిసిపి ఆఫీసుకు అటాచ్ చేసినట్లు మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి తెలిపారు. నిందితుల నుంచి మధ్యవర్తులు డబ్బులు వసూలు చేసినట్లు చెబుతున్నారని, ఎస్ఐ పాత్ర గురించి విచారణ చేస్తున్నారని పోలీసులు తెలిపారు. గతంలో ఉప్పల్ భగాయత్‌లో ఒక రౌడీషీటర్ కత్తితో గాయపర్చుకున్న కేసుతోపాటు, ఉప్పల్ ఆదిత్య ఆసుపత్రి వద్ద ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ ప్రజల నుంచి డబ్బులు సేకరించి పరారీ అయిన కేసులో కూడా పోలీసులపై ఆరోపణలు ఉన్నాయి.

# కేంద్రానికి రూ.6,959 కోట్ల ఎస్‌బిఐ డివిడెండ్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** దేశ బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిడెండ్ కింద కేంద్రానికి భారీ మొత్తంలో 6,959.29 కోట్ల రూపాయలను చెల్లించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తానికి గాను చెక్కును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖారా అందించారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ కేంద్ర ప్రభుత్వానికి 5,740 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను చెల్లించింది. దీంతో దాని కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించడం విశేషం.

కాగా ఎస్‌బిఐతో పాటు,

ఈ ఏడాది మార్చి నెలాఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్స రానికి

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 857.16 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించింది.

23-6pg10.qxd:23-6pg10.qxd 01/01/01 8:28 AM Page 1



# వెస్టిండీస్ ఆల్‌రౌండ్ షో

## 9 వికెట్ల తేడాతో విక్టరీ.. వరల్డ్ కప్ సెమీస్ నుండి అమెరికా ఔట్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, సూపర్ 8లో వెస్టిండీస్ బోణీ కొట్టింది. అమెరికాను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి సెమీస్‌కు వెళ్లకుండా ఇంటి దారి పట్టించింది. అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే ఛేదించింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ వేదికగా టాస్ గెలిచిన వెస్టిండీస్ అమెరికాను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించింది. బ్యాటింగ్ చేసిన అమెరికా 19.5 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లు పసికూన అమెరికాకు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బంతులేస్తూ వికెట్లు పడగొట్టారు. అమెరికా జట్టు ఓపెనర్లలో స్టీవెన్ టేలర్ 7 బంతుల్లో 2 పరుగులతో పూర్తిగా నిరాశపరచగా, ఆండ్రీస్ గౌస్ 16 బంతుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. వన్‌డౌన్ బ్యాటర్ నితీష్ కుమార్ 19 బంతుల్లో 20 పరులుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వాళ్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్క్‌ను అందుకోలేకపోయారు. ఆరోన్ జాన్స్ 11 బంతుల్లో 11 పరుగులు, కోరే ఆండ్రసన్ 15 బంతుల్లో 7 పరుగులు, మిలింద్ కుమార్ 21 బతుల్లో 19 పరుగులు, వ్యాన్ సచల్‌క్వాక్ 17 బంతులోలన 18 పరుగులు, నోత్స్ కింజీ 1 పరుగు చేయగా, హర్మీత్ సింగ్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ఈ క్రమంలో కేవలం 128 పరుగులకు మాత్రమే పరిమితమైంది. వెస్టిండీస్ బౌలర్లలో పేసర్లు ఆండ్రీ రసెల్ 3 వికెట్లు, అల్జారీ జోసెఫ్ 2 వికెట్లు పడగొట్టగా, స్పిన్నర్లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోస్టన్ చేజ్ 3/19తో పొదుపుగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీయగా, గుడకేశ్ మోటీకి 1 వికెట్ దక్కింది. ఇక లక్ష్య ఛేదనలో అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే అధిగమించింది. విండీస్ ఓపెనర్ షాయ్ హోప్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 39 బంతుల్లోనే 4 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 14 బంతుల్లో 15 పరుగులు, 2 ఫోర్లు, నికోలస్ పూరన్ 12 బంతుల్లో 27 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా నిలిచాడు. షాయ్ హోప్‌తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

**విండీస్‌కు సజీవంగా సెమీస్ ఆశలు**

సొంత గడ్డపై జరుగుతున్న సూపర్-8 మ్యాచ్‌లలో గ్రూప్ 2లో భాగైన వెస్టిండీస్ తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. ఈ క్రమంలో తమ రెండో మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసిన కరేబియన్ జట్టు అమెరికాను ఓడించి జయభేరి మోగించింది. షాయ్ హోప్ విధ్వంసకర ఇన్నింగ్స్ కారణంగా కేవలం 10.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వెస్టిండీస్ నెట్ రన్ రేటును +1.814తో భారీగా పెంచుకుంది. గ్రూప్-2లో 4 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.625తో టాపర్‌గా దక్షిణాఫ్రికా, 2 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.412తో ఇంగ్లండ్ ఉండగా, అమెరికాపై గెలుపుతో వెస్టిండీస్ ఆ రెండు జట్ల కంటే మెరుగైన స్థితిలో నిలిచింది. అంతేకాకుండా టీ 20 వరల్డ్ కప్ సెమీస్ ఆశలను సజీవం చేసుకుంది. ఇదే సమయంలో అమెరికా ఆడిన రెండింట ఓడి టోర్నీ నుండి దాదాపు నిష్క్రమించింది.

# వరల్డ్‌కప్‌లో భారత్ మహిళా ఆర్చర్లకు గోల్డ్ మెడల్



**ఢిల్లీ:** వరల్డ్ కప్‌లో భారత్ ఆర్చరీ స్టార్ త్రయం సురేఖ, అదితి, పర్నీత్ గోల్డ్ మెడల్ సాధించింది. టర్కీ వేదికగా వరల్డ్ కప్‌లో మహిళల కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో ఎస్తోనియాతో శనివారం జరిగిన మ్యాచ్ మూడో స్టేజ్‌లో నెగ్గిన వెన్నం సురేఖ, అదితి స్వామి, పర్నీత్ కౌర్‌లకు వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ త్రయం ఎస్తోనియాకు చెందిన టాప్ సీడ్ లిసెల్ జాట్మా, మీరీ మరితా, మారిస్ టెట్స్‌మన్‌తో తలపడి 232-229 తేడాతో నెగ్గారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్, మేలో షాంఘైలో జరిగిన వరల్డ్ కప్ స్టేజ్ 1, స్టేజ్ 2లోనూ ఈ త్రయం స్వర్ణ పతకం సాధించడం విశేషం.

# టెన్నిస్ టోర్నీ సెమీస్‌లో తెలంగాణ ప్లేయర్ సహజ




**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీలో తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. అమెరికాలోని కన్సాస్ రాష్ట్రంలోని విచిటా సిటీలో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలోలో భాగంగా జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లోసహజ6-1, 6-1తో పోలాండ్‌కు చెందిన ఒలీవియా లిన్సెర్‌పై విజయం సాధించింది. గంటా 44 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదు సార్లు బ్రేక్ చేసింది.

# యూరోప్ ఫుట్‌బాల్ ఛాంపియన్స్ ఫైనల్లో స్పెయిన్



**ఢిల్లీ:** యూరోపియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో స్పెయిన్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి చేరుకుంది. ఇప్పటికే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మూడుసార్లు విజేత స్పెయన్ తాజాగా నాకౌట్‌కు చేరకుంది. జర్మనీలోని గెల్సెన్‌కిర్చెన్‌లో జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో స్పెయిన్ 1-0తో డిఫెండింగ్ ఛాంప్ ఇటలీపై విజయం సాధించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకువెళ్లింది. 55వ నిముషంలో రికార్డో కలఫియోరి స్పెయిన్ విన్నింగ్ గోల్ అందించాడు. అలాగే ఇంగ్లండ్, డెన్మార్క్ మధ్య జరిగిన గ్రూప్-సి మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. ఇక గ్రూప్-ఈ పోరులో ఉక్రెయిన్ 2-1తో స్లోవేకియాను ఓడించింది. మరోవైపు కోపా అమెరికా టోర్నీలో డిఫెండింగ్ ఛాపియన్ అర్జెంటీనా శుభారంభం చేసింది. గ్రూప్-ఎ మ్యాచ్‌లో 2-0తో కెనడాపై గెలిచింది. జులియన్ అల్వారెస్ 49వ నిముషం, లుటారో మార్టినెజ్ 88వ నిముషంతో చెరో గోల్ చేశారు. ఈ రెండు గోల్స్‌కు కెప్టెన్ లియోనల్ మెస్సీ సపోర్టు ఇచ్చాడు.

# ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులే లక్ష్యం

## క్రికెట్, కబడ్డీ, చెస్ క్రీడలు చేర్చే ఆలోచన

## ఒలింపిక్స్ కమిటీతో ఇండియా చర్చలు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఒలింపిక్స్-2036 క్రీడలకు గాను ఆతిథ్య హక్కులు దక్కించుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దీనికి సంబంధించి అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ (ఐఒసీ)తో హోస్టింగ్ బిడ్ గురించి కీలక చర్చలు త్వరలో జరగనున్నాయి. ఈ హోస్టింగ్ బిడ్ దక్కించుకునేందుకు భారత్ క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఒసి) ఒక సమగ్ర నివేదికను సైతం సిద్ధం చేసింది. అంతేకాకుండా ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్, కబడ్డి, చెస్, ఖోఖో, స్క్వాష్, యోగాలను చేర్చాలనే ప్రతిపాదనతో ఉంది. ఒలింపిక్స్ హక్కులు, కొత్త క్రీడలను చేర్చే అంశాలపై 2024 పారిస్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీతో భారత్ కీలక చర్చలు జరపనుంది. ఒక వేళ భారత్ 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు పొందినట్లయితే ఈ 6 రకాల క్రీడలను ఒలింపిక్స్‌లో ప్రదర్శించ అవకాశం కలుగనుంది. ఫలితంగా ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య కూడా పెరిగే వీలుంటుంది. అయితే ఆతిథ్య హక్కులు పొందడం అంత సులువేం కాదు. హోస్టింగ్ రైట్స్ కోసం ఇప్పటికే భారత్‌తో పాటు, ఇండోనేషియా, పోలెండ్, మెక్సికో, టర్కీ దేశాలు బిడ్ వేసే పనిలో ఉన్నాయి. దీంతో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు సాధించకోవడంలో ఆయా దేశాలతో భారత్ పోటీ పడాల్సి ఉంటుంది. కాగా వచ్చే ఏడాది అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీకి కొత్త అధ్యక్షుని ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నిక తర్వాతే ఆతిథ్య హక్కులపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అంతర్జాతీయ ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం ఆతిథ్య దేశానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ క్రీడలను చేర్చాలని ప్రతిపాదించే హక్కు ఉంటుంది. ప్రతిపాదించే క్రీడలు ఆ దేశంలో బాగా ప్రసిద్ధి చెంది, మిగిలిన ఖండాల్లోనూ ఆ ఆటలు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ఒలింపిక్స్ ఆతిద్య హక్కుల బిడ్ విజయవంతం అయితే ప్రతిపాదించిన ఈ 6 ఈవెంట్లను 2032 ఒలింపిక్స్‌లో భారత్ ప్రవేశపెట్టనుంది.

# అఫ్ఘాన్‌తో భారత్ హోం మ్యాచ్‌లు

## వన్డే, టి 20 సిరీస్‌ల షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత ఆఫ్గనిస్థాన్ మరోసారి భారత్‌లో తమ హోమ్ మ్యాచ్‌లు ఆడనుంది. ఉత్తరప్రదేశ్ వేదికగా బంగ్లాదేశ్‌తో వన్డే, టీ 20 సిరీస్ ఆడనుంది. జూలై 25వ తేదీ నుండి అగస్టు 6 వరకూ ఈ సిరీస్ సాగనుంది. జూలై 25వ తేదీన మొదటి వన్డే, 27న రెండో వన్డే, 30న మూడో వన్డే జరగనుంది. అలాగే అగస్టు 2, 4, 6 తేదీల్లో టీ 20 సిరీస్ ఆడనుంది. ఇందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డుకు అనుమతినిచ్చింది. ఆఫ్గన్ సిరీస్ తర్వాత టీమిండియా బాంగ్లాదేశ్‌తో సెప్టెంబరులో టెస్టు సిరీస్ ఆడనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగగా తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 తేదీ వరకూ చెన్నైలో జరగనుండగా, రెండో టెస్టు సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పూర్ వేదిక కానుంది. కాగా తమ దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఆఫ్గనిస్థాన్ 2019లో భారత్ వేదికగా వెస్టిండీస్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడింది. నాడు వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్‌తో పాటు, మూడు మ్యాచ్‌ల వన్డే, టీ 20 సిరీస్‌లను లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా ఆఫ్గనిస్థాన్ ఆడింది. ఇప్పుడు మరల ఉత్తరప్రదేశ్‌లో భారత్‌తో తలపడనుంది.

# వాణిజ్యం

# ఐపిఒకు అలైడ్ బ్లెండర్స్

**ముంబై, జూన్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ మేకర్ అలైడ్ బ్లెండర్స్ కంపెనీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఈ కంపెనీ ఉత్పత్తులు ఇప్పటికే దేశంలో చాలా మంది కస్టమర్లను కలిగి ఉన్నాయి. తాజాగా కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1500 కోట్లను దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి సమీకరించాలని చూస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఇష్యూ జూన్ 25న ప్రారంభం కానుంది. ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేసేందుకు జూన్ 25 నుంచి 27 వరకు అవకాశం ఉంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఇది ఒకరోజు ముందుగానే అందుబాటులో ఉండనుంది. ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.7,860 కోట్లుగా ఉండనుందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను షేరుకు రూ.267-281గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ఇష్యూను పరిశీలిస్తే ఇందులో రూ.వెయ్యి కోట్లకు తాజా ఈక్విటీ షేర్ల జారీ ఉండగా, మిగిలిన రూ.500 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుందని కంపెనీ వెల్లడించింది. ఒఎఫ్ఎస్ కింద బీనా కిషోర్ ఛబ్రియా, రేషమ్ ఛబ్రియా, జితేంద్ర హేమ్‌దేవ్, నీషా కిషోర్ ఛబ్రియా తమ షేర్లను విక్రయిస్తారు. తాజా ఐపిఒ ద్వారా కొత్తగా సేకరించిన మొత్తంలో రూ.720 కోట్లను కంపెనీ రుణాల చెల్లింపుకు వినియోగించనున్నట్లు వెల్లడైంది. ఒక భాగం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది.




అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ రుణాలు మొత్తం రూ.808కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రుణ భారాన్ని తగ్గించుకునేందుకు ఐపిఒ సొమ్మును లిక్కర్ కంపెనీ వినియోగించాలనిచూస్తోంది. అలైడ్ బ్లెండర్స్ భారత్‌తో పాటుగా అంతర్జాతీయంగా మద్యపానీయాలతయారీ, మార్కెటింగ్, విక్రయ వ్యాపారంలోఉంది. కంపెనీ ఉత్పత్తిపోర్ట్‌ఫోలియోలో విస్కీ,బ్రాందీ, రమ్, వోడ్కాతో సహావివిధ రకాల భారతీయులు తయారు చేసిన విదేశీ మద్యం ఉన్నాయి. కంపెనీ ఇప్పటికే ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ,స్టెర్లింగ్ రిజర్వ్ విస్కీ, జాలీరోజర్ రమ్, క్లాస్ 21 వోడ్కా వంటి బ్రాండ్ల కింద తన విక్రయాలను నిర్వహిస్తోంది.

# పోస్టల్ కస్టమర్లకు అలర్ట్..



**న్యూఢిల్లీ, జూన్ 22:** దేశంలోని కోట్లాది మంది గ్రామీణ, పట్టణ ప్రజలు ఎన్ని బ్యాంకింగ్ సంస్థలు వచ్చినా ఇప్పటికీ వారు నమ్మేది పోస్టల్ సర్వీసులే. అయితే ఈ సారి స్కామర్లు పోస్టల్ వినియోగదారులను టార్గెట్ చేయడంతో చాలా మంది నష్టపోతున్నారు. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. మోసగాళ్లు ఇప్పటికే దేశంలో అనేక కొత్త పద్ధతులను వినియోగించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థల పేర్లను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. అయితే తాజాగా వీరు ఇండియా పోస్ట్ పేరును పెద్ద స్థాయిలో మోసాలకు వినియోగించడం వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త రకం మోసంలో ముందుగా ఇండియా పోస్ట్ పేరుతో మోసగాళ్లు ప్రజలకు మెసేజ్ పంపిస్తున్నారు. వారు ఆ మెసేజ్‌లో ఒక వెబ్ లింక్ పంపుతారు. మీకు పార్శిల్ డెలివరీ కోసం 48 గంటల్లో చిరునామాను ఇవ్వాలని మోసగాళ్లు సదరు మెజేజ్ ద్వారా అడుగుతున్నారు. ఇండియా పోస్ట్ పేరుతో ప్రజలకు వస్తున్న ఈ ఫేక్ మెసేజ్‌పై ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను హెచ్చరిస్తోంది. ఈ వ్యవహారంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ ద్వారా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని కోరుతూ ఒక పోస్ట్ షేర్ చేసింది. నేరగాళ్లు పంపిస్తున్న ఫేక్ మెసేజ్‌లోని లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అందువల్ల ఇలాంటి మెసేజ్‌లతో జాగ్రత్తగా ఉండాలని వారు కోరుతున్నారు. చిరునామాను అప్‌డేట్ చేయాలంటూ ఇండియా పోస్ట్ పేరుతో సైబర్ మోసగాళ్లు పంపిన లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశాలున్నాయి. వారు పంపిన లింక్ ద్వారా వ్యక్తుల ఫోన్లలోకి మాల్వేర్ చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ ప్రైవేట్ డేటా చోరీకి గురై ప్రజలను అప్రమత్తంగా చేస్తోంది. ఇండియా పోస్ట్ ఇలాంటి సందేశాలను కస్టమర్లకు పంపదని పిఐబి వెల్లడించింది.

# 200% పెరిగిన స్టార్టప్స్

**ముంబై, జూన్ 22:** భారత అంతరిక్ష రంగం సాధించిన ఘనత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచ దేశాలు భళా భారత్ అనే రేంజ్‌లో సక్సెస్ సొంతం చేసుకుంది. అగ్ర రాజ్యాలు సైతం అందుకోలేని కీర్తి సంపాదించింది. వరుస విజయాలతో అలరారుతున్న ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు పలుస్టార్టప్ కంపెనీలు సైతం ముందుకు వచ్చాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా దేశీయ అంతరిక్ష రంగం రూపురేఖలు మారిపోయాయి. అంతరిక్ష రంగం అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలే కారణమని సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. దాని ఫలితంగానే గత రెండేళ్లలో స్పేస్ స్టార్టప్‌ల సంఖ్య ఏకంగా 200 రెట్లు పెరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహించినట్లు గుర్తు చేశారు. 2021తో పోలిస్తే 2030 నాటికి గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా 4 రెట్లు పెరగనుందని భావిస్తున్నట్లు చెప్పారు. అంతరిక్ష విభాగానికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, దేశ స్పేస్ రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు అవకాశాలు, ఇతర మిషన్ల గురించి నిర్వహించిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులను సమీక్షించారు. కేవలం గత 8 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లు ఈ రంగంలోకి పెట్టుబడులుగా వచ్చినట్లు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. ప్రధాని మోడీ ప్రకటించిన




'అమృత్ కాల్' సమయంలో 'సబ్కా ప్రయాస్'లో భాగంగా అంతరిక్ష రంగంలో 450 ఎంఎస్ఎంఇలు నెలకొల్పబడ్డాయన్నారు. ప్రపంచ స్పేస్ ఇండస్ట్రీలో భారత అంతరిక్ష రంగం వాటా 2 శాతంగా ఉన్నట్లు తెలిపారు. ఇది 2030 నాటికి 8, 2047 నాటికి 15శాతానికి చేరుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో భారీ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉన్నట్లు చూస్తున్నామన్నారు.

# క్రెడ్-ఫోన్‌పేపై ఆర్‌బిఐ కొత్త రూల్స్

**ముంబై, జూన్ 22:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. అయితే ఈ సారి ఆ ప్రభావం ఫిన్ టెక్ కంపెనీలతో పాటు క్రెడిట్ కార్డు యూజర్లపై కూడా పడుతోంది. దేశంలోని ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్ పే, క్రెడ్, బిల్ డెస్క్, ఇన్ఫిబీమ్ అవెన్యూస్ వంటి సంస్థలపై ఆర్‌బిఐ తాజా నిర్ణయం ప్రభావం ప్రతికూలంగా పడుతోంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుతం దేశంలోని క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులను ఆర్‌బిఐ కేంద్రీకృత బిల్లర్ నెట్‌వర్క్ ద్వారా మళ్లించాలని అన్ని ఫిన్‌టెక్, బ్యాంకింగ్ సంస్థలను ఆదేశించింది. కొత్త నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి రాబోతున్నాయి. దేశంలోని క్రెడిట్ కార్డుల వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పటి వరకు క్రెడిట్ కార్డు చెల్లింపుల కోసం ఆర్‌బిఐ పేర్కొన్న విధంగా బిబిపిఎస్‌ని ప్రారంభించలేదు.



వాస్తవానికి ఈ బ్యాంకులు సంయుక్తంగా దేశంలో దాదాపు 5 కోట్ల కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను కస్టమర్లకు జారీ చేసిన విషయం విదితమే. అయితే జూన్ 30 లోపు అన్ని క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులను భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా పూర్తి చేయాలని ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు స్పష్ట మైన ఆదేశాలను జారీచేసింది. వాస్తవానికి ఫోన్ పే, క్రెడ్ వంటి ఫిన్ టెక్ కంపెనీలు ఇప్పటికే బిబిపిఎస్ సభ్యులుగా ఉన్నప్పటికీ, క్రెడిట్ కార్డులను జారీచేసిన ఆర్థిక, బ్యాంకింగ్ సంస్థలు తమ తరపు నుంచి ఆదేశాలను పాటించనందున జూన్ 30 తర్వాత సదరు ఫిన్ టెక్ సంస్థలు బిల్లులను ప్రాసెస్ చేయలేవని వెల్లడైంది. ఈ ఫిన్‌టెక్‌లు సజావుగా నడవాలంటే రుణదాతలు జూన్30లోపు ఆర్‌బిఐ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. అయితే ఆర్‌బిఐ తన నిబంధనను పాటించేందుకు 90 రోజులు గడువు కావాలని ఒక ప్రధాన చెల్లింపుల సంస్థ సిఇఒ కోరినట్లు తెలుస్తోంది.

# కంది, శనగపప్పు నిల్వలపై పరిమితులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** కంది, శనగ పప్పు నిల్వలపై కేంద్రం పరిమితులు విధించింది. టోకు వర్తకులు 200 మెట్రిక్ టన్నులు, రిటైలర్లు 5 మెట్రిక్ టన్నులు, ప్రి రిటైల్ అవుట్‌లెట్‌లో 5 మెట్రిక్ టన్నులు, బిగ్ చెయిన్ రిటైలర్లు డిపోల్లో 200 మెట్రిక్ టన్నులకు మించి నిల్వలు ఉంచుకోవడానికి వీల్లేదని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. శనగపప్పుతో పాటు కాబూలీ శనగలకు ఈ నిల్వల పరిమితులు వర్తిస్తాయని తెలిపింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వచ్చి సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపింది. మిల్లర్లు చివరి మూడు నెలల ఉత్పత్తి, వార్షిక మిల్లింగ్ సామర్థ్యంలో 25 శాతం ఏదిఎక్కువైతే అంతవరకూ నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొంది. దిగుమతిదారులు కస్టమ్స్ క్లియరెన్స్ వచ్చిన 45రోజులకు మించి దిగుమతి చేసుకున్న సరకును నిల్వ ఉంచడానికి వీల్లేదని తెలిపింది. అన్ని వ్యాపార సంస్థలూ తమ వద్ద ఉన్న నిల్వల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించింది. ఒకవేళ ప్రస్తుతం విధించిన పరిమితులకు మించి ఎవరి దగ్గరైనా నిల్వలు ఉంటే జులై 12 నాటికి పరిమితులకు లోబడి వాటిని తీసుకురావాలని పేర్కొంది. నిత్యావసరాల ధరలను నియంత్రణలో ఉంచడానికే ఈ పరిమితి విధించినట్లు కేంద్రం తెలిపింది.



# సమ్మెకు పిలుపునిచ్చిన టాటా ఉద్యోగులు!

**ముంబై, జూన్ 22:** టాటాలకు ఒకదాని తర్వాత మరొక వ్యాపారంలో కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. 2024 టాటాలకు కలిసిరాలేదని చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు ఇండియాలోని వ్యాపారాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రూప్ ప్రస్తుతం ఇతర దేశాల్లోని వ్యాపార కార్య కలాపాల్లో ఎదురైన సమస్యలతో సతమతమవుతోంది. వివరాల్లోకి వెళితే, బ్రిటన్‌లోని టాటా గ్రూప్ నిర్వహి స్తున్న టాటా స్టీల్ కంపెనీలో కష్టాలు పెరిగాయి. బ్రిటన్ లోని టాటా స్టీల్‌లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది ఉద్యోగులు జులై 8 నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అయితే మరోపక్క యాక్సిస్ సెక్యూరిటీస్ కంపెనీ షేర్లకు తాజా టార్గెట్ ధరను రూ.197కి పెంచుతూ తన అంచనాలను ప్రకటించింది. దీనికిముందు బ్రిటన్ టాటా స్టీల్ కంపెనీ అందులో పని చేస్తున్న దాదాపు 2800 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోంది. టాటా స్టీల్ యుకె కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసే లక్ష్యంతో బ్రిటన్‌లోని ఉక్కు కార్మికులు సమ్మె చేయడం 40యేళ్లలో ఇదే తొలిసారని యునైట్ యూనియన్ పేర్కొంది. ప్రస్తుతం టాటాస్టీల్ యుకెలో 8వేల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. మొత్తం కోత విధించిన దాదాపు 2,500 ఉద్యోగాలు వచ్చే 18నెలల్లో పోయే అవకాశం ఉందని కంపెనీ జనవరిలో తెలిపింది. 500 మిలియన్ పౌండ్ల ప్రభుత్వ డబ్బు మద్దతుతో తక్కువ కార్బన్ ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్‌లకు మారడం ద్వారా నష్టపోతున్న యుకె వ్యాపారాన్ని తట్టుకునేందుకు టాటా గ్రూప్ జనవరిలో మూసివేతలను ప్రకటించింది. యూనియన్ సమ్మె నిర్ణయంపై టాటా స్టీల్ ప్రతినిధి స్పందిస్తూ, సమ్మె చర్యకు పిలుపునిచ్చేందుకు యూనైట్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమను నిరాశకు గురి చేసినట్లు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14